కీర్తనలు

# నాచన సోమన అన్నమయ్య



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్
www.freegurukul.org



సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజి
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస
అమ్మ శారదా దేవి
గురు వివేకానంద
గురు సాయిబాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళ స్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని భారత ప్రభుత్వపు వెబ్ సైట్( డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా) నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్ఛంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్థం ఉచితంగా eBook రూపంలో భారత ప్రభుత్వపు డిజిటల్ లైబ్రరీ సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org Mobile App: Free Gurukul email: support@freegurukul.org
Facebook: www.facebook.com/freegurukul Help Line / WhatsApp: 904 202 0123

" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

## భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

**http://www.new.dli.ernet.in**



# అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!


మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!


ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

# నాచన సోమన - అన్నమయ్య

49613





This book is
published with the
financial assistance of
Tirumala Tirupati Devasthanams
under their scheme
"AID TO PUBLISH RELIGIOUS BOOKS"

# అంజలి

అభినయా ఆర్ట్స్ అకాడెమీ (విశాఖపట్నం) వారి అన్నమయ్య జయంత్యుత్సవ తృతీయ సంచికలో ప్రచురితమయిన 'నాచనసోమన-అన్నమయ్య' అనే నా వ్యాసమే ప్రస్తుత రచనకు బీజరూపం నాడు అభినయా ఆర్ట్స్ అకాడెమీ వారి కోరిక మేరకు నాచనసోమన-అన్నమయ్య' అనే శీర్షికను సూచించి వ్యాసరచనకు ప్రోత్సహించిన గురువర్యులు ఆచార్య కె సర్వోత్తమరావుగారికి నా నమస్సులు.

రచనా వ్యాసంగంలో సూచనలిచ్చి అవసరమయిన పుస్తకాలను అందించిన ఆప్తమిత్రుడు డా॥ జె. మునిరత్నం (తెలుగు లెక్చరర్,ఎస్వీ యూనివర్సిటీ కాలేజి, తిరుపతి)గారికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు. రచనకవసరమయిన మరికొన్ని పుస్తకాలనందించడంతోబాటు తగు సలహాలిచ్చిన మిత్రుడు డా॥ పి. జయరామరెడ్డి (తెలుగు లెక్చరర్. ఎస్. టి బి సి కాలేజి. కర్నూలు) గారికి నా ధన్యవాదాలు.

పుస్తక ప్రచురణకు రూ. 9, 850/-లు ఆర్థికసహాయాన్ని అందజేసిన తిరుమల తిరుపతి దేవస్థానంవారికి, ప్రత్యేకించి కె. సుబ్బారావు (ఎడిటర్, టి టి.డి.. తిరుపతి) గారికి, మిత్రుడు కె రామక్రిష్ణ (రీసెర్చ్ అసిస్టెంట్, ఎడిటర్స్ ఆఫీసు,టి.టి.డి.. తిరుపతి)గారికి నా నమోవాకాలు

రచనారంభంనుండి ముద్రణ పూర్తయ్యేదాకా అన్ని విషయాల్లోనూ తన సంపూర్ణ సహాయ సహకారాలందించి తోడ్పడిన మిత్రుడు డా॥జి. ప్రభాకర్‌గారికి,ముద్రణ కార్యక్రమంలో ముందుండి,ప్రూఫ్‌లు దిద్దడంతోబాటు పుస్తకం వీలయినంత త్వరగా వెలుగుచూడటానికి నిరంతరం కృషిచేసిన పెద్దలు, మిత్రులు ఎం. నారాయణరెడ్డి(స్కూల్ అసిస్టెంట్, రాయచోటి) గారికి, ప్రూఫ్‌లు దిద్దడంలో సహకరించిన పట్నం వీరయ్య (టీచర్. రాయచోటి)నాకు పరిచయంలేకున్నా మిత్రులుఎం నారాయణరెడ్డి కోరికమీద ముఖచిత్రాన్ని అందంగా రూపొందించి ఇచ్చిన సహృదయులు ఏ .సి. వెంకటేశ్వర్లు (ఆర్ట్ టీచర్. గవర్నమెంట్ జూనియర్ కాలేజి, రాయచోటి) గారికి నా కృతజ్ఞతాపూర్వక వందనాలు.

ఇంకా రచనాకాలంలో సహకరించిన నా శ్రీమతి చంద్రకళకు, కవరుపేజీ ముద్రణలో తోడ్పడిన మా మామ కె. పార్థసారథిచౌదరి (అసిస్టెంట్ రిజిస్ట్రార్, ఎస్వీయూనివర్సిటీ కాలేజి, తిరుపతి) గారికి నేను సర్వదా కృతజ్ఞుడను.

సకాలంలో పుస్తక ముద్రణను పూర్తిచేసి ఇచ్చిన కవితాప్రింటర్స్ (రాయచోటి) అధినేత కంచర్ల సుబ్బరాయుడుగారికి, వారి సిబ్బందికి. కవరుపేజీని అందంగా ముద్రించి ఇచ్చిన కీర్తిప్రింటర్స్ (తిరుపతి) యాజమాన్యానికి, ఇంకా ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించిన వారెందరో.... ........... అందరికీ నా కృతజ్ఞతాభి వందనాలు.

డా॥ యం. గోవిందస్వామినాయుడు



ఆచార్య కె. సర్వోత్తమరావు
అధ్యక్షులు
తెలుగు అధ్యయనశాఖ
శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం

తిరుపతి,
10-4-93

## ఆకాంక్ష

ఆంధ్ర వాఙ్మయంలో విలక్షణమయిన ప్రవృత్తులుకల మహాకవు లెందరో వున్నారు. అలాగే తమ రచనలలో విలక్షణమయిన శైలిని ప్రదర్శించినవారుకూడా వున్నారు. ఈ దృష్టితో ఆలోచిస్తే తిక్కన, శ్రీనాథ, నాచనసోమన, అన్నమయ్య, కృష్ణదేవరాయలు, తెనాలి రామలింగడు మొదలయినవారు మనకు గుర్తుకువస్తారు.

అంధ్రదేశ చరిత్రలోనే 'కడప' మండలానికి ప్రత్యేకతవుంది కవులు, కళాకారులు, వదాన్యులు, విదుషీమణులు, రసికులు, రాజకీయనాయకులు కడప మండలంలో కనిపిస్తారు. ఈకీర్తి కొత్తగా వచ్చిందికాదు. చరిత్ర చెప్పేనగ్న సత్యంకూడా. ఈ మండలానికి సంబంధించిన ఇద్దరికవుల రచనల్ని బేరీజు చేయడం, విశ్లేషించడం, విడమరచి చెప్పడం డా॥ గోవిందస్వామినాయుడు ప్రత్యేకత.

తులనాత్మక అధ్యయనం, తులనాత్మక సాహిత్యపరిశీలన 'కత్తి మీద సాము' లాంటిది. పద్యకవితలో నిగ్గుదేరిన సోమనను పదకవితలో తనదయిన బాణిని తరువాతివారికి మార్గదర్శకంగా మలచిన అన్నమయ్యను పోల్చడం ఈ గ్రంథ విషయం. ఒకడు "హరిహరారాధకుడు" మరొకడు 'హరిని' తప్ప మరొకరికి తలవంచని మనీషి. ఒకడు కథతో బాటు సన్నివేశాలతోబాటు 'భక్తిని' ప్రదర్శించిన భావుకుడు. మరొకడు

భవుకతతో పరమాత్మని దర్శించి ఆ అనుభూతుల్ని అక్షరబద్ధం చేసిన గాయకుడు పండితులకు కొరకు వడని శైలి నాచనసోమనది. పండితుల్ని పామరుల్ని మెప్పించే శైలి అన్నమయ్యది.

డా॥ గోవిందస్వామినాయుడు 'నివురుగప్పిన నిప్పు' లాంటి వ్యక్తి మబ్బుల్లో దాగిన సూర్యునిలాంటి మనిషి. 'సాదా సీదా' పద్ధతిని అన్నిట్లోను అలవాటుగా చేసుకున్న ఆత్మీయుడు లోగడ నాచనసోమన భక్తి తత్త్వం' అనే పుస్తకాన్ని ఆంధ్రదేశానికి అందించిన పరిశ్రమశీలి, అన్నమయ్య సాహిత్యాన్ని అర్థంచేసుకుని పదకవిత్వంపై అభిరుచి పెంచుకొంటున్న సాహిత్య విద్యార్థి, పైపెచ్చు మా అంతేవాసి.

డా॥ నాయుడు సాహిత్యకృషి నిరంతరం సాగాలని నా ఆకాంక్ష. తిరుమల తిరుపతి దేవస్థానంవారు డా॥ నాయుడు పుస్తకానికి ఆర్థికసహాయం అందించడం పంటకు తగిన సమయంలో నీరుపెట్టినట్లే.

*కె॥ సర్వోత్తమరావు*

# విషయ సూచిక

| | పుట |
|---|---|
| ఆలోకన | XI |
| 1. సోమన అన్నమయ్యల జీవిత విశేషాలు | 1 |
| 1.1. నివాసం | 2 |
| 1.2. కాలం | 2 |
| 1.3. రాజాశ్రయం | 7 |
| 1.4 రచనలు | 9 |
| 1.5. బిరుదాలు | 10 |
| 2. సోమన అన్నమయ్యల మత దృక్పథం | 12 |
| 2.1. విష్ణుతత్త్వం | 14 |
| 2.1.1. పర | 14 |
| 2.1.2. వ్యూహ | 15 |
| 2.1.3. విభవ | 16 |
| 2.1.3.1. కూర్మావతారం | 17 |
| 2.1.3.2. వరాహావతారం | 19 |
| 2.1.3.3. నరసింహావతారం | 21 |
| 2.1.3.4. వామనావతారం | 24 |
| 2.1.3.5. పరశురామావతారం | 26 |
| 2.1.3.6. రామావతారం | 28 |
| 2.1.3.7. కృష్ణావతారం | 32 |
| 2.1.4. అంతర్యామి | 42 |
| 2.1.5. అర్చ | 42 |
| 2.1.6. సర్వమయత్వం | 46 |
| 2.1.7. సర్వనియంతృత్వం | 47 |
| 2.1.8. కారుణ్యం | 48 |
| 2.1.8.1. నిర్హేతుక కారుణ్యం | 48 |
| 2.1.8.2. సహేతుక కారుణ్యం | 49 |
| 2.1.9. రూపం | 50 |
| 2.1.10. రక్షణ | 51 |

| | | |
|---|---|---|
| 2.2. | ఆధ్యాత్మికతత్త్వం | 52 |
| 2.2.1. | భక్తి | 53 |
| 2.2.1.1. | కీర్తనాభక్తి | 55 |
| 2.2.1.2. | స్మరణభక్తి | 56 |
| 2.2.1.3. | పాదసేవనభక్తి | 58 |
| 2.2.1.4. | వందనాభక్తి | 58 |
| 2.2.1.5. | ఆత్మనివేదనాభక్తి | 59 |
| 2.2.2 | జ్ఞానం | 61 |
| 2.2.3. | వైరాగ్యం | 63 |
| 3. | సోమన అన్నమయ్యల భాషాదృక్పథం | 69 |
| 3.1 | సామెతలు | 69 |
| 3.2. | జాతీయాలు | 70 |
| 3.3. | విచిత్ర పదప్రయోగాలు | 71 |
| 3.4. | రచనా చమత్కారాలు | 74 |
| 4 | సోమన అన్నమయ్యల రచనల్లో సామాజిక విశేషాలు | 86 |
| 4.1 | వాస్తు విశేషాలు | 86 |
| 4.2. | నమ్మకాలు | 88 |
| 4.3. | ఆటపాటలు, వినోదాలు | 90 |
| 4.4. | లలితకళలు | 93 |
| 5. | తదనంతర రచయితలపై సోమన అన్నమయ్యల ముద్ర | 96 |
| 5.1. | అనంతర కవులమీద సోమన ప్రభావం | 96 |
| 5.2 | అనంతర వాగ్గేయకారులమీద అన్నమయ్య ప్రభావం | 99 |
| | అవలోకన | 105 |
| | ఉపయుక్త రచనలు | 107 |

# ఆలోకన

ఆంధ్రవాఙ్మయంలో కవిత్రయం తర్వాత కీర్తింపదగ్గ కవి వరేణ్యుడు నాచన సోమన. ఈయన తిక్కనకు పరోక్ష శిష్యుడయి ఆయన హరిహరనాథతత్త్వంవల్ల ప్రభావితుడయ్యాడు. పురాణ మార్గంలో సాగుతున్న తెలుగుకవిత్వాన్ని ప్రబంధోన్ముఖం చేసిన ప్రజ్ఞాశాలి ఈయన. రచనలో కొత్తమలుపుల్ని సృష్టించి నవీనగుణ సనాథుడనిపించుకొన్నాడు. రచనా సంవిధానంవల్ల సాహిత్యరసపోషణ సంవిధాన చక్రవర్తి అయ్యాడు. కృష్ణపారమ్య కథలను మాత్రమే ఎన్నుకొని ఉత్తర హరివంశ కావ్యాన్ని సంతరించి హరిహరనాథుని కంకితమిచ్చి ధన్యుడయ్యాడు.

పద్యసంపదతో మాత్రమే ప్రకాశించే ఆంధ్రభారతికి పదసంపదను ప్రసాదించిపెట్టిన ప్రతిభాశాలి, పదకవితాపితామహుడు తాళ్ళపాక అన్నమాచార్యుడు. ఈయన విశిష్టాద్వైతి పన్నెండుమంది ఆళ్వారులను అధ్యయనం చేసి వాళ్ళ ప్రభావానికి లోనయ్యాడు. సాహిత్యం ప్రజానీకానికి వీలయినంత చేరువగా ఉండాలన్నదే ఈయన అభిమతం. అందుకే పామరభాషలో జానపద బాణీలను చొప్పించి తన సంకీర్తనాయజ్ఞం ప్రారంభించి ముప్పయిరెండువేల శృంగార, అధ్యాత్మ సంకీర్తనలు రచించి తొలి తెలుగు వాగ్గేయకారుడయ్యాడు.

వేంకటాద్రితో సమానమయిన స్థానంగానీ వేంకటేశ్వరునితో సమానమయిన దైవంగానీ, లోకంలో లేవని ప్రతీతి. అలాంటి కొండలలో నెలకొన్న కోనేటిరాయుణ్ణి రోజుకొక్క సంకీర్తనా పుష్పంతో అర్చించి తరించిన పరమ భాగవతోత్తముడు అన్నమయ్య.

వ్యక్తులమధ్య పోలికలున్నట్టే వాళ్ళ మనోగతాభిప్రాయాల మధ్య కూడా సాదృశ్యముండటం పరిపాటి, ఇలాంటి సామ్యం నాచనసోమన. అన్నమయ్యలమధ్యకూడా లేకపోలేదు. పలువిషయాల్లో ఈ నవీన గుణ సనాథ, పదకవితా పితామహులిద్దరికీ సామ్యాలు ఎక్కువగా వైషమ్యాలు తక్కువగా కనిపిస్తున్నాయి.

ఈ దృష్టిలో నాచనసోమన అన్నమయ్యలను తులనాత్మకంగా పరిశీలించి వ్యాసంరాసి ప్రచురింపజేస్తే పాఠకలోకానికందుతుందని సలహాఇచ్చారు గురువర్యులు ఆచార్య కె. సర్వోత్తమరావుగారు. వీరి ప్రోత్సాహంవల్ల నేను రాసిన 'నాచనసోమన-అన్నమయ్య' అనే వ్యాసం

అభినయా ఆర్ట్స్ అకాడమి (విశాఖపట్నం) వారి అన్నమయ్య జయంతిని పురస్కరించుకొని వెలువడిన తృతీయ సంచికలో ప్రచురితమయింది. ఆవ్యాస విస్తరణమే ఇప్పటి ఈ పుస్తకరూపం.

నాచనసోమన, అన్నమయ్యల నివాసం, కాల, రచనాది విశేషాలు; మత చృక్పథానికి సంబంధించిన విష్ణుతత్త్వ.ఆధ్యాత్మికతత్త్వాలు; భాషకు సంబంధించిన సామెతలు, జాతీయాలు, విచిత్ర పదప్రయోగాలు, రచనా చమత్కారాలు; వాస్తు విశేషాలు, నమ్మకాలు, ఆటపాటలు, లలిత కళలు వంటి సామాజిక అంశాలు; అనంతర రచయితలమీద సోమన అన్నమయ్యల ప్రభావం అనే అంశాలను దృష్టిలో ఉంచుకొని రూపొందించిన నాయీ చిన్నిపొత్తాన్ని ఆంధ్రపాఠకలోకం సహృదయతతో ఆదరిస్తుందని ఆశిస్తున్నాను

*డా॥ యం. గోవిందస్వామినాయుడు*

# 1. సోమన అన్నమయ్యల జీవిత విశేషాలు

1 0. ఆంధ్రసాహిత్యం చాలావరకు సంస్కృత విధేయంగా సాగింది. అయినా కొన్ని కొత్తమలుపులు గోచరించకపోలేదు. అలాంటి మలుపుల్ని సృజించిన వాళ్లలో ఆద్యుడు నాచన సోమనాథుడు. పురాణ ఫక్కీలో సాగుతున్న తెలుగు కవితను ప్రబంధోన్ముఖం చేసిన ప్రతిభాశాలి ఈయన.

అద్వితీయుడయి ద్వితీయస్థానాన్ని అలంకరించినవాడు తాళ్ళపాక అన్నమాచార్యుడుగా ప్రసిద్ధికెక్కిన అన్నమయ్య. ఈయన భక్తి, సంగీత సాహిత్యాల సంగమం పదకవితాపితామహుడు, తొలి తెలుగు వాగ్గేయ కారుడు ఈయనే. ఆంధ్రసాహిత్యాలలో విప్లవాత్మకమయిన మార్పులు తెచ్చి పరిపుష్టం చేసినవాడే మహానుభావుడు. సాహిత్యాన్ని భాష ద్వారా, భావంద్వారా సామాన్య ప్రజానీకానికి చేరువగా తీసుకవచ్చినవాడు. జానపద బాణీలను చొప్పించి పద్యాలను తలపింపజేసే పాటలను రచించాడీయన వేంకటేశ్వర భక్తుడయి వీనులవిందుగొలిపే మధుర గీతాలతో విష్ణుభక్తి తత్త్వాన్ని విశ్వవ్యాప్తం చేయడానికి పరిశ్రమించిన వాగ్గేయ కారుడు అన్నమయ్య. భిన్న కాలాలకూ భిన్న ప్రక్రియలకు చెందిన

సోమన అన్నమయ్యలిద్దరిలోనూ కొన్ని సామ్యాలు కొట్టవచ్చినట్టు కనిపిస్తున్నాయి.

**1.1. నివాసం :–** సోమన అన్నమయ్యలిద్దరూ కడపజిల్లాకు చెందిన వాళ్ళు. సోమన విద్యానగరపాలకుడయిన సంగమ బుక్క భూపాలునిచే నేటి కడప మండలంలోని పెంచుకలదిన్నె గ్రామాన్ని ప్రతిగ్రహించినట్టు శాసనాధారాలున్నాయి. కాబట్టి నాచన కుమారుడయిన సోమన పెంచుకలదిన్నె వాస్తవ్యుడేనని పండిత పరిశోధకుల విశ్వాసం.

రాజంపేటతాలూకా తాళ్ళపాకగ్రామంలో నందవరీక వైదికబ్రాహ్మణ కుటుంబంలో నారాయణసూరి, లక్కమాంబ దంపతులకు జన్మించిన వాడు అన్నమయ్య

**1.2. కాలం :–** ఈకవి, వాగ్గేయకారులిద్దరి కాలాన్ని గురించి పండితుల్లో భిన్నాభిప్రాయాలున్నాయి. సోమన కాలానికి సంబంధించి నాలుగు వాదాలు,అన్నమయ్య కాలానికి సంబంధించి రెండు వాదాలు ఏర్పడ్డాయి.

**1.2.1.** సోమన కాలచర్చకు బుక్కరాయల దానశాసనంలోవిగా పండితులూహించిన పాఠభేదాలు,సోమన రచనగా చెప్పబడే వసంత విలాస కృతిపతి అయిన మాచయ బ్రహ్మయ జీవించినకాలం ఆధారాలుగా తోస్తున్నాయి.

విజయనగర సామ్రాజ్య నిర్మాణకారకులయిన హరిహర, బుక్కరాయలలో రెండవవాడు బుక్కరాయలు. ఇతడు క్రీ.శ. 1336 నుండి క్రీ.శ. 1350 వరకు హరిహరరాయలు రాజ్యపాలన గావించి అపుత్రుడయి క్రీ.శ. 1350లో మరణించాడు. సోదరుడయిన బుక్కరాయలు ప్రభువై క్రీ.శ. 1350నుండి క్రీ.శ. 1377వరకు పరిపాలించాడు బుక్కరాయలు శాలివాహనశకం 1266 తారణ సంవత్సరం చైత్ర శుక్ల నవమి నాడు పినాకినీ తీరంలోని పెంచుకలదిన్నె గ్రామాన్ని నాచన కుమారుడయిన సోమునికి ధారాదత్తం చేశాడు. ఇలా స్వీకరించిన గ్రామాన్ని 110 భాగాలు గావించి 36 భాగాల్ని తాను గ్రహించి మిగిలిన భాగాల్ని ఆయా బ్రాహ్మణులకు వేర్వేరుగా లిఖింపజేసినట్లాధారాలున్నాయి. కానీ ఈయన కాల నిర్ణయానికి ఉపయోగపడే దానశాసనంలో కాలాన్ని తెలియజేసే

చోట్లనే అక్షరాలు సరిగా కనిపించడంలేదు, అందువల్ల పండితులు పలు రకాలుగా చదివి సోమన కాలనిర్ణయం గావించారు.

సోమన కాల నిర్ణయానికి ప్రధానంగా నాలుగు స్థితులేర్పడ్డాయి. (1) రసభూనయనేందుభిః-6121. 'అఙ్కానాం వామగతిః అనడంవల్ల శాలివాహన శకమవుతుంది. 1216. శాలివాహన శకానికి 78కలిపితే క్రీస్తు శకమవుతుంది. కాబట్టి 1216+78=క్రీ.శ. 1294. (2) రసాభ్రనయనేందుభిః- 6021. శాలివాహనశకం. 1206 క్రీ.శ 1284. (3) కచాజనయనేందుభిః- 2921 శాలివాహనశకం 1292. క్రీ.శ. 1370. (4)రసర్తునయనేందుభిః- 6621 శాలివాహనశకం 1266. క్రీ.శ. 1344.

***1.2.1.1. రసభూనయనేందుభిః*** _ 6121. శాలివాహనశకం 1216 క్రీ.శ. 1294 రైసు దొరవారు స్వయంగా "This is given as the Saka year Rasabhunayana Indu = 1216, the year Tarana. But does not fall within Bukka's reign during which there was no Tarana"[1] అని రాశారు. ఈకాలం బుక్కరాయుల రాజ్యకాలంనాటిదిగాదు, రాజ్యపాలన చేసేసమయంలో గ్రామాన్ని దానం చేసినట్టు పై శాసనం చెబుతూ ఉంది. అతని పాలనారంభ సంవత్సరం మన్మథ. చివరి సంవత్సరం నల. ఈ మధ్యకాలంలో తారణ సంవత్సరం రాదు. కాబట్టి ఈ పాఠం పూర్తిగా లేఖన ప్రమాదమయి ఉండవచ్చు.

***1.2.1.2. రసాభ్రనయనేందుభిః*** - 6021 శాలివాహనశకం 1206 క్రీ.శ. 1284. ఈ పాఠం ప్రకారం తారణ సంవత్సరం సరిపోతూ ఉంది. కాని హరిహరరాయలు శ్రీ విద్యారణ్య శ్రీపాదుల అజ్ఞానుసారం క్రీ.శ. 1336 ఏప్రిల్ 18వ తారీఖున (ధాతృనామసంవత్సరం వైశాఖ శుక్ల సప్తమి సింహలగ్నంలో) పుర నిర్మాణం చేసినట్టు కావలూరు శాసనాన్ని బట్టి తెలుస్తూ ఉంది. హరిహరుని రాజ్యకాలంలో వేయించిన దానశాసనాల్లో మొదటిది శాలివాహనశకం 1346వ సంవత్సరం లోనూ చివరిది క్రీ.శ. 1355వ సం॥ నవంబరు 20వ తేది నాటిది గానూ కనిపిస్తున్నాయి, రెండవ హరిహరరాయలు శివసాయుజ్యాన్ని పొందిన తనతండ్రి బుక్కరాయల పుణ్యానికై క్రీ.శ. 1377వ సం॥ ఫిబ్రవరి 24వ తేదీన దానం చేసి శాసనం

వేయించాడు. సంగమ రాజకుమారులయిన హరిహర,రంప,బుక్క రాయ మారప్ప,ముద్దప్పలయిదుగురు,బల్లప్పదండనాయకుడు,కుమారశ్యామన్న తమ దిగ్విజయ జ్ఞాపకార్థం క్రీ.శ. 1346వ సం॥ శృంగేరిపీఠాధిపతి భారతి తీర్థ శ్రీపాదుల వారికి దానం చేసినట్టు ఆధారాలున్నాయి విద్యానగర నిర్మాణానికి సంబంధించి గానీ సంగముని పుత్రుల్లో ఏ ఒక్కరు వేయించిన దానశాసనాల్లో గానీ క్రీ.శ. 1280-1290 అని కాలం చెప్పబడకపోవటం వల్ల ఈ పాఠం కూడా ప్రమాదజనితమే అవుతుంది.

***1.2.1.3. కరాజనయనేందుభిః-*** 2921 శాలివాహనశకం 1292 క్రీ.శ. 1370 ఇది కేవలం పండితులు సృష్టించిన పాఠమే గానీ నిజమయిన దాన శాసన పాఠం గాదు. బుక్కరాయలు క్రీ.శ. 1355-1377ల మధ్యకాలంలో విద్యానగర సింహాసనమధిష్ఠించాడనడానికి ఆధారాలున్నాయి. దీనికనుగుణంగా శాసనపాఠం మార్పుచేసినట్టు తెలుస్తూ ఉంది. మార్పుచేసినప్పటికీ సంవత్సరం తారణ కావడంలేదు. బుక్కరాయల రాజ్యకాలంలో తారణ సంవత్సరం రాదు. కాబట్టి తారణకు సమీపంగా ఉన్న సాధారణ నామసంవత్సరం తీసుకోబడింది. మూలానికి ప్రతికల్ని రాసేటప్పుడుగానీ, శాసనకారుని శ్లోకాల్ని చెక్కేటప్పుడుగానీ ప్రమాదాలు దొర్లితే ఏదో ఒక అక్షరం తొలగే ప్రమాదముంది. కాని అతి ప్రధానమయిన సంవత్సరనామం పొరపాటుగా చెక్కబడటం అసంభవం. ఈ పాఠాంతరంలో పూర్వోత్తరార్థాలు రెంటినీ మార్చడం అసంగతం.

***1.2.1.4. రసర్తునయనేందుభిః-*** 6621 శాలివాహనశకం 1266 క్రీ.శ. 1344 దానశాసనంలో అక్షరాలు స్పష్టంగా కనిపించక పోవడం వల్ల ఏర్పడిన పాఠ భేదాలన్నిటికంటె సమంజసంగా ఉండేట్టు వేటూరి ప్రభాకరశాస్త్రిగారు ఈ పాఠాన్ని సవరించి ప్రకటించారు. నాగరలిపిలో 'ఘా'-'ఘ్ర'-'ర్తు' అనే అక్షరాలు దాదాపు ఒకేవిధంగా ఉంటాయి. బుక్కరాయల శాసనంలో కనిపించే తారణ సంవత్సరం శాలివాహనశకం 1266. (క్రీ.శ. 1344) ఈ సంవత్సరం నాటికి బుక్కరాయలు రాజ్యానికి రాలేదు. అలాంటప్పుడు అతడు విద్యానగరరత్న సింహాసనం నుండి దానమెలా చేయగలిగాడనే వాదం ఉంది. ఎపిగ్రాఫికా కర్ణాటక 5వ సంపుటం హాసన్ జిల్లా చెన్నరాయ పట్టణం (256 సంఖ్య గలది) శాసనంలో హరిహర

రాయలు రాజుగా ఉన్నా వాస్తవానికి విద్యానగరాన్ని నిర్మింపజేసినవాడు నామకరణం చేసినవాడు బుక్కరాయలనే ఉంది. అగ్రజుడయిన హరిహరరాయలు రాజుగా ఉన్నా సర్వసమర్థుడయిన తమ్ముడు బుక్కరాయలు యువరాజుగా ఉండటం వల్ల దానశాసనాన్ని ఇలా వెలయించటం అసంగతం కాదు. ఈ వాదాన్నే వేటూరి శివరామశాస్త్రిగారు, టేకుమళ్ల అచ్యుతరావుగారు, చాగంటి శేషయ్యగారు బలపరిచారు.

నాచన సోమన కాలాన్ని కుదుర్చుకోవటం కోసం ఉపయుక్తమయ్యే రెండో ఆధారం మాచయ బ్రహ్మయ కాలం. సోమన ఉత్తర హరివంశాన్నే గాక వసంత విలాసమనే గ్రంథాన్ని కూడా రచించినట్లు లక్షణకారులు ఉదాహరించిన పద్యాల్ని బట్టి తెలుస్తుంది. ఆ వసంత విలాస కృతిపతి మాచయ బ్రహ్మయ. వసంత విలాసంలో మొదటిపద్యం "శ్రీచన్నుంగవ క్రేవ గ్రొమ్మెఱుగులన్............................కవిస్తోమైక చింతామణిన్" అని మానవల్లి రామకృష్ణకవిగారు ఉదాహరించినట్లు వేటూరి ప్రభాకరశాస్త్రిగారు చాటుపద్య మణిమంజరిలో రాజప్రశంసాస్తబకంలో చెప్పారు. పై పద్యాన్ని బట్టి వసంత విలాస కృతిపతి మాచయబ్రహ్మ అని తెలుస్తూ ఉంది.

మానవల్లివారు మాచయబ్రహ్మ బ్రాహ్మణ సర్దారుడనే అతని కాలం క్రీ.శ. **1330** అని తెలియజేశారు. వేటూరివారు కూడా పలనాడు తాలూకాలో కారెంపూడి గ్రామంలో మాచయబ్రహ్మ దానశాసనాల్ని చూచినట్లు ఉత్తర హరివంశ పీఠికలో రాశారు. చాగంటి శేషయ్యగారు క్రీ.శ. **1304** నాటి మాచయబ్రహ్మ శాసనాలున్నాయనీ, మాచయగారి బ్రహ్మయ అని భావిస్తే ఈ కాలం సరిపోతుందని అభిప్రాయపడ్డారు. అందువల్ల క్రీ.శ. **1304**వ సంవత్సరం నాటివాడు మాచయ కాగా అతని పుత్రుడు బ్రహ్మయ క్రీ.శ. **1330–1335** మధ్యకాలంవాడు కావచ్చు. ఆ కాలంలో నాచన సోమన వసంతవిలాస గ్రంథాన్ని బ్రహ్మయకు కృతి ఇచ్చి ఉండవచ్చునని తెలిపారు.

దేవరపల్లి వేంకటకృష్ణారెడ్డిగారు గ్రంథాధారాల్ని బట్టి నాచన సోమన కాలనిర్ణయం చేశారు. ఉత్తరహరివంశ ప్రథమాశ్వాసంలో (1–26) రచితసమకాల బాహు విక్రమము చేత' అనే పద్యపాదం ఉంది. రచిత అంటే రచింపబడింది. సమ-2 కాల-6 బాహు-2 విక్రమ-1. అంటే 2621.

ఎడమకు 1262. దీనికి సరియైన కాలం క్రీ.శ. 1340. ఇట్టి గూఢకాలం రేనాటి చోళుల శాసనాల్లో ఉందని రెడ్డిగారు తెలియజేశారు.

పై ఆధారాల్ని బట్టి చూస్తే నాననసోమన క్రీ.శ. 1285 ప్రాంతంలో జన్మించి క్రీ.శ 1355 ప్రాంతం వరకు జీవించాడనే, క్రీ.శ. 1310–1340ల మధ్యకాలంలో గ్రంథకర్తగా ఉండి క్రీ.శ. 1344 నాటికి పలుగ్రంథాల్ని రచించి మహాకవివర్యుడుగా వినుతికెక్కాడని చెప్పవచ్చు.

*1.2.2.* అన్నమయ్య కాలానికి సంబంధించి రెండు వాదాలున్నాయి అన్నమయ్య క్రీ.శ. 1424వ సంవత్సరం జన్మించి క్రీ.శ. 1503వ సంవత్సరం పరమపదించాడన్నది మొదటి వాదం. క్రీ.శ. 1408లో జన్మించి క్రీ.శ. 1503లో పరమపదించాడన్నది రెండో వాదం. అన్నమయ్య మరణ సంవత్సరానికి సంబంధించి ఎలాంటి విప్రతిపత్తి లేదు. జన్మ సంవత్సరానికి సంబంధించి మాత్రమే భిన్నాభిప్రాయాలున్నట్టు తెలుస్తూ ఉంది అన్నమయ్య సంకీర్తనలు చెక్కబడిన రాగిరేకులలో కన్పించే 'స్వస్తిశ్రీ జయాభ్యుదయ శాలివాహన శక వరుషంబులు 1346కు సరియగు నేటిక్రోధి సంవత్సరమందు తాళ్లపాక అన్నమాచార్యులు అవతరించిన పదారేండ్లకు తిరువేంగళనాథుడు ప్రత్యక్షమైతేను. అది మొదలుగాను శాలివాహనశక వరుషంబులు (1424) అగునేటి దుందుభి సంవత్సరం ఫాల్గుణ బహుళ (12) నిదుఘానకు తిరువేంగళనాథుని మీదను అంకితముగాను, తాళ్ళపాక అన్నమాచార్యులు విన్నపము చేసిన శృంగార సంకీర్తనములు'[2] అన్న వాక్యమే పై రెండు వాదాలకు ప్రమాణం. వేటూరి ప్రభాకరశాస్త్రిగారు అన్నమయ్య జీవితకాలాన్ని గురించి 'అన్నమయ్య శాలివాహనశకము 1346 క్రీ.శ. 1424 క్రోధి వైశాఖ మాసమున విశాఖ నక్షత్రమున జన్మించినాడు ............... శాలివాహనశకము 1424 క్రీ.శ. 1503 దుందుభి ఫాల్గుణ బహుళ ద్వాదశినాడతడు దివ్యధామమందినాడు. ఇతని జీవిత పరిమాణము 79 ఏండ్లు.'[3] అని అభిప్రాయపడ్డారు. డా॥ వేటూరి ఆనందమూర్తిగారు కూడా శాస్త్రిగారి అభిప్రాయాన్ని బలపరిచారు సాధు సుబ్రహ్మణ్యశాస్త్రిగారు, చాగంటి శేషయ్యగారు, గౌరిపెద్ది రామసుబ్బశర్మగారు అన్నమయ్య జన్మసంవత్సరం క్రీ.శ 1408 అని పేర్కొన్నారు. అన్న

మయ్య శృంగార సంకీర్తనలు 12వ సంపుటంలో పీఠికలో అన్నమయ్య కాలచర్చలో శాస్త్రి ప్రభృతుల వాదాన్ని పూర్వపక్షం చేస్తూ శర్మగారిలా రాశారు. 'నాయభిప్రాయమిది—ఈ వాక్యము జన్మనిర్యాణములను తెలుపుటకేర్పడినది కాదు. అతని జీవిత కాలంలో ఏది సార్థకమయిన సమయమో దానిని తెలుపుటకే ఏర్పడినది. జన్మప్రభృతి పదహారేండ్ల వరకు గడచిన కాలము సారహీనమైనదనియు పదహారవయేట తిరువేంగళనాథుడు ప్రత్యక్షమయిన తరువాత అతనిపై దినమునకు ఒక్క కీర్తనమునకు తక్కువగాకుండ స్వామిని కొనియాడిన కాలమే సార్థకమైనదనియు అతని నిర్యాణ దినము వరకు సాగినందున నిర్యాణదినము మాత్రము (దుందుభి-ఫాల్గుణ-బహుళ 12) లెక్కకు వచ్చినదనియు తెలుపుటే ఈ వాక్య పరమార్థము. కావున రేకులపై గనపడు 79 సంవత్సరములతో పాటు సారహీనముగ గడిచిన 16 సంవత్సరముల అతని జీవితకాలమని తెలియును. క్రీ.శ. 1408 విరోధి వైశాఖ శుద్ధ పూర్ణిమ విశాఖ నక్షత్రమున జన్మమనుట సరియు.[4] క్రీ.శ 1408 మే 15 జూన్ 15 తారీఖుల మధ్యకాలంలో విరోధి సంవత్సరం వైశాఖ మాసం (తమిళ్ నెల వైగాసి) పూర్ణిమ తిథి విశాఖనక్షత్రంనాడు విష్ణునందకాంశంలో అన్నమయ్య అవతరించినట్లు విజ్ఞుల విశ్వాసం.

ఘన విష్ణుపేరి వైష్ణవయతి తనస్వప్నంలో కనిపించిన వేంకటేశుని ఆదేశానుసారం అన్నమయ్యకు పంచ సంస్కారాలు చేసి వైష్ణవునిగా చేశాడు. అన్నమయ్య అన్నమాచార్యుడయి ఘనవిష్ణువుదగ్గర వైష్ణవతత్త్వాన్ని కొంత వరకు తెలుసుకున్నాడు. అహోబిల మఠస్థాపకులయిన ఆదివన్శఠగోపయతిని సందర్శించి ఆయన శిష్యుడయి వైష్ణవాగమాలన్నిటినీ అభ్యసించాడు. ఆళ్వారుల పాశురాల అంతరార్థాన్ని బోధపరచుకొన్నాడు. క్రీ.శ. 1424లో తనసంకీర్తనాయజ్ఞం ప్రారంభించాడు.

**1.3. రాజాశ్రయం :** విజయనగర సామ్రాజ్య నిర్మాణానికి కారకులు హరిహరరాయలు, బుక్కరాయలు. పెద్దవాడయిన హరిహరరాయలు క్రీ.శ 1336 నుండి క్రీ.శ. 1350 వరకు రాజ్యపాలన చేశాడు. ఇతడపుత్రుడయి క్రీ.శ. 1350లో మరణించగా సోదరుడయిన బుక్కరాయలు రాజ్యానికధినేతై క్రీ.శ. 1350 నుండి 1377 వరకు పరిపాలించాడనడానికి

పలుచరిత్రకాధారాలున్నాయి. అలాంటి రాజన్యుడు విద్యారణ్య కృతవిద్యానగర రత్న సింహాసనాస్నుండి శ్రీ విరూపాక్షస్వామి సన్నిధిని శాలివాహనశకం 1266 తారణసంవత్సర చైత్ర శుక్ల నవమి నాడు పినాకినీ తీరాన గల పెంచుకలదిన్నె గ్రామాన్ని అష్టాదశ పురాణాల తత్త్వార్థాన్నెరిగినవాడు. అష్టభాషా కవిత్వశ్రీమహితుడు, నాచనకుమారుడు అయిన సోమునకు ధారాపత్తం గావించాడు. ఇలా గ్రహించిన గ్రామాన్ని 110 భాగాలు చేసి అందు 36 భాగాల్ని తాను గ్రహించి తక్కిన భాగాల్ని ఆయా బ్రాహ్మణులకు వేర్వేరుగా సోమన లిఖింపజేసినట్లు ఆధారాలున్నాయి. ఇంతేగానీ సోమన ఏయే రాజస్థానాలకు వెళ్ళి ఏయే రాజుల్ని ఆశ్రయించాడో అక్కడి ఆయన కార్యకలాపాలేమిటో తెలుసుకొనేందుకు ఆధారాలు లేవు.

అన్నమయ్య మానవ కళ్యాణం కోసం వైష్ణవ తత్త్వాన్ని తన సంకీర్తనల ద్వార ప్రచారం చేయసాగాడు. అతని సంకీర్తన పద్ధతి జగత్ప్రసిద్ధి చెందింది. ఆ వార్త విన్న కడప మండలంలోని టంగుటూరును పాలించే సాళువ నరసింగరాయలు అన్నమయ్యను తన ఆస్థానానికి పిలిపించి సకల సదుపాయాలను కలుగజేసి తనకు తోడునీడగా అక్కడె ఉండమని ప్రార్థించాడు. వైష్ణవ తత్త్వవ్యాప్తికి రాజాశ్రయం ఉపకరిస్తుందనే ఉద్దేశ్యంతో అన్నమయ్య అందుకు అంగీకరించాడు.

ఒకనాడు నరసింగరాయలు అన్నమయ్యను కొలువు కూటానికి రప్పించి ఒక కీర్తన పాడి వినిపించుమని ప్రార్థించాడు. సంకీర్తనాచార్యుడు రసరాగాలుట్టి పడేలా వేంకటపతి మీద

"యే వెలకో చిగురుటధరమున యెడనెడ గస్తురి నిండెను
భామిని విభునకు వ్రాసిన పత్రిక గాదు గదా॥
కలికి చకోరాక్షికిఁగడ కన్నులు కెంపై తోఁచిన
చెలువంబిప్పుడిదేమో చింతింపరె చెలులు
నలువునఁ బ్రాణేశ్వరుపై నాటిన యాకొన చూపులు
నిలువునఁ బెరుకగ నంటిన నెత్తురు కాదు కదా॥
పడతికిఁజెనుగవ మెఱుగులు పైపై బయ్యెద వెలుపల
కదుమించిన విధమేమో కనుగొనరే చెలులు

వుడుఁగని వేడుకతోఁ బ్రియుఁడొత్తిన నఖశశిరేఖలు
వెడలగ వేసవి కాలపు వెన్నెల గాదు గదా॥"5

అనే శృంగార పదాన్ని పాడి వినిపించాడు. రాజు సభాసదులు తన్మయు లయ్యారు. ప్రభువు కాంచనాంబరాలతో అన్నమయ్యను ఘనంగా సత్కరించి తనమీద కూడా అలాంటి పాటనొకదాన్ని పాడుమని కోరాడు. పద కవితా పితామహుడు హరిహరీ! అని చెవులు మూసుకొని వేంకటేశ్వరుని కీర్తించే తననాలుక మానవుల్ని కీర్తింపజాలదని రాజును తిరస్కరించాడు. రాజు అవమానితుడై అన్నమయ్యకు సంకెళ్ళు వేయించి చెరసాలలో పెట్టించాడు అలమేలుమంగ విభుని గూర్చి ఒక పాటపాడే సరికి అన్నమయ్య సంకెళ్ళు ఊడి కింద పడ్డాయి.

నరసింగరాయలు తనతప్పును తెలుసుకొని అన్నమయ్యను అవతార పురుషునిగా భావించి అతని పాదాలకు నమస్కరించి క్షమాపణ కోరాడు. అన్నమయ్య ప్రసన్నవదనుడై రాజును అనుగ్రహించాడు. భగద్భక్తులను ఇంకెన్నడూ అవమానించవలదని, కృతయుగంలో ధ్యానానికీ, త్రేతా యుగంలో క్రతువులకూ, ద్వాపరయుగంలో అర్చనలకూ మెచ్చి భగవంతుడిచ్చే వరాలు కలియుగంలో కేవలం సంకీర్తనలకే ఇస్తాడని ప్రభువుకుపదేశించి రాజాశ్రయాన్ని ఇష్టపడక మళ్లీ తిరుమల క్షేత్రాన్నే చేరుకున్నాడు.

**1.4. రచనలు :** లభించిన ఉపపత్తుల్ని బట్టి ఉత్తరహరి వంశం, వసంతవిలాసం హరివిలాసం, ఆదిపురాణం, హంసవిలాసం సోమనరచనలని తెలుస్తూ ఉంది. వీటిలో ప్రస్తుతం ఉత్తర హరివంశం మాత్రమే లభ్యం.

అన్నమయ్య ముప్పయిరెండువేల ఆధ్యాత్మిక శృంగార సంకీర్తనలు రచించినట్టు వ్యక్తమవుతుంది. వాటిని రాగిరేకుల మీద చెక్కించి పెద తిరుమలాచార్యుడు కాబోలు తిరుమల శ్రీ వేంకటేశ్వరాలయం లోని సంకీర్తన భండారంలో భద్రపరచాడు. తరువాతికాలంలో ఎవరో రాగి కరగించి అమ్మివేయడం వల్ల సుమారు ఇరవైవేల సంకీర్తనలు ఈనాడు మనకు లభించడంలేదు. అన్నమయ్య రచించినట్టు చెప్పబడే పన్నెండు శతకాలలో శ్రీ వేంకటేశ్వర మకుటంతో ఉన్న అలిమేలుమంగ శతకం

మాత్రం లభించింది. మంజరీ ద్విపదలో రాయబడిన శృంగారమంజరి కూడా లభించిన వాటిలో ఉంది. ఇంకా అన్నమయ్య రచించినట్టు చెప్పబడే ద్విపద రామాయణం, వేంకటాచల మహత్మ్యం, సంస్కృతంలో రాయబడిన సంకీర్తన లక్షణం, పలుభాషల్లో రాయబడిన నానాప్రబంధాలు కాలగర్భంలో కలిసిపోయాయి. ఈ అంశాలన్నీ దృష్టిలో ఉంచుకొని చూస్తే సోమన అన్నమయ్యలిద్దరూ బహుగ్రంథకర్తలనీ గ్రంథ నష్టజాతకులనీ స్పష్టమవుతుంది.

***1.5. బిరుదాలు :*** ఉత్తర హరివంశ ఆశ్వాసాంత గద్యలో సోమన రచించిందాన్నిబట్టి ఈయనకు సకలభాషా భూషణ, సాహిత్యరసపోషణ, సంవిధానచక్రవర్తి, నవీనగుణసనాథుడనే బిరుదాలున్నట్టు వ్యక్తమవుతూ ఉంది. పదకవితాపితామహుడు, సంకీర్తనాచార్యుడు, హరిసంకీర్తనాచార్యుడు, పంచమాగమ సార్వభౌముడు అనేవి అన్నమయ్యకు బిరుదప్రాయాలుగా వ్యవహారంలో ఉన్నాయి.

సోమన అన్నమయ్యలు భిన్నకాలాలకు చెందినవాళ్లు. భిన్నప్రాంతాలకు సంబంధించిన కడప జిల్లా వాస్తవ్యులు. భిన్నప్రక్రియలను చేపట్టిన వాళ్లు. ఇద్దరూ బహుగ్రంథకర్తలూ, గ్రంథనష్టజాతకులు, విష్ణుపారమ్యానికి లోనై రచనలు చేసినవాళ్లు. పలు బిరుదాల్ని పొంది ఖ్యాతి నార్జించినవాళ్లు.

# సూచికలు


1. ఆంధ్రకవుల చరిత్ర—ప్రథమ భాగం, పుట—328
2. శ్రీ తాళ్లపాక అన్నమాచార్యుల శృంగార సంకీర్తనలు
సంపుటము—12, పుట—1
(పరిష్కర్త : శ్రీ గౌరిపెద్ది రామసుబ్బశర్మ.
ప్రచురణ. తి.తి. దేవస్థానములు.)
3. శ్రీ తాళ్లపాక అన్నమాచార్యుల జీవిత చరిత్ర-పీఠిక, పుట 2-3
(వేటూరి ప్రభాకరశాస్త్రి. ప్రచురణ. తి.తి. దేవస్థానములు.)
4. శృంగార సంకీర్తనలు. సంపుటము 12. పీఠిక—పుటలు 7-8
5. శృంగార సంకీర్తనలు-అన్నమాచార్య విరచితము,
సంపుటము—3 కీర్తన, 467.
(పరిష్కర్త : వి విజయరాఘవాచార్యులు.
ప్రచురణ. తి తి. దేవస్థానములు.)

# 2. సోమన అన్నమయ్యల మతదృక్పథం

2.0. సోమన అన్నమయ్యల దృక్పథాన్ని ప్రధానంగా మత భాషా దృక్పథాలని రెండు విధాలుగా వర్గీకరించుకోవచ్చు. మతంపట్ల, దేవతల పట్ల వీరికి గల భావాల్ని మతదృక్పథం కింద చర్చించవచ్చు.
ఉదాహరణకు

మ. "పరివాదాస్పదవాద మోద మదిరా పానంబు చే మత్తులై
హరిమేలంచు హరుండు మేలంచు నాహా కొంద ఱీపాంచెఱుఁ
గరు కైలాసనగంబునందు మునులేకత్వంబు భావించి
మురవైరిం బురవైరిఁ బాపుటమహామోహంబు ద్రోహంబగున్"[1]

క. "పదునాలుగు లోకంబులుఁ
బొదలింపం ద్రుంపవలసి పొడవులు రెండై
తుదిఁ దారొక్కటి యగుదురు
వదరలఁ జేయుదురు భేదవాదుల నెల్లన్"[2]

అని సోమన శివకేశవ భేదం మహామోహమూ ద్రోహమూ అని భావిస్తే

"ఎంత మాత్రమున నెవ్వరు దలచిన అంత మాత్రమే నీవు
అంతరాంతరము లెంచి చూడఁ బిండంతే నిప్పటి యున్నట్లు

కొలుతురు మిము వైష్ణవులు కూరిమితో విష్ణుడని
పలుకుదురు మిము వేదాంతులు పరబ్రహ్మంబనుచు
తలఁతురు మిము శైవులు తగిన భక్తులను శివుడనుచు
అలరి పొగడుదురు కాపాలికులు ఆదిభైరవుఁడనుచు

సరినెన్నుదురు శాక్తేయులు శక్తి రూపు నీవనుచు
దరిశనములు మిము నానావిధులను తలపుల కొలదిం భజింతురు
సిరుల మిమ్మనే యల్పబుద్ధిఁదలచిన వారికి నల్పంబవుదువు
గరిమల మిమునే ఘనమని తలచిన ఘనబుద్ధులకు ఘనుడవు

నీవలనఁగొరతే లేదుమరి నీరు కొలది తామెరవు
ఆవల భాగీరథిదరి బావుల ఆజలమే వూరిన యట్లు
శ్రీవేంకటపతి నీవైతే మముఁజేఁకొని వున్నదైవమని
యీవల నేనే శరణనియెదను యిదియే పరతత్త్వము నాకు"[3]

అని అన్నమయ్య భగవంతుణ్ణి ప్రాజ్ఞులు ఏయేరూపాల్లో ఏయేవిధంగా భావిస్తారనే సారాన్ని స్పష్టం చేశాడు. అన్నమయ్య నమ్మికొన్న దేవుడు వేంకటేశ్వరుడు. తాను దర్శించిన వివిధ మూర్తుల్లోనూ వేంకటేశ్వరుణ్ణే దర్శించాడు.

సోమన తిక్కన అడుగుజాడల్లో నడచినవాడు. హరిహరాద్వైత ప్రతిపాదకుడు. ఉత్తరహరివంశ ద్వితీయాశ్వాసంలో శ్రీకృష్ణుని తపస్సుకు మెచ్చి శివుడు ప్రత్యక్షమయినప్పుడు ఒకర్ని మరొకరిచేత కీర్తింపజేశాడు. ఉత్తరహరివంశ ఇతివృత్తంగా సోమన తీసుకొన్న ఆరు కథల్లోనూ కృష్ణ పారమ్యమే (విష్ణుపారమ్యం) ప్రతిపాదింప బడింది. మీదు మిక్కిలి బాణాసురోపాఖ్యానంలో కృష్ణునిచేత శివుని భంగపాటును సున్నితంగా చిత్రించడం గమనించదగ్గ అంశం. దీన్ని బట్టి సోమన హరిహరాద్వైతి అయినప్పటికీ ఈయన మనసు కృష్ణునిపట్ల కొంత మొగ్గు చూపిందని చెప్పక తప్పదు.

అన్నమయ్య విశిష్టాద్వైతి, పరమవైష్ణవుడు. పన్నెండుమంది ఆళ్వారులను బాగా అధ్యయనం చేసి వాళ్ల ప్రభావానికి లోనైన వాడు. భగవద్రామానుజుల పట్ల విధేయత గలవాడు. ఆదివన్‌శఠగోపయతి శిష్యుడు. "ఎనలేని తిరువేంకటేశుడే దైవమని వినగలిగినది గదా వినికి" అనుకున్న

వాడు. తన కీర్తనలన్నిటిలోనూ విష్ణుపారమ్యాన్ని ప్రతిపాదించినవాడు. విశేషించి తన్మయంతో కృష్ణుని కీర్తించినవాడు.

***2.1. విష్ణుతత్త్వం :*** నవీనగుణసనాథ పదకవితాపితామహులిద్దరూ విష్ణుకళ్యాణ గుణాల్ని గానం చేసి విష్ణుదేవుని అవతార విశేషాల్ని, లీలల్ని కొనియాడినవాళ్లే. తమ విశిష్ట రచనలతో తక్కిన వాళ్లను ప్రభావితం చేసినవాళ్లే. అందువల్ల వీళ్ల రచనల్లో విష్ణుతత్త్వం ప్రధానంగా చోటు చేసుకొంది. "వ్యాప్నోతీతి విష్ణుః" అని విష్ణు శబ్దానికి వ్యుత్పత్తి చెప్పబడింది. వ్యాపించేవాడు విష్ణువని పై మాటకర్థం. దీనివల్ల విష్ణువు సర్వవ్యాపకుడని విదితమవుతుంది. విష్ణురూపం ఆదిమధ్యాంతరహితం. ఈ విషయాన్నే కృష్ణుని కీర్తించే సందర్భంలో శివునిచేత 'నీయంద జనియించె నీయంద నిఖిలంబు నడగె నీవాది మధ్యాంతమగుట' అని చెప్పించాడు సోమన. ఇలాంటి రూపాన్ని సామాన్యులు దర్శించడం కష్టమనిపిస్తుంది. సామాన్యులను అనుగ్రహించే నిమిత్తమై విష్ణువు పర, వ్యూహ, విభవ, అంతర్యామి, అర్చ అనే అయిదు స్థితులలో ఉన్నాడని వైష్ణవుల విశ్వాసం. ఈ పరత్వాది పంచకంతో బాటు సర్వమయత్వం, సర్వనియంతృత్వం, కారుణ్యం, రూపం, రక్షణ అనేవి కూడా విష్ణుతత్త్వప్రధానలక్షణాలుగా చెప్పుకోవచ్చు. అన్నమయ్య సంకీర్తనల్లో పై విష్ణు తత్త్వలక్షణాలన్నీ చోటు చేసుకున్నాయి. పర, వ్యూహ, విభవ, అంతర్యామి, సర్వమయత్వం, సర్వనియంతృత్వం, రూపం, రక్షణ అనేవి సోమన అన్నమయ్యలిద్దరిలోనూ సమానంగా కనిపిస్తున్నాయి.

***2.1.1. పర :*** ఇది పరమపదంలోని పరంజ్యోతి స్వరూపం. సర్వలోకపాలకుడు విష్ణువు. ఈయన వైకుంఠంలో నివసిస్తూ దిక్పాలాది దేవతల సహాయంతోనూ, స్వీయమహిమతోనూ సర్వలోక పాలనం కొనసాగిస్తాడు సమస్త దేవతలచేత సేవింపబడుతూ వెన్నుడు వైకుంఠంలో వాసంచేస్తున్న తీరును తెలియజేసేదే పర. సోమన తన కావ్యంలో పుత్రరక్షణార్థం వచ్చిన విప్రునిచేత 'సురమునివందిత పాదారవింద!' అనీ శివునిచేత 'హృషీకేశపదముశమ్మది సుఖంబఖిలమునకు' అనీ కృష్ణుని పరత్వాన్ని కొనియాడజేశాడు. హంసడిభకుల అగడాల్ని కృష్ణునికి విన్న

విస్తూ దుర్వాసుడు 'చతుర్ముఖునితో నింద్రాది దిక్పాలకుల్ మూగంబాతి భగవత్పదాబ్జములకున్ మ్రొక్కంగ' అనికొనియాడడమేగాక కృష్ణుని రూపాన్ని కీర్తిస్తూ ఆయన బాహ్యాంతర పరతత్త్వాన్ని వినుతించాడు.

సోమన లాగే అన్నమయ్య కూడా తన రచనల్లో పలుచోట్ల వైకుంఠుని ప్రస్తావించాడు.

"వైకుంఠమందున్న వనజనాభుడు"4
"సురలు తేరా మింట శోధించు ఘనుడొక్కడే
పరమపదమేలు శ్రీపతియె కాక"5

**2.1.2. వ్యూహ :** పరమాత్ముని విశ్లేష రూపాలే వ్యూహ. నిరంతరం సమస్తలోకపాలనా భారాన్ని వహించిఉన్న మహావిష్ణువుపాలకడలిలో విశ్రమిస్తాడని వైష్ణవులనమ్మకం. క్షీరసాగరంలో ఆదిశేషుడు విష్ణువుకు పాన్పయ్యాడని వెన్నుడతని మీద శయనించి యోగనిద్రలో ఉంటాడని చెబుతారు. ఈ స్థితినే వైష్ణవులు వ్యూహ అని భావిస్తారు. నాచన సోమన ఉత్తరహరివంశంలో నరకుని వల్ల పరిభూతులయిన మునులు తమభంగపాటును కృష్ణునికి నివేదించే సమయంలో వ్యూహను

"పన్నగంబులరాజుఁబగవాడుఁగూడినీ
శయనంబుఁబయనంబు సంతరింప
దుగ్ధవారాశి కూతురు నాలుఁగూడి నీ
శరణంబుఁజరణంబు సవదరింప"6

అని ప్రస్తావింపజేశాడు.

పదకవితాపితామహుడు కూడా తనకీర్తనలలో వ్యూహను రమ్యంగా కీర్తించాడు. ఏకాంతంగా క్షీరాబ్ధిలో శయనించే మహావిష్ణువు దగ్గరకు ఆయన ఇల్లాండ్లతో బాటు బ్రహ్మాది దేవతల్ని కూడా పంపి సేవింపజేసి తన సేవాసక్తిని ప్రకటించుకున్నాడు.

"క్షీర పయోనిధి లోపల శేషుడు పర్యంకముగా
ధారుణియును సిరియును బాదము లొత్తగను
చేరువదను బ్రహ్మదులు సేవింపగ జెలు వొందెడి
నారాయణుడితడే వున్నత వేంకట విభుడు"7

**2.1.3. విభవ :** సాధు జనోద్ధరణ కోసం ప్రతి యుగంలోనూ అవతరించే పరమపురుషుని కరుణాస్వరూపమే అవతారం. ఇదే విభవ అని వైష్ణవ వ్యవహారం. భగవంతుడు కష్టాల్లో ఉన్న వాళ్లనుద్ధరించి దాటిస్తానడంఅవతార ఉద్దేశం. దుష్టశిక్షణ,శిష్టరక్షణకోసం ప్రతియుగం లోనూ భగవంతుడు మనుష్యాది రూపాల్ని ధరించడమే అవతారమని ప్రాజ్ఞుల విశ్వాసం.

లోకక్షేమార్థం విష్ణువు మత్స్య, కూర్మ, వరాహ, నరసింహ, వామన, పరశురామ, రామ, కృష్ణ, బుద్ధ, కల్కి అనే దశావతారాల్ని దాల్చినట్టు ప్రతీతి. ఈ దశావతారాల ప్రసక్తినే సంకీర్తనాచార్యుడు కూడా

"ఇట్టె మమ్ము రక్షించుట యేమి దొడ్డ నీకు నేడు
బట్ట బాయిటనే నీవు పదిరూపులైతివి
చదువుల చిక్కుదిద్ది చక్కగ జేసితివి
మొదలగుంగిన కొండ మోచి యెత్తితి
వొదిగి చేపట్టి తెచ్చి భూమి వుద్ధరించితివి
అదునున బ్రహ్లాదు నట్టె మన్నించితి ॥ఇట్టె॥

అడుగులు మూటనే యుఖిలము గొలచితి
బడిబడినే రాచపగ నీగితి
బెడిదపులంక విభీషణు నేలించితివి
అడరి పాండవుల దిక్కై నిలచితివి ॥ఇట్టె॥

త్రిపురకాంతల గుట్టు దీశ బోధించితివి
వుపమ గలికి రూపై యున్నాడవు
ఇపుడు శ్రీవేంకటేశ యేలితివి లోకాలెల్ల
యెపుడు మానుతులకు నిరవైతివి"[8]

అని కీర్తించాడు. సోమన తన రచనలో సందర్భానుసారంగా విష్ణువు దశావతారాల ప్రసక్తి చేసినట్టు తెలుస్తుంది. మత్స్య, బుద్ధ, కల్క్యవతారాలు మినహా తక్కిన అవతారాల్ని కావ్యగత పాత్రల ద్వారా సందర్భోచితంగా ప్రస్తావింపజేశాడు. సంకీర్తనాచార్యుడు దశావతారాలన్నిటినీ సమయోచితంగా కీర్తించాడు. సోమన అన్నమయ్య లిద్దరూ ప్రసావించిన కూర్మ,

వరాహ, నరసింహ, వామన, పరశురామ, రామ, కృష్ణావతారాల్ని పరిశీలించడం సమంజసం.

***2.1.3.1. కూర్మావతారం :*** దేవహితార్థం విష్ణువు ఈ అవతారం దాల్చి దేవాసురులందరికీ ఆదరణీయుడయ్యాడు.

వెన్నునగరమయిన వైకుంఠానికి విద్యాధరాంగన ఒకతె వెళ్లి లక్ష్మీదేవిని వినుతించింది. లక్ష్మి ప్రసన్నురాలయి పూలహారాన్నొకదాన్ని ప్రసాదించింది. అ విద్యాధరాంగన తిరిగివస్తూ మార్గమధ్యంలో ఎదురయిన దుర్వాసునికి ఆ హారాన్ని సమర్పించింది. దుర్వాసుడుదాన్ని అమరావతిలో ఐరావతం మీద ఊరేగే దేవేంద్రుని కర్పించాడు. ఆయన మావటివాని ద్వారా మాలను తీసికొని మత్తగజకుంభస్థలం మీద ఉంచాడు. అది తొండంతో ఆ మాలను తీసికొని కాలితో తొక్కివేసింది. దుర్వాసునికి కన్నెర్రయింది. అమరేంద్రుని చర్య నధిక్షేపించాడు. సంపద బలంతో తన్నవమానించిన దేవతల సంపదలన్నీ సముద్రప్పాలు కాగలవనీ దేవతలు శత్రుపీడకు గురవుతారనీ శపించాడు.

దుర్వాసుని శాపఫలితంగా దేవతలు సమస్త సంపదల్ని పోగొట్టుకొని నిర్వీర్యులయ్యారు. దానవులు వాళ్లను సునాయాసంగా జయించి దేవలోకాన్ని ఆక్రమించారు. గత్యంతరం లేక దేవతలు బ్రహ్మను శరణుజొచ్చారు. ఆయనకూడా ఏం చెయ్యాలో బోధపడలేదు, అందరూ విష్ణువును ప్రార్థించారు. విష్ణువు దేవతల నోదార్చాడు. అసురులతో స్నేహం గలిపి వాళ్ల సహకారంతో క్షీరసాగరమథనం చెయ్యాలన్నాడు. తృణౌషధాలను పాలసముద్రంలో వేసి మందరపర్వతాన్ని కవ్వంగా, వాసుకిని తాడుగా ఉపయోగించి చిలికితే అమృతప్రాప్తి జరుగుతుందన్నాడు. వస్తుసమూహం కూడా లభ్యమవుతుందన్నాడు.

దేవతలంగీకరించారు. బలితోనూ తక్కిన దైత్య సంఘంతోనూ దేవేంద్రుడు సఖ్యం నెరపాడు. క్షీరసాగరమథనాన్ని అమృత సంపాదనాన్ని ప్రతిపాదింపగా రాక్షసులంగీకరించారు. దేవతాసురులంతా మందరపర్వతాన్ని చేరి అతికష్టంమీద పెళ్లగించి పైకెత్తారు. పర్వతాన్ని పాలసముద్రం చెంతకు తీసుకరావడం వారికి దుస్సాధ్యమనిపించింది. గరుడారూఢు

డయిన వెన్నుడు పర్వతాన్ని బంతిలాగా అందుకొని గరుడుని వీపుమీద పెట్టి అందరూ పాలకడలి చేరుకున్నారు.

వాసుకిని కవ్వపుతాడుగా పర్వతానికిచుట్టి పర్వతాన్ని పాలకడలిలో దింపి చిలకడం ప్రారంభించారు. పర్వతం నీటిలో మునిగిపోయింది. సురాసురులంతా ఆందోళన పడ్డారు. విష్ణువు కూర్మమయి తన వీపుమీద ధరించి పర్వతాన్ని తేల్చాడు. దేవదానవులు మళ్లీ చిలకడం మొదలు పెట్టారు.

ముందుగా హాలాహలం పుట్టింది. దాని దుస్సహ వైఖరికి లోకాలు తల్లడిల్లాయి. దేవతలంతా శివుణ్ణి ఆశ్రయించి కాలకూటాన్నుంచి రక్షించుమని ప్రార్థించారు. ఈశ్వరుడందుకు అంగీకరించి గరళాన్ని ముద్దగా చేసి మింగి కంఠంలో నిలుపుకున్నాడు.

పాలసముద్రం మథిస్తుండగా కామధేనువు, కల్పతరువు, ఐరావతం, ఉచ్చైశ్రవం, అప్సరసలు, చంద్రుడు, లక్ష్మి ఆవిర్భవించడం జరిగింది అమృత కలశ హస్తుడయి ధన్వంతరి ప్రత్యక్షమయ్యాడు. రాక్షసులా కలశాన్ని బలవంతంగా లాక్కున్నారు. దేవతలు విష్ణువుతో మొరపెట్టుకోగా ఆయన మోహిని రూపం ధరించి దానవులను మోహింపజేశాడు. దైత్యాదిత్యుల కోరిక మేరకు వాళ్లను వేర్వేరుగా కూర్చుండజేసి అమరులకే అమృతం దక్కేటట్టుచేసి తిరోహితుడయ్యాడు. లబ్ధకాములై దేవతలు, వ్యర్థకాములై దానవులు నిజనివాసాలకు చేరుకున్నారు. ఈ వృత్తాంతాన్ని దృష్టిలో ఉంచుకొని సోమన అన్నమయ్యలు వెన్నుని వినుతించారు.

పుత్రరక్షణార్థం కృష్ణుని దగ్గరకు వచ్చిన బ్రాహ్మణుడు శ్రీకృష్ణుని "మందరధర! భక్తలోకమందార!" అని కీర్తించాడు. బలభద్రప్రద్యుమ్నులతో బాణునిమీదికి దండయాత్రకు వెళ్లేసందర్భంలో సిద్ధ సాధ్య చారణ గంధర్వ సంయమీంద్రులు కృష్ణుని "జయగోవింద ముకుందమందర ధరా శౌరీ మురారీ హరీ" అని వినుతించాడు. ఇలా వినుతింపజేయడం వల్ల సోమన కూర్మావతారాన్ని కీర్తించినట్టయింది.

సోమనలాగే అన్నమయ్య కూడా కూర్మావతారాన్ని కొనియాడుతూ పలుకీర్తనలు రచించాడు.

"పట్టి యెత్తవలెనంటే బాతాళాన బడ్డకొండ

తట్టి మెత్తి పాలవెల్లి దచ్చుగా నిప్పు"9
'అదిగో పాతాళమునందు వెదకితే నాది కూర్మమో విష్ణుడు'10

***2.1.3.2. వరాహావతారం :*** వరాహావతార కథలో వరాహావిర్భావ వృత్తాంతం, వరాహమూర్తి హిరణ్యాక్షుని వధించిన వృత్తాంతం అనే రెండంశాలున్నట్టు చెబుతారు.

స్వాయంభు మనువు బ్రహ్మ కడకేగి తన కర్తవ్యాన్ని గురించి ప్రస్తావించాడు. ప్రజాపాలనం చేస్తూ యజ్ఞాలు నిర్వహించుమని బ్రహ్మ సెలవిచ్చాడు. భూమి జలాంతర్గతమై రసాతలంలో ఉన్నందున తనకు, తనప్రజలకు నివసించడానికి చోటు లేదనీ భూమిని సముద్ధరించే మార్గ మాలోచించుమని మనువు బ్రహ్మను కోరాడు. బ్రహ్మ ఏకాగ్ర చిత్తంతో విష్ణువును ధ్యానించాడు.

అంగుష్ఠ మాత్ర శరీరంతో యజ్ఞ వరాహమూర్తి బ్రహ్మ నాసికా రంధ్రం నుంచి వెలువడ్డాడు. తృటిలో ఏనుగంతయ్యాడు. అతడు విష్ణు వేనని బ్రహ్మ తలపోశాడు. యజ్ఞ వరాహరూపంలో ఉన్న విష్ణువు సముద్రంలో ప్రవేశించి రసాతలాంర్గతమయిన భూమిని చూశాడు. అక్కడి రాక్షసుడు యజ్ఞవరాహమూర్తిని ఎదిరించాడు. వెన్నుడా రాక్షసుని వధించి పృథివిని తనకోరకంటించుకొని పైకి తెచ్చాడు. బ్రహ్మాదులు వినుతి స్తుండగా భూమిని నీటిపై నిలిపి అంతర్హితుడయ్యాడు.

దితి కశ్యపులకు హిరణ్యకశిప, హిరణ్యాక్షులు జన్మించారు. హిరణ్యకశిపుడు తన పరాక్రమంతో దిక్పాలురను జయించి జగత్పాలనం సాగించాడు. హిరణ్యాక్షుడు తనకు తగినవీరునితో పోరాడాలని లోకమంతా తిరిగాడు. ప్రత్యర్థి కన్పించకపోవడంతో సాగరంలోకి ప్రవేశించాడు. వరుణుణ్ని యుద్ధానికి ఆహ్వానించాడు. వరుణుడు పోరుకు సమయం కాదను కున్నాడు. హిరణ్యాక్షునితో యుద్ధం చెయ్యడానికి తగినవాడు విష్ణువేనని అతన్ని విష్ణువు మీదికి ఉసిగొల్పాడు.

హిరణ్యాక్షుడు వైకుంఠాభిముఖుడై బయలుదేరాడు మార్గమధ్యంలో నారదుడు కనిపించి ఎక్కడికి వెళ్తున్నావని ప్రశ్నించాడు. వైకుంఠునితో యుద్ధానికని హిరణ్యాక్షుడు సమాధానమిచ్చాడు. వైకుంఠుడు రసాతలాం

తర్గతమయిన భూమినుద్ధరించడానికి వెళ్ళాడు. నీవక్కడికి వెళ్ళగలిగితే విష్ణువుతో సమరం సాగించవచ్చు వెళ్లుమని పురికొల్పాడు కలహ భోజనుడు.

త్వరితగతిని హిరణ్యాక్షుడు రసాతలానికి చేరుకున్నాడు. యజ్ఞవ రాహమూర్తిని చూసి తన ఆధీనంలో ఉన్న పృథివిని తీసుక వెళ్ల కూడ దన్నాడు. హిరణ్యాక్ష వరాహమూర్తులు వాదప్రతివాదాలాడుకున్నారు. వెన్నుడు తనశక్తితో భూమిని నీటిమీద నిలిపాడు. వాళ్లిద్దరికీ ఘోరాహవం ప్రారంభమయింది. ఇంతలో దేవముని గణసమేతుడై బ్రహ్మ అక్కడికి వచ్చి రాక్షసుని చంపవలసిన సమయమదేనన్నాడు. హిరణ్యాక్షుడు తన మాయతో మేఘాలు సృష్టించి రక్తమాంసాలు వర్షింపజేశాడు. భూత. పిశాచాదుల్ని సృజించాడు. విష్ణువు చక్ర సహాయంతో రాక్షస సృష్టిని నిర్మూలించాడు.

సమరం సంకులమయింది. హిరణ్యాక్షుని ఆయుధాలన్నీ వ్యర్థ మయ్యాయి. అమరారి, దానవారి మల్లయుద్ధం సాగించారు. చివరకు వరాహమూర్తి తనకు లోబడిన హిరాణ్యాక్షుణ్ణి సంహరించాడు. బ్రహ్మా దులు కొనియాడుతుండగా తిరోహితుడయ్యాడు

వరాహావతార ప్రయోజనాలయిన వరాహమూర్తి ఆవిర్భావం, హిర ణ్యాక్షవధ, మహీతల పునస్థాపనం వంటి అంశాలను సోమన ప్రస్తావింప జేస్తూ రచన చేశాడు. శివుడు శ్రీకృష్ణుని కొనియాడే సందర్భంలో

"హరిహరాత్మనే ప్రవర దివ్యాయ యజ్ఞ
సూకరాయ నమోయనుచు నుతింతు"[11]

అని స్తుతించాడు నరకసంహారానంతరం శ్రీకృష్ణుని ముందు నిలిచిన వసుంధర పుత్రశోకంతో విలపిస్తూ

"వినువసుంధరణ యదుకులేశ దయాకర సూకరాకృతిం
బూనిననాడు నీవు నను౯బొందిన౯బుట్టిన వాడు వీడు"[12]

అని నరకునుద్దేశించి తన బాధను వ్యక్తం చేసింది.

"చలమున హిరణ్యాజక్కడి యిటు భూ
వలయము నిలిపిన వరాహమా"[13]

అని సంకీర్తనాచార్యుడు వరాహావతార ప్రయోజనాన్ని వెల్లడించాడు.

**2.1.3.3. నరసింహావతారం :** దితి కశ్యపులకు హిరణ్యకశిప, హిరణ్యాక్షులు జన్మించారు. యజ్ఞవరాహరూపం దాల్చిన విష్ణువుచేత హిరణ్యాక్షుడు నిహతుడయ్యాడు. అనుజుని మరణవార్త కనక కశిపునికి దురంత సంతాపం కలిగించింది. అతనిలో ప్రతీకారవాంఛ ప్రజ్వరిల్లింది. హరిని హతమార్చాలనుకున్నాడు.

రాక్షసవీరులందర్నీ సమావేశపరచి హిరణ్యాక్షుని సంహరించిన శ్రీహరి మీద ప్రతీకారం తీర్చుకోవాలని చెప్పాడు. యజ్ఞ యాగాదులు, ఋషులు, బ్రాహ్మణాది సజ్జనులు విష్ణువుకు స్థానాలు కాబట్టి వారికి హాని కలిగించ వలసిందిగా ఆజ్ఞాపించాడు. హిరణ్యకశిపుని ఆజ్ఞ అమలు జరిగింది.

హిరణ్యకశిపుడు ఎనలేని బలాన్ని శత్రువిజయాన్ని అమరత్వాన్ని పొందగోరి బ్రహ్మను గురించి తపస్సు చెయ్య సంకల్పించాడు. మంద రాచలం మీద వంద దివ్యసంవత్సరాలు కఠోర తపస్సు చేశాడు. బ్రహ్మ ప్రత్యక్షమయ్యాడు. హిరణ్యకశిపుని అకుంఠిత తపోదీక్షను ప్రశంసించాడు. కనక కశిపుడు బ్రహ్మకు ప్రణమిల్లి నర, సుర, యక్ష, రాక్షస, సిద్ధ, సాధ్య, మృగ, పక్ష్యాదుల వల్లనూ భూమి మీదా ఆకాశంలోనూ పగలు గానీ రాత్రిగానీ వెలుపలా,లోపల ఆయుధాలతోనూ చావులేకుండా వరాన్ని కోరాడు. బ్రహ్మ అనుగ్రహించి అంతర్హితుడయ్యాడు.

హిరణ్యకశిపుడు వరబలగర్వంతో విర్రవీగి స్వర్గాన్ని ఆక్రమించాడు. దిక్పాలకులను జయించి త్రిలోకాధిపత్యాన్ని నెరపసాగాడు. దేవతలను, బ్రాహ్మణులను, ఋషులను, సజ్జనులను బాధించడం ప్రారంభించాడు. పుణ్యకర్మాదిక్రతువుల్ని చెరిచాడు. అతని ధాటికి తట్టుకోలేక దేవతలంతా దేవేంద్రునితో సహా విష్ణువునాశ్రయించారు. విష్ణువు వారికి ప్రసన్నుడై ప్రహ్లాదుని కారణంగా హిరణ్యకశిపవధ జరుగుతుందని అభయమిచ్చి అంతర్హితుడయ్యాడు.

హిరణ్యకశిపుని నలుగురు పుత్రులలో ఒకడయిన ప్రహ్లాదుడు హరి భక్తి పరాయణుడు, సద్గుణ సంపన్నుడు. విద్యాభ్యాసానికై తండ్రి తనయుని చండామార్కులకప్పగించాడు. విద్యాపూర్ణుడయిన ప్రహ్లాదుని గురువులు తండ్రి చెంతకు తీసుకవచ్చారు. తనయుని విద్యను పరీక్షించిన తండ్రికి ప్రత్యుత్తరంగా ప్రహ్లాదుడు విష్ణుగుణాలాపనం చేశాడు.

గురువులతని మీద కోపించి వెంటబెట్టుకొని వెళ్లి త్రివర్గ విద్యలనుపదే శించి తిరిగి తీసుకవచ్చారు. కనక కశిపుడు ప్రహ్లాదుని శాస్త్రసార పద్య తాత్పర్యాలు చెప్పమన్నాడు. ప్రహ్లాదుడు వైష్ణవాధిక్యతను వెల్లడించే పద్యం చెప్పాడు. తండ్రి కోపించి రాక్షస వీరులను పురికొల్పి కుమారుని హతమార్చడానికి ప్రయత్నించాడు. ప్రయత్నాలు వ్యర్థమయ్యాయి. హిరణ్యకశిపుడు ప్రహ్లాదుని పలుబాధలకు గురిచేసినా అతనిలో మార్పు లేదు. తండ్రి అనుమతితో ప్రహ్లాదునికి గృహస్థ విద్యలు నేర్పించడానికి గురువులు తమతో తీసుకవెళ్లారు.

చండామార్కులు లేనప్పుడు తోటి బాలుర్ని గుమిగూర్చుకొని ప్రహ్లాదుడు విష్ణుభక్తిని, జ్ఞాన మార్గాన్ని ప్రబోధించడం మొదలుపెట్టాడు. గురువులు మండిపడి ప్రహ్లాదుణ్ణి తండ్రికప్పగించి అతని ప్రవర్తన తెలియజేశారు. కనక కశిపుడు కోపోద్రిక్తుడయి 'సమస్త లోకాలూ నా ఆజ్ఞకు లోబడిఉండగా నీవు మాత్రం లోబడవేమ'ని ప్రశ్నించాడు. ప్రహ్లాదుడు విష్ణువే తన బలమన్నాడు. 'నేను సమస్త లోకాలు గాలించినా నాకు కనిపించలేదు. ఎక్కడున్నాడు చెప్పమ'న్నాడు రాక్షసరాజు. 'సర్వవ్యాపకుడయిన హరి ఇందుగలడందులేడని సందేహము వలద'ని సవినయంగా సమాధానమిచ్చాడు ప్రహ్లాదుడు. 'విష్ణువీ స్తంభంలో లేకుంటే నిన్ను సంహరిస్తాన'ని చెప్తూ చెంతనున్న స్తంభాన్ని పగుల గొట్టాడు దైత్యరాజు. స్తంభం నుంచి నరసింహుడావిర్భవించాడు. కనక కశిపుడు నరహరితో తలపడ్డాడు. నరసింహుడతన్ని పట్టుకొని ద్వారం దగ్గరకు తీసుకవెళ్ళాడు. అసురసంధ్యవేళ నడికడపలో కాళ్లమీద వేసుకొని తన గోళ్ళతో చీల్చి చంపాడు. అతని ప్రేవుల్ని జంధ్యాలుగా వేసుకొని భయంకరాకారంతో సింహాసనం మీద ఆశీనుడయ్యాడు. బ్రహ్మాదిదేవతలందరూ అక్కడికి వచ్చారు. ఎవరూ నరసింహుని సమీపించలేక పోయారు. లక్ష్మి వెళ్లడానికుద్యమించి ఆయన ఆకారం చూసి అక్కడే ఆగిపోయింది. బ్రహ్మ ప్రేరణతో ప్రహ్లాదుడు నరహరిని సమీపించి సాష్టాంగ ప్రణామం చేశాడు. నరసింహుడు ప్రసన్నుడయి ఏదైనా వరం కోరుకోమన్నాడు. ప్రహ్లాదుడు మోక్షాన్నే కోరుకున్నాడు. 'కొంత కాలం దానవ రాజ్యాన్ని పాలించి తనను చేరుకోగలవ'ని వెన్నుడతనికి చెప్పాడు. తన తండ్రి పాపంపోగొట్టుమని ప్రహ్లాదుడు ప్రార్థించగా విష్ణువు 'ఇరవై

ఒక్క తరాలవారి పాపం నశిస్తుంద'న్నాడు. నరసింహుని ఆదేశానుసారం ప్రహ్లాదుడు తండ్రికి ఉత్తర క్రియలు ఆచరించాడు. వెన్నుడు ప్రహ్లాదుని ఆశీర్వదించి అంతర్హితుడయ్యాడు. బ్రహ్మ ప్రహ్లాదుని దానవరాజ్యానికి పట్టాభిషిక్తుని గావించి సపరివారంగా నిష్క్రమించాడు.

హిరణ్యకశిపుని సంహరించిన నరసింహుని ఒక పద్యంలో సోమన శైవ జ్వరం చేత స్తుతింపజేశాడు. కృష్ణ శైవజ్వరాలకు ఘోరాహవం సిద్ధించింది. శైవ జ్వరాన్ని వధించడానికి అనతిమ్మని వైష్ణవ జ్వరం కృష్ణుని కోరింది. అశరీరవాణి వారించింది. కృష్ణుడంగీకరించి అభయ దృక్కులు ప్రసరింపజేశాడు. శైవజ్వరం బ్రతికి బయటబడింది. వాసు దేవుని పలు అవతారాలెత్తిన విష్ణువుగా విశ్వభర్తగా వినుతించింది. ఆ సంద ర్భంలో అతని ఘనతను కొనియాడుతూ

మ. "సురమర్త్యోరగ విష్టపత్రి తయ సంక్షోభంబు గావించుచున్
విరసాధిక్య విశేషపోషణ మిళద్వీర ప్రలాపంబులన్
సరిలేరంచుఁజెలగు దైత్య విభునిన్ స్తంభంబులోఁబుట్టి శ్రీ
నరసింహాకృతితో వధించిన నిను న్వంభావనన్మ్రొక్కెదన్"14

అని నరసింహావతార ఔన్నత్యాన్ని స్ఫురణకు దెచ్చింది.

అహోబిలక్షేత్రంలో కొంతకాలం నివసించినట్టు చెప్పబడే అన్న మయ్య నరసింహుని మీద అసంఖ్యాకంగా కీర్తనలు రచించాడు. ఈయన కీర్తనల్లో నారసింహ కీర్తనలే ఎక్కువ. నరసింహావిర్భావ హిరణ్యకశిపవధ లను అన్నమయ్య అద్భుతంగా చిత్రించాడు.

"జగతి వైశాఖ శుద్ధ చతుర్దశి మందవార
మగఁబొతముగ గూడె నది స్వాతి యోగము
పక్కనుక్కు గంభము పగిలించుక వెడలి
తొక్కి హిరణ్యకశిపు దొడగి పట్టి
చక్కగా గడప మీద సంధ్యాకాలమున
వక్కలుసేసె నురవడి నరసింహుడు
విచ్చిగాగ జప్పరించి పేగులు జందెలు వేసి
తొప్ప దోగుచు నెత్తురు దోసిట జల్లె
రొప్పుచు గోపముతో గేరుచు బక బక నవ్వి

తప్పక చూచెనాని నుదగ్ర నరసింహుడు
ఎదుట బ్రహ్లాదు జూచి యిందిర దొడపై నుంచె
అదన నందరికి నభయ మిచ్చె
కదసి శ్రీవేంకటాద్రి గద్దెమీద గూచుండె
వెదజల్లె గృపయెల్ల వీరనరసింహుడు"[15]

**2.1.3.4. వామనావతారం :** ప్రహ్లాదుని కుమారుడు విరోచనుడు. ఇతని కుమారుడు బలి. విరోచనుని దుర్మరణం వల్ల బలి రాజ్యాభిషిక్తుడయ్యాడు. రాక్షససైన్యంతో దేవలోకాన్ని ఆక్రమించాడు. స్వర్గసింహాసనాధిష్ఠితుడయి త్రిభువన పాలనం సాగించాడు. బలి పరిపాలనలో ధర్మం నాలుగు పాదాల మీద నడచింది. భార్గవులు బలిచేత నూరు అశ్వమేధయాగాలు చెయ్యించారు.

తన బిడ్డలయిన దేవతలు పడుతూ ఉన్న కష్టాలు తలచుకొని అదితి నిరంత చింతతో కుమిలిపోయింది. సమస్యకు పరిష్కార మార్గాన్ని సెలవిమ్మని కశ్యపుని ప్రాధేయపడింది. కశ్యపుడామెకు పయోభక్షణ వ్రతాన్ని ఉపదేశించి విష్ణువునర్చించి సఫల మనోరథ కమ్మని సలహా ఇచ్చాడు. ఆమె అట్లే చేసింది. విష్ణుడు ప్రత్యక్షమయ్యాడు. ఆమె అభీష్టం నెరవేరనున్నట్టు చెప్పి తానే ఆమెకు కుమారునుగా జన్మించి అమరుల కష్టాలు పోగొట్టనున్నట్టు చెప్పి అంతర్హితుడయ్యాడు. కొన్నాళ్ళకు విష్ణువామె గర్భంలో ప్రవేశించి వామనాకారంతో జన్మించాడు.

కొంతకాలానికి కశ్యపుడు వామనునికి ఉపనయనం చేశాడు. సవిత సావిత్రినుపదేశించింది. బృహస్పతి యజ్ఞోపవీతాన్నిచ్చాడు. కశ్యపుడు ముంజిని. అదితి కౌపీనాన్ని ఇచ్చారు. భూమి కృష్ణాజిన మిచ్చింది. చంద్రుడు దండమిచ్చాడు. ఆకాశాధిష్ఠాన దేవత గొడుగునిచ్చింది. బ్రహ్మ కమండలాన్ని, వాణి అక్షమాలికను, సప్తర్షులు కుశపత్రాన్ని ఇచ్చారు. కుబేరుడు అక్షయపాత్రనిచ్చాడు. పార్వతి తొలిభిక్ష పెట్టింది.

విప్రులవల్ల వామనుడు బలిదానగుణాన్ని విన్నాడు. నర్మదా తీరంలోని అతని హయమేధవాటికి వెళ్ళాడు. బలి అతన్ని సత్కరించి దానం కోరుకొమ్మన్నాడు. వామనుడు మూడడుగుల భూమిని యాచిం

చాడు. దానమియ్యడానికి సంసిద్ధుడయిన బలిని శుక్రుడధిక్షేపించాడు. దేవకార్యార్థం వామనుడై వచ్చినవాడు విష్ణువేననీ ఈ దానంవల్ల బలికి ముప్పు తప్పదని వారించాడు. కాని బలి అంగీకరించలేదు. పదవీచ్యుతు డవుకమ్మని శుక్రుడు బలిని శపించాడు బలి ధారాదత్తం చేస్తున్న సమ యంలో శుక్రుడు తన కంటితో కలశరంధ్రాన్ని నిరోధించాడు. వామనుడు అక్కడున్న దర్భతో శుక్రుని కన్ను పొడిచాడు అప్పటినుండి శుక్రుడు ఏకాక్షి అయ్యాడు. బలి వామనునికి పదత్రయస్థలాన్ని దానమిచ్చాడు.

వామనుడు త్రివిక్రముడయ్యాడు. ఒకపాదంతో భూమిని, ఇంకో పాదంతో ఆకాశాన్ని ఆక్రమించాడు. ఊర్ధ్వ లోకాలు దాటివెళ్లిన త్రివిక్ర ముని పాదాన్ని బ్రహ్మ సత్యలోకంలో కమండజలంతో అభిషేకించాడు. విష్ణువు విశ్వరూపం చాలించి యథాపూర్వంగా వామనుడయ్యాడు. 'నాకు మూడడుగుల భూమినిస్తానన్నావు. రెండు పాదాలకే భూమ్యాకాశాలు సరి పోయాయి. మాటతప్పడం సజ్జనుల లక్షణం కాదు. మూడోపాదం ఎక్కడ పెట్టమంటావు?' అన్నాడు వామనుడు 'నేను మాటతప్పను నాతల మీద పెట్టు' అన్నాడు బలి

బలి ఘనతను వామనుడు గుర్తించినట్టు చెప్పి అతన్ని పరీక్షించేం దుకే తానిలా చేశానని చెప్పాడు. సావర్ణి మనువు కాలంలో బలి దేవేంద్రు డవుతాడన్నాడు. అంతవరకు సుతలంలో ఇంద్రసేన మహారాజుగా దైత్య, దానవ పరివేష్టితుడై ఉంటావన్నాడు ఇంద్రపదవి నిర్వహించాక బలి దేవతలు కూడా ఊహించలేనంత ఉన్నత స్థానం చేరుకోగలడని సెల విచ్చాడు.

వామనుడు ప్రహ్లాదుని, బలిని దైత్య దానవ సంఘాన్ని సుతలానికి పంపి బలి యాగాన్ని కొరతలేకుండా పూర్తి చెయ్యవలసిందని శుక్రాచా ర్యునాదేశించాడు. బ్రహ్మాదులు వామనుని స్వర్గానికి తీసుకవచ్చి ఉపేం ద్రునిగా చేశారు.

రసవత్తరమయిన ఈ వామనావతార ఘట్టాన్ని సోమన రేఖామాత్రంగా చిత్రించాడు. శ్రీకృష్ణుని శివుడు కొనియాడే సందర్భంలో

"వామనంబణువు తదాఖ్య వామనుడవు
వేదములు శ్రుతినామములు తద్విక్రమమున

నీత్రివిక్రమనామంబు నెగడె వాని
వెలయు గోసంజ్ఞ నెఱిఁగి గోవిందుడయితి"[16]

అని వామన, త్రివిక్రమ నామౌచిత్యాన్ని స్పష్టం చేశాడు, శైవజ్వరం కృష్ణుని మహిమల్ని కొనియాడే సందర్భంలో బలిచక్రవర్తిని జయించిన వామనుని గొప్పదనాన్ని

"కృష్ణాంగాయ నమో నమో మురభిదేకేశిప్రహర్త్రే నమో
నిష్ణాతాయ నమోనమో బలిజితే నిష్పాప భర్త్రే నమః"[17]

అని వినుతించింది.

బలి మదమడగించేందుకు వామనుడు త్రివిక్రమాకృతి ధరించాడేమో నన్న భావం ధ్వనించేట్టు అన్నమయ్య వామనునికి వేంకటేశ్వరునికి అభేదం చెప్పాడు.

"అరుదుగ బలి మదమడపగ నాకస మంటిన రూపము
సరగున భూమింతయు నొక చరణంబున గొలిచి
పరగిన పాదాంగుటమున బ్రహ్మాండము నగిలించిన
పరమాత్ముడితడేపో పతి వేంకటవిభుడు"[18]

**2.1.3.5. పరశురామావతారం :** పూర్వం రాజులు మదోన్మత్తులయి బ్రాహ్మణులను హింసించడానికి పూనుకున్నారు. ధర్మం అదుపు తప్పడంతో ఎప్పటిలాగానే విష్ణువు అవతరించక తప్పలేదు. భృగువంశంలో రేణుకా జమదగ్ని దంపతులకు రాముడనే పేరుతో జన్మించాడు. పరశువు నాయుధంగా ధరించడం వల్ల పరశురాముడని ప్రసిద్ధి చెందాడు.

అప్పటి కాలంలో కార్తవీర్యార్జునుడనేవాడు పరాక్రమవంతుడు. బలశాలి. విష్ణ్వంశమయిన దత్తాత్రేయునుపాసించి సహస్ర బాహువులను, అణిమాది గుణాల్ని పొందాడు

ఒకనాడు కార్తవీర్యార్జునుడు వేటకు వెళ్లాడు. వేటాడి బాగాఅలిసిపోయాడు. జమదగ్ని ఆశ్రమం చేరి నమస్కరించి నిల్చున్నాడు. జమదగ్ని ఆదరించి ఆతిథ్యమిచ్చాడు. హోమధేనువువల్ల కార్తవీర్యునికీ, ఆయన పరివారానికి మృష్టాన్నపానాదులు సమకూర్చాడు రాజులో ప్రలోభ పొడ సూపింది ఆ హోమధేనువు తనదగ్గర ఉంటే బాగుంటుందనుకున్నాడు. పట్టుకురమ్మని భటులనాజ్ఞాపించాడు. భటులు ధేనువును మాహిష్మతీపురం తీసుకవెళ్లారు.

రాముడు వచ్చి జరిగింది తెలుసుకొన్నాడు. కోపోద్దీపితుడయి, సాయుధుడయి మాహిష్మతీపురం చేరుకున్నాడు. కార్తవీర్యుడతనిమీదికి పదిహేడు అక్షౌహిణుల సైన్యం పంపాడు. రాముడా సైన్యాన్ని సునాయాసంగా హతమార్చాడు. బ్రాహ్మణ పరాక్రమానికి రాజు ఆశ్చర్యపడి తానే స్వయంగా యుద్ధానికి వచ్చి రాముని మీద శరవర్షం కురిపించాడు రాముడతని బాహువులన్నిటినీ ఖండించాడు. పరశువుతో శిరసును కూడా తెగవేశాడు.

ధేనువును వెంటబెట్టుకొని ఆశ్రమం చేరుకున్నాడు. తండ్రికి విజయ వార్త వినిపించాడు. జమదగ్ని విచారించి ప్రజాపాలనం చేసే రాజును సంహరించడం సబబు కాదన్నాడు. దానివల్ల పాపం, హాని సంభవిస్తాయని ప్రాయశ్చిత్తంగా తీర్థాటనం చేసిరమ్మన్నాడు. రాముడొకయేడు తీర్థాటనం చేసివచ్చాడు

ఒకనాడు రేణుక నీటికోసం నదికి వెళ్ళింది. అప్సరాంగనలతో క్రీడిస్తున్న చిత్రరథుణ్ణి చూస్తూండి రావడానికి ఆలస్యమయింది. విషయం తెలుసుకున్న జమదగ్ని ఆమెను వధించుమని కుమారుల నాజ్ఞాపించాడు. ఎవరూ సాహసించక పోవడంతో జమదగ్ని మండిపడ్డాడు. అన్నలను' తల్లిని చంపుమని పరశురాము నాదేశించాడు. అతడు తండ్రి ఆజ్ఞ నెరవేర్చి వాళ్లను పునరుజ్జీవితుల్ని చెయ్యమని కోరాడు. జమదగ్ని అట్లే చేశాడు.

కార్తవీర్యుని మరణానికి ఆయన కుమారు లెంతగానో విలపించి ప్రతీకారం తీర్చుకోవాలనుకున్నారు. ఆశ్రమంలో జమదగ్ని కుమారులు లేనప్పుడు ప్రవేశించి అతణ్ణి దారుణంగా వధించి వెళ్ళిపోయారు. రేణుక దుఃఖిస్తూ తమ తండ్రిని వధించినందుకు కార్తవీర్యార్జునుని కొడుకులు పగతీర్చుకున్నారండి. వైరులను శాసించి రమ్మని ఇరవైఒక్కసార్లు రాముణ్ణి పిలిచింది. రాముడు, అన్నలు వచ్చారు. తండ్రి శరీరాన్ని జాగ్రత్తగా చూసుకోమన్నాడు రాముడు.

క్రోధోద్దీపితుడైన రాముడు కార్తవీర్యుని కుమారులందర్నీ మట్టుపెట్టాడు. ఇరవైఒక్కసార్లు భూప్రదక్షిణం చేసి రాజశబ్దమే లేకుండా చేస్తానని ప్రతిజ్ఞ బూనాడు దుష్టరాజులందర్నీ కడతేర్చి ప్రతిజ్ఞ నెరవేర్చుకున్నాడు.

వధించిన రాజుల రక్తంతో శమంతపంచకమనే ప్రదేశంలో మడుగులనేర్పరచాడు. తండ్రి దేహంతో శిరస్సును చేర్చాడు. హరి సమర్పణంగా ఒక యజ్ఞం నిర్వర్తించాడు సరస్వతీనదిలో అవభృథస్నానం చేశాడు కుమారునివల్ల జమదగ్ని పునఃప్రాప్తశరీరుడై సప్తర్షి మండలంలో నిలిచాడు. పరశురాముడు తపోనిమిత్తం మహేంద్రపర్వతానికి వెళ్ళిపోయాడు.

ఉత్తర హరివంశంలో హంసడిభకులను రాజసూయం చెయ్యడం మంచిది కాదని చెప్పే సందర్భంలో జనార్దనుడు కృష్ణుని ఔన్నత్యాన్ని, అవతార విశేషాల్ని కొనియాడుతూ

చ. "ఇరువదియొక్క మాఱు ధరణీశ్వరులం బరిమార్చి పేర్చి దు
ర్ధర తర సాహసుడై జమదగ్ని తనూజుడు సంగరంబులో
సరిసరిపోరియుం బిదపఁజాలక యెవ్వని కోహటించె నా
పరబల భీమ్ము భీష్ముఁబెఱ పార్థివు లేమనువారు పోరులన్"[19]

అని పరశురామావతార విశేషాల్ని ప్రస్తావించాడు.

అన్నమయ్య పరశురామావతారాన్ని ప్రత్యేకించి కీర్తించకపోయినా దశావతారాల్ని పేర్కొనేటప్పుడు నామమాత్రంగా కీర్తించాడు.

"బలు వీరులలో వెదకి చూచితే పరశురాముండొక్కడైనాడు"[20]

**2.1.3.6. రామావతారం :** కైకసి, విశ్రవసులకు రావణ కుంభకర్ణ విభీషణులనే కుమారులు జన్మించారు. వీళ్ళు బ్రహ్మను గురించి తపస్సు చేశారు. బ్రహ్మ ప్రత్యక్షమై వరాలు కోరుకొమ్మన్నాడు. రజోగుణ ప్రధానుడయిన రావణుడు నరేతర ప్రాణులవల్ల అవధ్యత్వాన్ని కోరుకున్నాడు తమోగుణ ప్రధానుడయిన కుంభకర్ణుడు నిర్దేవత్వాన్ని కోరబోయి నిద్రను కోరుకున్నాడు. సత్వగుణ ప్రధానుడయిన విభీషణుడు విష్ణుభక్తిని కోరుకున్నాడు. బ్రహ్మ తథాస్తన్నాడు.

వరగర్వంతో రావణుడు విజృంభించి దేవతల్ని బాధించాడు. సాధుహింసకు పూనుకున్నాడు. దిక్పాలుర్ని లోబరచుకున్నాడు. దేవతలు రావణుని ధాటికి తట్టుకోలేక బ్రహ్మసమేతులయి విష్ణువునాశ్రయించారు. విష్ణుడు ప్రసన్నుడై తాను రాముడై జన్మించి రావణవధ చెయ్యను

న్నట్టు చెప్పి వారికభయమిచ్చాడు.

కోసలాధిపతి దశరథుడు. ఈయనకు కౌసల్య, సుమిత్ర, కైకేయి అనే ముగ్గురు భార్యలు. దశరథునికి చిరకాలం సంతానం లేకపోవడంతో చింతాక్రాంతుడయ్యాడు. వశిష్ఠాదుల సలహామేరకు పుత్రకామేష్టియాగం నిర్వర్తించాడు. యజ్ఞపురుషుడు వెలుపలికి వచ్చి ఒక పాయస పాత్రను దశరథునికిచ్చాడు. రాజాపాయసాన్ని భార్యల ముగ్గురికీ పంచిపెట్టాడు. వైష్ణవాంశలతో కౌసల్యకు రాముడు, సుమిత్రకు లక్ష్మణ శత్రుఘ్నులు కైకేయికి భరతుడు పుట్టారు.

యాగ సంరక్షణార్థం రామలక్ష్మణులు విశ్వామిత్రుని వెంటవెళ్లారు. రాముడు తాటకి, సుబాహులను వధించాడు. యజ్ఞం విజయవంతంగా ముగిసింది. సీతాస్వయంవర వార్త విన్న విశ్వామిత్రుడు రామలక్ష్మణులను వెంటబెట్టుకొని మిథిలానగరానికి బయలుదేరాడు. మార్గమధ్యంలో భర్త శాపంవల్ల శిలగాపడివున్న అహల్య రాముని పదస్పర్శతో రమణిగా మారింది. జనకుని కొలువులో రాముడు శివధనుర్భంగం గావించాడు. సీతారాములకు, ఊర్మిళా లక్ష్మణులకు, మాండవీ భరతులకు, శ్రుత కీర్తి శత్రుఘ్నులకు కల్యాణం జరిగింది. అందరూ అయోధ్యకు పయనమయ్యారు. దారిలో పరశురాముడు రాముని శివధనుర్భంగాన్ని అధిక్షేపించాడు. తనచేతి హరివిల్లు నెక్కు వెట్టుమని సవాలు చేశాడు. రాముడతని వింటిని పట్టుకొని దానిద్వారా అతని బలాన్ని లాగివేశాడు. రామ పరశురాములిద్దరూ విష్ణ్వంశ సంభూతులేనని తెలుసుకొని పరస్పరం అభినందించుకున్నారు

అయోధ్యలో రామునికి రాజ్యాభిషేకం నిశ్చయమైంది. మందర దుర్బోధలవల్ల కైక దశరథుణ్ణి మునుపు తనకిస్తానన్న రెండు వరాల్ని కోరింది. ఫలితంగా రామవనవాసం నిశ్చయమైంది. తాపసోచిత వేషంతో రాముడు సీతాలక్ష్మణ సమేతుడయి వనవాసానికి బయల్దేరాడు. పుత్ర వియోగంతో దశరథుడు మృతి చెందాడు.

రాముడు గంగాతీరంలో గుహుని కలుసుకున్నాడు. అతడు సీతారామలక్ష్మణులను తన పడవలో నదిని దాటించాడు. భరతుడు రాముని మళ్లీ రాజ్యాభిషిక్తుని కమ్మని ప్రార్థించాడు. రాముడు తిరస్కరించాడు.

భరతుడతని ప్రతినిధిగా పాలనకొనసాగించడానికి రాముని పాదుకలు తీసుక వెళ్లాడు. ఘాతుకానికొడిగట్టిన కాకాసురుణ్ణి రాముడు వధించాడు. విరాధుని హతమార్చాడు. సీతారామలక్ష్మణులు దండకారణ్యంలో పర్ణశాలలో నివసిస్తున్నప్పుడు శూర్పణఖ అక్కడికి వచ్చింది. రాముని మోహించింది. రాముడామెను తిరస్కరించి లక్ష్మణుని చేత ముక్కు చెవులు కోయ్యించాడు. సంగతి తెలిసిన ఖరదూషణాది రాక్షసులు రాముని మీదికి వచ్చారు. రాముడు వాళ్లందర్నీ హతమార్చాడు.

సీత సౌందర్యాన్ని గురించి విన్న రావణుడు ఆ అందాన్ని తనదిగా చేసుకోవాలనుకున్నాడు. రావణాదేశానుసారం మారీచుడు మాయాలేడి రూపంలో రామాదుల పర్ణశాల సమీపాన తిరుగసాగాడు. సీత ఆ బంగారు జింకను పట్టి తెమ్మని రాముని కోరింది. అతడు దాని వెంట చాలాదూరం వెళ్లి చివరకు విసిగి ఒక బాణంతో కూలవేశాడు. మారీచుడు మరణిస్తూ హా లక్ష్మణా! అని పిలుస్తూ నేలగూలాడు. సీత సౌమిత్రిని రామునికి సాయంగా వెళ్లమని ఒత్తిడి చేసింది. లక్ష్మణుడు వెళ్లిన తర్వాత రావణుడు యతి వేషంతో వచ్చాడు. సీతను తన రథం మీద ఉంచుకొని లంకాభిముఖుడై బయల్దేరాడు. అడ్డువచ్చిన జటాయువును కూలవేశాడు.

సీతా వియోగం దుర్భరం కావడంతో రాముడు అన్వేషణ ప్రారంభించాడు. కబంధుని వధించాడు. ఋష్యమూక పర్వతంచేరి సుగ్రీవునితో సఖ్యం నెరపాడు. వాలిని వధించి సుగ్రీవుని వానర రాజ్యాభిషిక్తుని చేశాడు.

సుగ్రీవుడు సీతాన్వేషణార్థం వానర వీరుల్ని నలువైపులా పంపాడు. ఆంజనేయుడు సముద్రాన్ని దాటి లంకలో ప్రవేశించాడు. అశోకవనంలో సీతను చూసి రాముని క్షేమవార్త వినిపించాడు. అక్షయ కుమారాది రక్షో వీరులను పరిమార్చాడు. బ్రహ్మాస్త్రబద్ధుడై రావణుని దగ్గరకు కొనిపోబడ్డాడు. తనను రామదూతగా పరిచయం చేసుకున్నాడు. రాక్షసులు తన తోకకంటించిన నిప్పుతో లంకాదహనం చేసి రాముని చేరుకున్నాడు. సీత క్షేమవార్త తెలియజేశాడు.

వానర సైన్యంతో రాముడు లంకమీదికి దండెత్తాడు. సముద్రుని సలహామేరకు కపివీరుల సాయంతో సేతునిర్మాణం చెయ్యించి సైన్యసమేతంగా లంకలో ప్రవేశించాడు.

రామరావణ యుద్ధం ప్రారంభమయింది. సుగ్రీవాదులు కుంభని కుంభాదులను గూల్చారు. లక్ష్మణుడు అతికాయ, మేఘనాథుల్ని మట్టు బెట్టాడు. రాముడు రావణ, కుంభకర్ణులను సంహరించాడు. విభీషణుని లంక కభిషిక్తుని చేశాడు. సీతను అగ్నిప్రవేశం చెయ్యించి ఆమె నిర్దోషిత్వాన్ని నిరూపించాడు.

సపరివారంగా రాముడు అయోధ్యకు మరలి వచ్చి పట్టాభిషిక్తుడయ్యాడు. కొంతకాలం చక్కగా రాజ్యపాలనం చేశాడు. అయోధ్యావాసులలో ఒకడు సీత శీలాన్ని శంకిస్తూ దుర్భాషలాడినట్లు రాముడు చారులవల్ల విన్నాడు. లోకాపవాదాన్ని సహించలేక గర్భవతి సీతను కానలో విడిచి రమ్మని ఆదేశించాడు. లక్ష్మణుడట్లే చేశాడు. సీతకు వాల్మీకి ఆశ్రయం లభించింది. ఆమె లవకుశులకు జన్మనిచ్చింది. లవకుశులిద్దరూ రాముని యాగశాలకు వచ్చి రామకథాగానం చేశారు. రాముడు సంతుష్టుడయ్యాడు.

రాముడశ్వమేధయాగం తలపెట్టాడు. యాగాశ్వాన్ని బంధించిన లవకుశులతో రామునికి యుద్ధం సంభవించింది. సీతారాముల పునస్సమాగమం జరిగింది. సీత భూమ్యంతర్గమనం చేసింది. రామచంద్రుడవతారం చాలించి పారసమేతంగా పరంధామాన్ని చేరుకున్నాడు.

రామావతార ప్రాశస్త్యాన్ని దృష్టిలో ఉంచుకొని సోమన అన్నమయ్యలిద్దరూ రచనలు చేశారు. బాణాసురోపాఖ్యానంలో కృష్ణుని చేతిలో నుంచి బ్రతికి బయట బడిన శైవజ్వరం కృష్ణుని ఘనతను కొనియాడుతూ అతన్ని విష్ణువుగా, విశ్వభర్తగా వినుతించింది. ఈ సందర్భంలో సోమన రచించిన రామావతారాన్ని క్లుప్తంగా సమగ్రంగా ప్రతిపాదించే పద్యం పేర్కొదగింది.

సీ. "తాటకా జీవన స్థైర్యంబు శరభాను
సంచయప్రభలకుఁ జవులు చూపి
ఖరదూషణా నీక వర పత్త్ర నివహంబు
నాశుగపఙ్క్తిఁ జీకాకు పఱచి
రాజత్తర కబంధ రాక్షసు జంఘాల
పత్త్రిసంఘంబుల పాలుఁజేసి

పౌలస్త్య వర శిరః పద్మ సందోహంబుఁ
దన శిలీ ముఖములఁదవులఁజేసి
ఆ. రాఘవత్వమందు రణసరో లీలలఁ
గ్రాలుచున్న నిన్నుఁగన్నులార
జూడఁగంటి జన్మసుఖమెల్లఁబొడగంటి
ముదము తోడఁజేరి మ్రొక్కఁగంటి "[21]

అన్నమయ్య సంకీర్తనల్లో నారసింహ సంకీర్తనల తర్వాత చెప్పుకో దగ్గవి రామావతారకీర్తనలు. పరశురామ గర్వభంగం, శూర్పణఖావయవ ఛేదనం మినహా రామాయణ ప్రధానఘట్టాలన్నిటినీ ఒకే కీర్తనలో పొందు పరచడం విశేషం.

"చెప్పితే నాశ్చర్యము చేసిన చేతలితడు
ముప్పిరి మనుజ వేషమున బుట్టె నీతడు
రాముడుదయించె దశరథునికి దమ్ములతో
గామినైన తాటకిని ఖండించెను
ఆముక యజ్ఞము గాచె హరుని విల్లు విరిచె
ప్రేమమున సీతాదేవి పెండ్లి యాడెను
మదించె ఖరుని మారీచుని వధియించె
కెడపెవాలిని యా సుగ్రీవుని బెంచె
జలధి బంధించెను సరుగ రావణు గొట్టె
బడినే విభీషణుని బట్టము గట్టెను
సీతాదేవితో నయోధ్యసింహాసనం బెక్కి
పోతరించి కుశలవ పుత్రుల గాంచె
శ్రీతరుణితో గూడ శ్రీవేంకటేశుడై నిల్చె
కౌతుకమున జగము కరుణగాంచెను"[22]

***2.1.3.7. కృష్ణావతారం :*** ఒకప్పుడు రాక్షసులంతా రాజులై పుట్టడంతో భూభారం పెరిగింది. భూమాత సహించలేక గోరూపంలో బ్రహ్మదేవుని చేరి విలపించింది. భూదేవిని, దేవతలను వెంటబెట్టుకొని బ్రహ్మ విష్ణువునాశ్రయించాడు. సమాధి నిమగ్నుడయి తన కందిన సందేశాన్ని దేవతలకు వినిపించాడు. విష్ణువు వసుదేవుని కుమారుడై

జన్మిస్తాడనీ శేషుడు హరికళతో అతనికగ్రజుడై పుడతాడనీ, దేవ దేవతాంగనలు యాదవ యాదవాంగనలుగా జన్మించవలసి ఉంటుందని భూదేవిని, దేవతల్ని పంపేశాడు.

మధురను రాజధానిగా చేసుకొని శూరసేన మహారాజు మధుర, శూరసేనదేశాల్ని పాలించేవాడు. ఒక రోజతని కుమారుడు వసుదేవుడు దేవకిని పరిణయమాడి ఊరేగుతున్నప్పుడు రథం నడుపుతున్న ఆమె అన్న కంసునికి ఆమె అష్టమ గర్భంవల్ల మృత్యువు తప్పదని అశరీరవాణి చెప్పింది. కంసుడు దేవకిని చంపబోగా వసుదేవుడు వారించాడు. తనకు పుట్టిన బిడ్డలందర్నీ తెచ్చి కంసుని కప్పగిస్తానని మాటిచ్చాడు. ఇచ్చిన మాటప్రకారం వసుదేవుడు తన మొదటి కుమారుడయిన కీర్తిమంతుణ్ణి కంసుని కప్పగించాడు, వసుదేవుని సత్యసంధతకు కంసుడు మెచ్చుకొని తనకు మృత్యుకారకుడయిన అష్టమ గర్భసంజాతుణ్ణి హతమారుస్తానని అతన్ని పంపేశాడు.

నారదుడొకనాడు కంసునిచేరి దేవకీవసుదేవులు, నందాదిగోపకులంతా దేవతలనీ, కంసాదులంతా, రాక్షసులనీ రాక్షస సంహారార్థం విష్ణువు దేవకి అష్టమగర్భంలో జన్మిస్తాడని చెప్పి వెళ్లాడు. కంసుడు దేవకీ వసుదేవుల్ని బంధించాడు, తనపరివారంతో యాదవులందర్నీ ఓడించాడు, దేవకి కుమారులారుగుర్ని కంసుడు హతమార్చాడు, దేవకి ఏడో గర్భంలో ఉన్న శేషాంశను హరి ఆజ్ఞానుసారం యోగమాయ రోహిణి గర్భానికి మార్చింది. రోహిణికి బలరాముడు, దేవకికి కృష్ణుడు జన్మించారు.

విష్ణువువల్ల కర్తవ్యం తెలుసుకున్న వసుదేవుడు కృష్ణుణ్ణి యశోద పక్కనఉంచి,ఆమె కుమార్తెను తెచ్చి దేవకి పక్కన ఉంచాడు కంసుడా శిశువును పరిమార్చడానికి ప్రయత్నించాడు. కంసుని చంపేవాడు తన పక్కనే పుట్టిఉన్నాడని చెప్పి శిశురూపంలోఉన్న యోగమాయ మాయమయింది కంసుడు పల్లెల్లో పట్టణాల్లోఉన్న చిన్నపిల్లలందర్నీ చంపడానికి పూతన అనే రాక్షసిని నియమించాడు. ఆమె కనిపించిన శిశువులందర్నీ చంపుతూ వ్రేపల్లెకు వచ్చింది. నందునియింట బాలకుని ఉనికిని గుర్తించి సుందరనారీరూపంతో శిశువుకు పాలివ్వడానికి సిద్ధమయింది. బాలుడు విషంతోబాటు ఆమె ప్రాణాలు హరించేశాడు.

కృష్ణుని జన్మనక్షత్రంనాడు యశోద ప్రత్యేకపూజలు చెయ్యించింది. కృష్ణుని పడకమీద పడుకోబెట్టి కార్యాంతర పారవశ్యంతో అతని సంగతి మరచింది. కృష్ణుడు కొంతసేపటికి ఆకలిగొన్నవానివలె కాళ్లు చేతులాడించాడు. సమీపంలోనే ఉన్న ఒక బండిని తన్నాడు. అది మింటికెగసి నేలగూలింది. కృష్ణుని చంపడానికి వచ్చిన శకటాసురుడు మరణించాడు

కంసుడు తృణావర్తుడనే రాక్షసుణ్ణి పంపాడు. అతడు సుడిగాలి రూపంలో వచ్చాడు. తల్లి తొడమీదనున్న శిశువది తెలుసుకొని బరువయ్యాడు. ఆమె బిడ్డను కిందికిదించింది సుడిగాలి బాలుని పైకి తీసుక వెళ్లింది. కృష్ణుడా రాక్షసుని గొంతుపట్టుకొని చేతులతో గట్టిగా పీడించాడు. రాక్షసుడు తట్టుకోలేక నేలగూలాడు

బలరామాది గోప కుమారులు కృష్ణుడు మన్నుతిన్నాడని యశోదతో చెప్పారు. ఆమె కృష్ణుణ్ణి నిలదీసింది. కృష్ణుడు తన నోరు చూసుకోమన్నాడు. అతని నోటిలో యశోదకు విశ్వమంతా కనిపించింది. ఆమె విస్తుపోయి వైష్ణవ మాయాప్రభావం వల్ల పుత్రవ్యామోహంతో అతన్ని ముద్దాడింది.

కృష్ణుడు పొరుగిండ్లలో దొంగతనంగా వెన్నతింటున్నాడని ఫిర్యాదులు రావడంతో యశోద అతన్ని రోటికి కట్టివేసింది. అతడా రోలీడ్చుకుంటూ వెళ్లి మద్దిమానులకు తగిలించి వాటిని పడదోశాడు. నారద శాప విముక్తులయిన నలకూబర, మణిగ్రీవులు నమస్కరించి వెళ్లిపోయారు.

పశువుల్ని తోలుకొని వెళ్ళిన కృష్ణాదులు గోవుల గుంపులో కొత్త దూడను చూశారు. కృష్ణుడు దాని వైనానికి ఆశ్చర్యపడి తక్కినవాళ్లకు కూడా దాన్ని చూపించాడు. దానితోక, కాళ్లు పట్టుకొని చెట్టుకు మోది చంపాడు. ఆవత్సాసురునితోబాటు వృక్షరూపంలో ఉన్న కపిత్థాసురుడు కూడా మరణించాడు,

గోవులగాస్తూ గోపాలకులొకనాడు ఒక వింత బకాన్ని చూశారు. అది విజృంభించి కృష్ణుణ్ణి మింగేసింది. అతడు దాని కంఠంలోనూ నోటిలోనూ క్రీడింపసాగాడు. తట్టుకోలేని బకం అతన్ని కక్కేసింది. ముక్కుతో పొడవడానికి ప్రయత్నించింది. కృష్ణుడు దానిముక్కును, రెక్కలను

విరిచి చంపాడు. కృష్ణుని చంపవచ్చిన బకాసురుడు దుర్మరణం పాలయ్యాడు.

గోపజనంతోనూ గోగణంతోనూ కృష్ణుడు అడవికి వెళ్లాడు. దప్పిక గొన్న గోపకులు యమునలోని కాళీయహ్రదంలో నీళ్లుతాగి మరణించారు. కృష్ణుడు వాళ్లను బ్రతికించాడు. కాళింది మడుగు నీటిని శుభ్రపరచాలను కుని మడుగులో దూకి ఈదసాగాడు. అందులో నివసిస్తున్న కాళీయ సర్పానికి కోపం వచ్చింది. కాళీయుడు తనవాడి కోరలతో కృష్ణుణ్ని కాటు వేశాడు. తన శరీరంతో చుట్టేశాడు. కృష్ణుడు తనశరీరాన్ని పెంచి పాము పట్టునుండి విడిపించుకున్నాడు. దాని పడగలమీద నాట్యం చెయ్య సాగాడు. కాళీయుడతన్ని విష్ణువుగా భావించి శరణువేడాడు. కృష్ణుడు నర్తనం చాలించి కాళీయుని విడిచిపెట్టాడు. అతడు వెన్నుని వేనోళ్ళ వినుతించాడు.

గోపికలు కృష్ణుని పొందాలని కాత్యాయినీవ్రతం ప్రారంభించారు. వేకువ జామున యమునానదిలో వాళ్లు స్నానం చేస్తుండగా కృష్ణుడు వాళ్ల చీరలపహరించి తీరస్థ వృక్షంమీద కూర్చున్నాడు. గోపికలు చీరలిమ్మని కోరారు. వాళ్లుచేస్తున్న కాత్యాయినీవ్రతం సలక్షణంగా పూర్తికావాలంటే చేతులెత్తి నమస్కరించమన్నాడు కృష్ణుడు. గోపికలట్లే చేశారు. కృష్ణుడు వాళ్లననుగ్రహించి కోరిక సిద్ధిస్తుందని చీరలిచ్చి పంపేశాడు.

గోపవృద్ధులు ఇంద్రయాగం చెయ్యాలని కృష్ణుని దగ్గరకు వచ్చారు. కృష్ణుడు ఇంద్రుని గర్వాన్ని పోగొట్టాలనుకున్నాడు. యాగానికి కావలసిన సామగ్రిని సమకూర్చాడు. కొండనర్చించుమని తానే ఒక కొండై పూజ లందుకున్నాడు. గోపాల సమూహంతో కొండ ప్రదక్షిణంచేసి గోకులం చేరుకున్నాడు. దేవేంద్రునికి కోపంవచ్చి తనను నిర్లక్షించిన గోకులంమీద పగతీర్చుకోవాలనుకున్నాడు, ప్రళయ ప్రవర్తకాలయిన మేఘాలతోగోకులం మీద శిలావర్షం కురిపించాడు. తల్లడిల్లిన గోకులం కృష్ణుణ్ణి ఆశ్రయించింది. కృష్ణుడు గోవర్ధనగిరినెత్తి తన వేలిమీద నిలిపి అందరికీ ఆశ్రయం కల్పించాడు. కృష్ణుని శక్తికి దేవేంద్రుడు వెరగుపడ్డాడు విసిగి మేఘా లతో వెళ్లిపోయాడు. కృష్ణుడు గోవర్ధన పర్వతాన్ని యథాస్థానంలో ఉంచి తనవాళ్లతో గోకులం చేరుకున్నాడు.

అరిష్టాసురుడు వృషభాకారంతోవచ్చి గో, గోప, గోపీ జనానికి భీతి పుట్టించాడు. కృష్ణుడారాక్షసునితోపోరి సంహరించాడు.

యశోద సోదరుడు కుంభకుడు. మిథిలా సమీపంలోని మందకురాజు. ఏడుగురు నిశాటులు వృషభాకారులై అతని మందలో ప్రవేశించి బాధింప సాగారు. వాళ్లను వధించిన వారికి తనకుమార్తెనిచ్చి వివాహం చేస్తానని కుంభకుడు ప్రకటించాడు. కృష్ణుడక్కడికి వెళ్లి వారినివధించి కుంభకుని కుమార్తె నీలాసుందరిని పరిణయమాడాడు.

కృష్ణుణ్ణి సంహరించడానికి కంసుడు కేశిని పంపాడు. అశ్వాకారుడై వచ్చిన అతనితో కృష్ణుడు పోరాడి సంహరించాడు.

ధనుర్యాగ నెపంతో రామకృష్ణుల్ని మధురకు తీసుకురమ్మని కంసుడు అక్రూరుణ్ణి పంపాడు. అతడు వ్రేపల్లెకు వెళ్లి బలరామకృష్ణుల్ని సందర్శించాడు. కంసుని ఉద్దేశం తెలియజేసి రామకృష్ణుల్ని వెంటబెట్టు కొని మధురకు బయలుదేరాడు.

బలరామకృష్ణులు గోపాల సమేతంగా మధురలో ప్రవేశించారు. రజకుని చంపి కంసుని వస్త్రాలు ధరించారు. సుదాముడిచ్చిన పుష్ప మాలలు గైకొని అతన్ని అనుగ్రహించారు. కుబ్జ యిచ్చిన గంధాన్ని తీసు కొని కృష్ణుడామె వంకరలు పోగొట్టి సౌందర్యవతిగా చేశాడు.

రామకృష్ణులు కంసుని ధనుశ్శాల ప్రవేశించారు కృష్ణుడా ధనుస్సు నెక్కుపెట్టి విరిచాడు. వారిమీదికి వచ్చిన కావలివాళ్లను ఇద్దరూ కలిసి చంపారు. మావటివాని ప్రేరణతో మిదికి వచ్చిన కువలయాశ్వపీడమనే ఏనుగును కృష్ణుడు వధించాడు.

తరువాత బలరామకృష్ణులు మల్లయుద్ధరంగ ప్రవేశం చేశారు. కృష్ణుడు చాణూరుణ్ణి, బలరాముడు ముష్టికుణ్ణి మల్లయుద్ధంలో మట్టు బెట్టారు. రామకృష్ణుల్ని వెలుపలికి గెంటించుమని కంసుడు మంత్రుల నాజ్ఞాపించాడు. కృష్ణుడు కంసునిమీదికి విజృంభించాడు. కంసుడు ఖడ్గ హస్తుడై కదనానికి సిద్ధమయ్యాడు కృష్ణుడతన్ని వధించాడు. కంసుని మరణంతో అతని సహోదరులు రామకృష్ణుల మీదికిరాగా బలరాముడు వాళ్లనందర్నీ హతమార్చాడు.

దేవకీ వసుదేవులను బంధ విముక్తుల్ని చేసి రామకృష్ణులు ఉగ్రసేనునికి పట్టాభిషేకం చేశారు. వసుదేవుడు రామకృష్ణులకు ఉపనయనం చెయ్యించాడు. వారు సాంధీపని దగ్గర సమస్త విద్యల నభ్యసించారు. ప్రభాస తీర్థంలో స్నానంచేస్తూ మరణించిన తనకుమారుణ్ణి గురుదక్షిణగా ఇవ్వవలసిందని సాందీపుడు కోరాడు. రామకృష్ణులు సాగరాన్ని సమీపించి గురుపుత్రుని తెమ్మని కోరారు. ఆ బాలుణ్ణి పంచజనుడు మింగాడని సముద్రుడు సమాధాన మిచ్చాడు. కృష్ణుడు పంచజనుణ్ణి వధించి అతని పొట్ట చీల్చి బాలునికి బదులు ఒక శంఖాన్ని గ్రహించాడు. యముని దగ్గరకు వెళ్లి గురు కుమారుని తెచ్చాడు. సాందీపనికాబాలుణ్ణి అప్పగించి అగ్రజునితో మధుర చేరుకున్నాడు.

విదర్భ రాజయిన భీష్మకుని కుమార్తె రుక్మిణి కృష్ణుని వరించింది. ఆమె అన్న రుక్మి శిశుపాలునితో ఆమె వివాహం నిశ్చయించాడు. తన మనోవాంఛ తెలుపుతూ అగ్నిద్యోతనునిద్వారా రుక్మిణి కృష్ణునికి కబురు పంపింది. కృష్ణుడువచ్చి రాజుల్ని జయించి రుక్మిణిని తీసుకవెళ్లి రాక్షస వివాహం చేసుకున్నాడు. మిత్రవింద, కాళింది, నాగ్నజితి, భద్ర, లక్షణ, సత్యభామ, జాంబవతులను కూడా వివాహమాడాడు.

నరకుడనే రాక్షసుడు అదితి కుండలాలు, వరుణ ఛత్రం, మణి పర్వతం అపహరించాడు నరకుణ్ణి వధించుమని దేవేంద్రుడు కృష్ణుణ్ణి కోరాడు. కృష్ణుడు సత్యభామా సమేతుడయి ప్రాగ్జ్యోతిషపురం సమీపించాడు మురాసురుని, అతని కుమారుల్ని మట్టుబెట్టాడు. యుద్ధానికి వచ్చిన నరకుని తలను చక్రంతో ఖండించాడు. నరకుడు చెరబట్టిన పదారువేల రాచకన్యలను విడిపించాడు. అదితికికుండలాల్ని సమర్పించాడు సత్యభామ కోరికమీద పారిజాత వృక్షాన్ని పెకలించి గరుడునిమీద ఉంచుకొని ద్వారకకు బయలుదేరాడు. దేవేంద్రాదులతన్ని అడ్డగించారు, కృష్ణుడు వారినోడించి ద్వారక చేరుకుని పదారువేల రాచకన్యలను పరిణయ మాడాడు

బాణుని కుమార్తె ఉష. ఈమె చెలికత్తె చిత్రరేఖ తెచ్చిన అనిరుద్ధుని బాణుడు నాగపాశబద్ధుని చేశాడు. నారదునివల్ల ఆవార్త తెలిసికొన్న కృష్ణుడు బలభద్రప్రద్యుమ్న సమేతుడయి బాణునితో యుద్ధం

చేశాడు. బాసటగా వచ్చిన శివపరివారంతోబాటు బాణుణ్ణి ఓడించాడు నాలుగు భుజాలు తప్ప తక్కిన అతని భుజాలన్నిటినీ ఖండించాడు. బాణుడు ఉషానిరుద్ధులను కృష్ణుని కప్పగించాడు.

పుండ్ర దేశాధీశుడయిన పౌండ్రకుడు వాసుదేవుడనే పేరుపెట్టుకొని పలువిషయాల్లో కృష్ణుని అనుకరించాడు. తానే అసలు వాసుదేవుడనీ, కృష్ణుడు నకిలీ వాసుదేవుడనీ ప్రచారం చేసుకున్నాడు. కృష్ణుడు లేని సమయంలో పౌండ్రకుడు ద్వారకను ముట్టడించాడు. కృష్ణుడు వచ్చి పౌండ్రకుని హతమార్చాడు.

మగధ సామ్రాజ్య మహీవల్లభుడు జరాసంధుడు. అతడు భైరవ పూజ నెపంతో రాజులందర్నీ రప్పించి బంధించాడు. వాళ్లంతా కృష్ణుని దగ్గరకు ఒక బ్రాహ్మణ రాయబారిని పంపారు. కృష్ణుడు ధర్మరాజుచేత రాజసూయాగం చెయ్యించడానికి ముందుగా అశ్వమేధయాగం చెయ్యించాలని తలపెట్టాడు. భీమార్జునుల వెంటబెట్టుకొని గిరివ్రజపురం చేరుకున్నాడు. మల్లయుద్ధంలో భీమునిచేత జరాసంధుని చంపించాడు. రాజులందర్నీ విడిపించాడు.

రాజసూయ యాగం ముగింపు సమయంలో సహదేవుని సలహా మేరకు ధర్మరాజు కృష్ణునికి అగ్రపూజ ఇవ్వడానికి సంసిద్ధుడయ్యాడు. శిశుపాలుడు కృష్ణుడందుకనర్హుడని నిందించాడు. కృష్ణుడాగ్రహించి చక్రంతో శిశుపాలుని శిరసు ఖండించాడు. సాళ్వుడుకూడా కృష్ణునిమీద వైరంతో అతన్ని ఎదిరించాడు. కృష్ణుడతన్నికూడా మట్టుబెట్టాడు.

పౌండ్రక శిశుపాల, సాళ్వుల మరణానికి దంతవక్త్రుడు ఉగ్రుడయ్యాడు. దుర్భాషలాడుతూ కృష్ణుని మీదకి వచ్చాడు. కృష్ణుడు దంతవక్త్రుని రొమ్ము పగులగొట్టి హతమార్చాడు. అన్న మరణంతో తన మీదకు వచ్చిన విదూరథుణ్ణి సయితం కృష్ణుడు చక్రంతో కడతేర్చాడు.

పాండవులరణ్య అజ్ఞాతవాసాలు ముగించుకొని ఉపప్లావ్యంలో విడిది చేశారు. కౌరవులకేమీ పట్టినట్టు లేకపోవడంతో ధర్మరాజు ధౌమ్యుణ్ణి ధృతరాష్ట్రుని కడకు రాయబారిగా పంపాడు. ఫలితం శూన్యమైంది. పాండవులకు మరోరాయబారిని పంపక తప్పలేదు. ఆ కార్యభారాన్నంతా

భార్య ప్రసవించిన శిశువు మాయవల్ల ఆకాశం వైపు వెళ్లింది. అర్జునుడు దిక్పాల నగరాలన్నిటిని గాలించి వచ్చాడు. లాభం లేకపోవడంతో అగ్ని ప్రవేశానికొడిగట్టాడు. కృష్ణుడతన్ని వారించి వైకుంఠానికి తీసుకవెళ్లాడు. కృష్ణార్జునులక్కడ మహావిష్ణువును సేవించి మృతశిశువులనుదెచ్చి బ్రాహ్మణునకప్పగించారు.

బ్రహ్మాదిదేవతలు కృష్ణుణ్ణి వైకుంఠానికి రమ్మని ప్రార్థించారు. కృష్ణుడందుకు అంగీకరించాడు. పరస్పర వైరంతో యదువర్గాన్ని సమయింపజేసి వస్తానని వాళ్లను పంపేశాడు. యాదవుల్ని ప్రభాస తీర్థానికి వెళ్లుమన్నాడు. వాళ్లంతా మదిరా పానమత్తులై పరస్పరం కలహించుకొని మరణించారు. బలరాముడు యోగ మార్గంలో వెళ్లి అనంతునిలో ఐక్యమయ్యాడు. కృష్ణుడు ఏకాంత ప్రదేశంలో శయనించి ఉండగా అతని కాలి బొటన వ్రేలిని హరిణి కర్ణంగా భావించి బోయవాడొకడు బాణ ప్రయోగం చేశాడు. నారదాది ఋషులు, బ్రహ్మాదిదేవతలు తనను కొలచిరాగా కృష్ణుడు వైకుంఠం చేరుకున్నాడు.

అవతారాలన్నిటిలోనూ అందరికీ అత్యంత ప్రీతిపాత్రమయిన అవతారం కృష్ణావతారం కృష్ణుడు మాయామానుష విగ్రహుడు. అకన్దనీయ సౌందర్యవంతుడు, చక్కని రాజకీయ చతురుడు దుష్ట శిక్షణ, శిష్టరక్షణలో అకుంఠిత దీక్షగలవాడు. అందువల్ల ఆయన అందరికీ ఆరాధ్యుడయ్యాడు

నాచన సోమన, అన్నమయ్యలుకూడా తక్కిన అవతారాలకన్నా కృష్ణావతారాన్ని ఎక్కువ శ్రద్ధాసక్తులతో కీర్తించి తమకున్న భక్తిప్రపత్తుల్ని చాటుతున్నారు.

సోమన ఉత్తర హరివంశంలో శ్రీకృష్ణుని లీలల్ని పలుచోట్ల కొనియాడాడు. ఋషులచేత కీర్తింపజేశాడు కృష్ణుని బలపరాక్రమాలను విన గోరిన జనమేజయునకు వైశంపాయనుడు కృష్ణావతార వైభవాన్ని

సీ.॥ మడియించె వక్రాఖ్యమాహిష్మతీనాథు
నరకాసురుని ద్రుంచెనాక విభుని
ఘట్టించి పారిజాతము దెచ్చెలోహిత
ప్రాఙ్ముఖ పరుణు సూకాలెచ్చెనూణు

చెట్టలు సైరించి శిశుపాలు నఱకె శో
ణితపురంబున నగ్ని నీలలోహి
తుని గెల్చె బాణునిఁ దోలె వార్ధిఁ గలంచి
పాంచజన్యంబు చేపట్టె రూప
డంచె నాజిఁ జరాసంధుఁ బాండవుల మనిచె
గాండివంబిచ్చె నరునకు ఖాండవమునఁ
దలవిఱిచెఁ గాలయవను మైందద్వివిదుల
నుబ్బడఁచె జాంబవంతుని యుక్కు మడచె"[23]

అని విశదీకరించాడు.

నారసింహ, రామావతారాల తర్వాత అన్నమయ్యను ఎక్కువగా ఆకర్షించింది కృష్ణావతారం. అన్నమయ్య శ్రీకృష్ణలీలల్ని బాల్యాదిగా పెక్కుచోట్ల కొనియాడాడు. శ్రీకృష్ణుని దుష్టశిక్షణ, బాల్య క్రీడావిశేషాలు వస్తువుగా ఆధ్యాత్మిక పరంగానూ, గోపికలతో శ్రీకృష్ణుని క్రీడా విలాసాలు వస్తువుగా శృంగార పరంగానూ అన్నమయ్య పలుసంకీర్తనలు రాశాడు.

"కనియు గానవు నీమహిమ కౌరవ కంసజరాసంధాదులు
మనుజులు దనుజుల జంపిరనగ విని మరినీ శరణము
చొరవలదా
పుక్కిటనే లోకములు చూపితి పూతకి చన్నెలె దాగితివి
పక్కననె బండిదన్ని విరిచితివి బాలులు సేసెటిపనులివియా
అక్కరతో తృణావర్తు నణచితివి ఆబోతుల కీటణచితివి
చిక్కించి యనలముచేత మింగితివి శిశువులు సేసెటి
పనులివియా
తొడిబడ మద్దులు భువిపైగూలగ దొబ్బియ బకాసురు
జంపితివి
బడినె గోవర్ధనగిరి యెత్తితి పడుచులుచేసెటి పనులివియా
అదరి బ్రహ్మమాయకు బ్రతిమాయలు అట్టే గడించి నిలిచితివి
పడికిట చాణూరు నేనుగగొట్టితి పిన్నలు సేసేటి పనులివియా
కాళింగుని మదమణిచి దవ్వుగా కడగడలకు పోజోపితివి
గోలవై యజ్ఞఫలములిచ్చితివి గోవాళ్లు చేసెటి పనులివియా

యీ లీల శ్రీవేంకటాద్రి మీదనే యిందరికిని పొడచూపితివి
వేలు దనంబులనెంచి చూడపసిబిడ్డలు చేసేటి
పనులివియా"[24]

ఎన్నుకొన్న ఇతివృత్తం పరిమితం కావడంవల్ల సోమన మత్స్య, బుద్ధ, కల్క్యవతారాలు మినహా తక్కిన కూర్మ, వరాహ, నరసింహ, వామన,పరశురామ, రామ, కృష్ణావతారాలను సందర్భానుసారంగా కావ్య గతపాత్రల ద్వారా కీర్తింపజేశాడు. అసంఖ్యాక సంకీర్తనలు రచించిన అన్నమయ్య సమయానుకూలంగా దశావతారాలన్నిటినీ స్వయంగా కీర్తించాడు.

**2.1.4. అంతర్యామి :** విష్ణుదేవుని మరోస్థితి అంతర్యామి. విష్ణువు జీవులందరిలోనూ వ్యాపించి వుంటాడని ప్రతీతి. అయితే వెన్నుని అంత ర్యామిత్వాన్ని మహర్షుల మానసాలకే పరిమితం చేశారు వైష్ణవులు. నిరం తరం తనను ధ్యానించే మహర్షుల హృదయాల్లో విష్ణువు నివాసం చేస్తుండే ఈ స్థితినే అంతర్యామిత్వమని చెప్పుకోవచ్చు.

విష్ణువు అంతర్యామిత్వాన్ని సోమన కావ్యగత పాత్రలద్వారా స్ఫురింపజేశాడు. పిశాచ ! వల్లభుడైన ఘంటాకర్ణుడు బదరికాశ్రమంలో శ్రీకృష్ణుని సందర్శించిన సందర్భంలో

తే. "మునులకెల్ల నేదేవుని మూర్తి వెలుగు
హృదయ గేహంబులో దీపమెత్తినట్లు
హరిమురారి నద్దేవు మహానుభావు
మనసులోఁ గంటి భవములు మానునంటి"[25]

అని విష్ణువు మునుల హృదయాల్లో ప్రకాశిస్తుంటాడని చెప్పాడు.

విష్ణుదేవుని అంతర్యామిత్వాన్ని అన్నమయ్య తన కీర్తనల్లో పలు సార్లు ప్రస్తావించాడు.

"యోగీశ్వరుల మదినుండేటి దేవుడు"[26]

**2.1.5. అర్చ :** దారు, లోహ, పాషాణాది విగ్రహరూపంగా అర్చ నీయమై ఆలయాల్లో ఉంటూ తన కటాక్షంతో భక్తుల మనోరథాలు

సిద్ధింపజేస్తూ లోకపాలనం చేసే విష్ణుదేవునిస్థితినే వైష్ణవులు 'అర్చ' అని వ్యవహరిస్తారు. అర్చలో ఉన్న విష్ణుమూర్తిని స్వయంగా దర్శించి సేవించడం సులభతరం కాబట్టి మిగతా స్థితులకన్నా అర్చ భక్త సులభమయిందని ప్రాజ్ఞుల విశ్వాసం.

హరిహరాద్వైత ప్రతిపాదకుడయిన సోమన అర్చా మూర్తులను పేర్కొకపోయినా హరిహరులకు సమానప్రతిపత్తినీ, అభేదాన్ని ప్రతిపాదించాడు. ఉత్తర హరివంశ ద్వితీయాశ్వాసంలో ఋషుల హరిహరారాధనాన్ని సోమన

సీ. "అభ్రంకషంబైనయాలపోతు నితండు
త్రుంచి నాఁడీతండు పెంచినాడు
సాధు సమ్మతముగా సామజంబు నితండు
కాచినాడీతండు ద్రోచినాడు
బర్హిర్ముఖార్థమై పర్వతేశు నితండు
తాల్చినాఁడీతండు వ్రాల్చినాడు
ఫణి పరంపరతోడి పన్నగేంద్రు నితండు
మెట్టినాడీతండు చుట్టినాఁడు

తే. నేడు నాడును నాఁడును నేడు మనకుఁ
జూప జెప్పంగఁ జెప్పంగఁ జూపఁ గలిగె
ననుచుఁ గొనియాడు సంయమిజనుల కొదవె
రజతగిరి మీద హరిహరారాధనంబు"[27]

అని ప్రస్తావించాడు. అర్చా మూర్తులను పేర్కొనే అవకాశం కథా దృష్ట్యా సోమనకు లేకపోవడం గమనార్హం.

అన్నమయ్య అనేక పుణ్యక్షేత్రాలు తిరిగి అక్కడి అర్చామూర్తుల్ని దర్శించి సేవించాడు. ఆయా మూర్తులమీద ఆశువుగా కీర్తనలు రచించి గానం చేశాడు. అహోబిలం, తిరుమల, తిరుపతి, కదిరి, గుత్తి, కంచి, శ్రీరంగం వంటి పలు పుణ్యక్షేత్రాల్లో వివిధ అర్చా మూర్తులుగా వెలసిన వెన్నుడే శేషాద్రిమీద వేంకటేశ్వరుడుగా నెలకొన్నాడనేభావం స్ఫురించేలా రచింపబడిన ఈయన కీర్తన తలమానికం.

"అన్నిచోట్ల బరమాత్మ నీవు
యిన్నిరూపుల భ్రమయింతువుగా

పాలజలధి నుండి బదరీవనాన నుండి
ఆలయమై గయలో బ్రయాగనుండి
భూలోక నిధివై పురుషోత్తమాననుండి
వేలసంఖ్యల రూపై విచ్చేతుగా

వుత్తర మధురలోన యోధ్యలోపలనుండి
గుత్తైన నందవ్రజాననుండి
చిత్తగించి పంచవటి సింహాద్రిలోననుండి
వత్తుగా లోకములు పావనము సేయగను

కైవల్యమున నుండి కమలజ లోకాన
మోవగ శ్రీరంగమున నుండి
యీపల నావలనుండి యీ వేంకటాద్రిపై
నీవే నీవే వచ్చి నెలకొంటిగా"[28]

**చక్రస్తుతి** : వైష్ణవులు విష్ణువునేగాక విష్ణువుకు సంబంధించిన వస్తు వాహనాల్ని, విష్ణుభక్తుల్ని సమానంగానే గౌరవిస్తారు. చక్రాన్ని సుదర్శనాళ్వార్ అనీ గరుడుని గరుడాళ్వార్ అనీ వ్యవహరించే ఆచారం ఇప్పటికీ వైష్ణవుల్లో ఉంది. సోమన అన్నమయ్యలు చేసిన చక్రస్తుతి దీనికి నిదర్శనం.

సోమన చక్రానికి దైవత్వాన్ని ఆపాదించి పౌండ్రకవధ ఘట్టంలోనూ, బాణాసురోపాఖ్యానంలోనూ ప్రస్తుతింపజేశాడు. కృత్యను తరుము కొని వచ్చే చక్రాన్ని దేవతలు కొనియాడారు. బ్రహ్మదేవుడు కూడా

సీ. "దైతేయమదవతీ ధమ్మిల్లములతోడ
విరుల నెత్తావికి వీడుకోలు
దనుజ శుద్ధాంత కాంతా కటాక్షములతోఁ
గలికి కాటుకలకుఁగానివాని
దానవ మానినీస్తనకుంభములతోఁ
బసుపుఁబయ్యెదలకుఁబాయుతెరువు

దైత్యావరోధన దయితాధరములతో
సొబగు వీడెములకుఁ జొక్కి యెదురు

తె. చేసి సురసుందరీ కరోశీరతాల
వృంత చలితాంతకుంతల విలసదింద్ర
కులవధూటీలలాటికా కుంకుమంబుఁ
బదిల పఱుపఁ జక్రంబ నీభరముకాదె"29

మ. "సతతంబున్నుతియింతు జంతుమయ సంసారక్రియాదారకణా
క్షతశౌర్యక్షపితారి పక్షమగుటన్ సంగ్రామభీమభ్రమా
గత గేహంతిక దీర్ఘికాతటలుఠత్కంఠ చ్ఛిదాచ్ఛాదన
క్షతజక్షాళితకేలి తామరస రక్షశ్చక్రముం జక్రమున్"30

అని వినుతించాడు

అన్నమయ్యకూడా విష్ణుచక్రానికి విష్ణువు తరవాతి స్థానాన్నిచ్చి సుదర్శనానుగ్రహం పలుకీర్తనల్లో ప్రార్థించాడు. తన్మహిమను కొనియాడాడు.

"మొక్కెద మిదిగో మూడు మూర్తులను
వొక్క రూపమై వొనరెఁజక్రము॥
చించి హిరణ్యకశిపు పెనురక్తపు
అంచనర్ఘ్య పాద్యమ్ములను
పంచజన ఘన కపాలపుటెముకను
పంచ వాద్యములఁబరగు చక్రము॥
బలుమధుకైటభ ప్రాణవాయువుల
అలరిన నైవేద్యంబులను
యెలమిని శ్రీవేంకటేశు హస్తముల
వెలసి నిలిచినిదె విజయచక్రము॥"31

"నమోనమో దానవ వినాశన చక్రమా
సమర విజయమైన సర్వేశు చక్రమా॥
అష్టపదారు భుజాలనమరిన చక్రమా
పట్టిన ఆయుధముల బలుచక్రమా

నెట్టన మూడుగన్నుల నిలిచిన చక్రమా
అట్టుగా మన్నించవే మెఱయుచు చక్రమా॥
అరయ నారుగోణాల నమరిన చక్రమా
ధారలు వేయిటితోడి తగు చక్రమా
అరకమీదికి వెళ్లే అగ్నిశిఖల చక్రమా
గారవాన నీదాసులఁగావవే చక్రమా॥
రవిచంద్రకోటి తేజరాసియైన చక్రమా
దివిజసేవితమైన దివ్య చక్రమా
తవిలి శ్రీవేంకటేశు దక్షిణకర చక్రమా
యివల నీ దాసులము యేలుకోవే చక్రమా॥"[32]

***2.1.6. సర్వమయత్వం :*** విష్ణువు సర్వ వ్యాపకుడు. సకల పదార్థాలూ, చరాచర వస్తువులూ భగవంతుని అంశాలు. వీటన్నిటిలో భగవంతుడున్నాడని భావింపబడటం వల్ల విష్ణువు 'సర్వమయుడని' చెప్పొకోవచ్చు. విష్ణువు సర్వమయత్వాన్ని శ్రీమదాంధ్ర మహాభాగవతం

మ. "కలడంభోధి కలండు గాలిగలడాకాశంబునంగుంభినిం
గలడగ్నిన్ దిశలన్ బగళ్లనిశలన్ ఖద్యోత చంద్రాత్మలం
గలడోంకారమునంద్రిమూర్తుల ద్రిలింగ వ్యక్తులందంతటం
గలడీశుండు గలండు తండ్రి వెదకంగా నేలయీయాయెడన్"[33]

క. "ఇందుగలడందు లేడని
సందేహమువలదు చక్రి సర్వోపగతుం
డెందెందు వెదకి చూచిన
నందందే గలడు దానవాగ్రణి వింటే"[34]

అని స్పష్టంచేస్తూ ఉంది.

ఉత్తర హరివంశంలో శివుడు శ్రీకృష్ణుని కొనియాడే సందర్భంలో

క. "ఇంద్రియముల గోచరముల
కుంద్రోవలు చేసి భక్తకోటులలో నె
ల్లంద్రిమ్మరు నాత్మవు రవి
చంద్రవిలోచన వివేక చైతన్య నిధీ."[35]

గీ. "బ్రాహ్మణులు మోము రాజులు బహుయుగము
వైశ్యులూరులు తక్కినవారు పదము
లుదయ పథములు సేయ నీయొడలు మెఱయు
నీవు విశ్వేశ్వరుండవు నీలవర్ణ."36

అంటూ విష్ణువు సర్వమయత్వాన్ని ప్రశంసించాడు.

సోమన పద్యాల్ని తలపించేవిధంగా అన్నమయ్యకూడా వైకుంఠుని విశ్వమయత్వాన్ని, విరాట్‌స్వరూపాన్ని కీర్తించాడు.

"విశ్వమెల్ల నీ విరాడ్రూపము
శాశ్వత హరి నీ శరణులము

కన్నుల సూర్యుడు కమలాప్తుడునీ
పన్నిన మోమున బ్రాహ్మణులు
వున్నతి వైశ్యులు వూరువులందును
యెన్నగ శూద్రులు యిదెపాదముల

యింద్రాది దేవత లీశానబ్రహ్మము
నీంద్రులంగముల నెసగిరదే
సాంద్రలోకములు జఠరంబున నవె
రుద్రతేజమదె రోమముల
కాలము గర్మము గైవల్యంబును
ఆలోచను వెలియు నది నీవు
శ్రీలలనాధిప వేంకటేశ్వర
కోలుముందు నిను గొలిచితిమయ్య"37

**2.1.7. *సర్వ నియంతృత్వం :*** విష్ణువు సర్వనియంత. సమస్త లోకాల్లోని ప్రతి కార్యమూ ఆయన సంకల్పానుసారమే జరుగుతుంది. సర్వలోకపాలకుడూ ఆయనే. ఈ అంశాలవల్ల విష్ణువు సర్వనియామకుడన్న భావన వ్యాప్తిలో ఉంది.

నవీన గుణసనాథుడు తన కావ్యంలో విష్ణువు సర్వనియంతృత్వాన్ని శివునిద్వారా కీర్తింపజేశాడు.

గీ. "బ్రహ్మయై రాజసమున నుత్పత్తిఁగూర్చి
విష్ణుఁడై సాత్వికమ్మున వృద్ధిఁగూర్చి
రుద్రుఁడై తామసంబున రూపుమాపి
చూపుదు చరా చరంబుఁగౌస్తుభవిభూష."38

క. "కపదంబున బ్రహ్మయు నీ
శపదంబున నేనుఁ బరఁగి జన్మింపఁగ నీ
కుపగతము కేశవత్వము
ప్రసన్న మఖిల జగదీశ్వరత నీశతయున్."39

అని కృష్ణుని త్రిమూర్తితత్వాన్నీ, అఖిలజగదీశ్వరత్వాన్నీ శివుడు వినుతించాడు.

పదకవితాపితామహుడు కూడా విష్ణుదేవుని సర్వనియంతృత్వాన్ని మనసారా కీర్తించాడు.

"సనాతనా అచ్యుతా సర్వేశ్వరా
అనాది కారణ అనంతా
జనార్దనా అచల సకల లోకేశ్వరా
నిను మరచియున్నాడ నను దెలుపవయా
పురాణ పురుషా పురుషోత్తమా
చరా చరాత్మక జగదీశా
పరాత్పరా హరిబ్రహ్మాండ నాయకా
యిరవు నీవేయట యెఱిగించగదే"40

**2.1.8. కారుణ్యం :** విష్ణువు కరుణా స్వభావుడు. తన కారుణ్య గుణం వల్లనే అందర్నీ ఆపదలనుండి రక్షిస్తుంటాడు. అంబరీష, ప్రహ్లాదులు, బ్రహ్మాది దేవతలు విష్ణువుదయకు పాత్రులై ఆపదలనుండి గట్టెక్కినవాళ్లే. కారుణ్యం నిర్హేతుకం, సహేతుకం అని రెండు విధాలు.

**2.1.8.1. నిర్హేతుక కారుణ్యం :** హేతువు లేకనే కారుణ్యాన్ని కనబరచడం నిర్హేతుక కారుణ్యం. భక్తుడు గానీ అపన్నుడుగానీ కోరకనే అతనిపట్ల భగవంతుడు చూపే అవ్యాజకృప ఇలాంటిదే.

ఉత్తర హరివంశంలో శాంకరజ్వరం శ్రీకృష్ణుని స్తుతించే సందర్భంలో ఆయన నిర్హేతుక కటాక్షాన్ని రేఖామాత్రంగా స్పృశించింది.

మత్తకోకిల, "ఈశ్వరాయ మహాత్మనేదనుజేశ పంకవివస్వతే
శాశ్వతాయ ధరాధృతేఽంబుజ చక్ర శార్ఙ్గ గదాధరా
యాశ్వమేధ ఫలైక సంస్తుతి హరివాఙ్మని రక్షణే
విశ్వరక్షణ హేతవే ప్రభవిష్ణవేస్తు నమోనమస్"41

సంకీర్తనాచార్యుడుకూడా విష్ణుని నిర్హేతుక కారుణ్యాన్ని పలువిధాల కొనియాడాడు.

"నీకు నీ సహజమిది నాకు నా సహజమిది
యేకడా, నీవే నిరుహేతుక బంధుడవు
నేనిన్ను దలచినా నెఱ నిన్ను మఱచినా
పూని నాయంతరాత్మవై పుండకపోవు
పూని నిన్ను బూజించినా బూజించకుండినాను
కానిలే యాశ్రయమీవుగాక మానవు
యిట్టె నేనడిగినా నేమీ నడుగకుండినా
బట్టిగా నీవు రక్షించక మానవు
తొట్టి నిన్ను దగ్గరి నాదూరమున నుండినాను
పుట్టించి నీ గర్భములో పొదలించ కుండవు
భావించి నీకు మొక్కినా బరాకై మానినా
నేపి చూచినా నీవైయిక బాయవు
శ్రీవేంకటేశుడ నీవే చింతాయకుడవు
కావించేటి నా ప్రయోగములేమి బాతి॥"42

**2.1.8.2. సహేతుక కారుణ్యం :** హేతువుతో కూడింది సహేతుక కారుణ్యం. భక్తుడుగాని ఆపన్నుడుగానీ వేడుకొన్నప్పుడు భగవంతుడు తన కటాక్షాన్ని అతనిమీద ప్రసరింపజెయ్యడమే సహేతుక కారుణ్యం లేక సవ్యాజకృప. ఇలాంటి కారుణ్యాన్ని వెన్నుడుపలుసార్లు ప్రదర్శించి ఆర్తులను ఆదుకున్నాడు.

పై అంశాలను దృష్టిలో ఉంచుకొని సోమన శ్రీమన్నారాయణుని సహేతుక కారుణ్యాన్ని పలువిధాల కీర్తింపజేశాడు. వైశంపాయనుడు

జనమే జయునికి శ్రీకృష్ణుని గొప్పదనాన్ని తెలియజేసే సందర్భంలో ఆయన ఆదుకున్న ఆపన్నులను గురించి

"చేసెన్ దౌత్యము యాదవాన్వయము రక్షించెంగురుక్షోణి నా
థా! సాందీపుని పుత్రునిన్ జనకుఁజైతన్యంబు బొందించె"43

అని దిఙ్మాత్రంగా సూచించాడు.

హరి సంకీర్తనాచార్యుడు కూడా విష్ణువు సహేతుక కారుణ్యాన్ని వేనోళ్లా వినుతించాడు. భగవంతుడు ఆర్తులను ఆదుకొని అనుగ్రహించిన సంఘటన లెన్నిటినో ఎలుగెత్తి చాటాడు.

"గరుడని మీద నెక్కి చక్రము చేబట్టి
పరమ పదాననుండి పరతెంచి
మురిపేన కరిగాచి మొసలిదుంచినవాడు
అరుదైన ప్రతాపుడు ఆదినారాయణుడు"44

***2.1.9. రూపం :*** భగవంతుడు సగుణుడనీ నిర్గుణుడనీ, సాకారుడనీ, నిరాకారుడనీ వివాదం ఉంది. ఉత్తరహరివంశంలో కృష్ణుని కీర్తించిన శివుడుకూడా ఆయన నిర్గుణ గుణాత్వాల్ని గురించి ప్రస్తావిస్తూ

"ఆద్య బీజాయ విశ్వకర్త్రే క్షరాయ
నిర్గుణాయ గుణాత్మనే నిర్మలాయ"45

అని వినుతించాడు. వైష్ణవులు మాత్రం విష్ణుని సాకారునిగా భావించడం పరిపాటి. అవసరమయినప్పుడు విష్ణువు ఎన్నో రకాలయిన ఆకారాలను కూడా ధరిస్తుంటాడని వైష్ణవుల విశ్వాసం. చూడముచ్చటగొలిపే విష్ణుని దివ్యమంగళ విగ్రహంపట్ల వైష్ణవులకత్యంత భక్తిప్రపత్తులున్నాయి.

సోమన పలుచోట్ల కృష్ణుని విష్ణుస్వరూపాన్ని కావ్యగత పాత్రల ద్వారా కీర్తింపజేశాడు. హంసడిభకుల రాయబారిగా యాదవనగరానికి వెళ్లే సందర్భంలో జనార్దనుడు మదిలో తలపోసిన కృష్ణరూపం కళ్లకు గట్టినట్టుంది.

సీ. "వెలిదమ్మిలో లేతవెన్నెలో యమృతమో
కన్నులో చిఱునవ్వో కనికరంబొ

గగనమో చుక్కలో గ్రహరాజబింబమో
వక్షంబొ మౌక్తికావలియొ మణియొ
తరగలో ఫేనమో తరణిమండలమొ హ
స్తములో శంఖంబొ సుదర్శనంబొ
తలిరులో కరికరంబులో కుంకుమప్రభో
పదములో యూరులో పచ్చబొట్టొ
ఆ. యనుచుఁగన్నులార నా జగన్నాథునిఁ
గనుగొనంగ నేఁడు గలుగుఁగాన
తలపులోన మున్నుదలఁచిన రూపంబు
పట్టువడుట జన్మఫలముగాదె."46

అన్నమాచార్యుడుకూడా విష్ణుదేవుని సుందరరూపాన్ని పలు కీర్తనలలో పలురకాలుగా వర్ణించాడు.

"జగదాకార చతుర్భుజ గగన నీలమేఘశ్యామ
నిగమపాదయుగ నీరజనాభ
అగణిత లావణ్యావహ
ఘనవేదాంతైగణన వుదార
కనక శంఖ చక్ర కరాంకా
దినమణి శశాంక దివ్యవిలోచన
అనుపమ రవి బింబాధరా"47

## 2.1.10. రక్షణ :

త్రిమూర్తులయిన బ్రహ్మ విష్ణు మహేశ్వరులు సృష్టిస్థితిలయ కారకులు. బ్రహ్మ సృష్టికర్త. విష్ణువు సర్వరక్షకుడు. శివుడు సర్వ వినాశకారకుడు. విష్ణువు సర్వరక్షకుడు కావడంవల్ల తమను కూడా ఎల్లప్పుడూ కాపాడుతుంటాడని వైష్ణవుల అచంచల విశ్వాసం. ఈ అభిప్రాయాన్ని బలపరుస్తూ సోమన అన్నమయ్యలిద్దరూ రచనలుచేశారు.

తపస్సునిమిత్తం బదరికావనానికి వెళ్ళిన శ్రీకృష్ణుణ్ణి అక్కడి ఋషులు

సీ. "ఆకాశగంగ నీయడుగునఁబొడమెనీ
కిట్లర్ఘ్య పాద్యంబులిచ్చుటెంత
నిఖిలంబు రక్షింప నీరజోగుణమూర్తి
వని నీకుఁగుశల సంప్రశ్నమెంత"48

అని సర్వరక్షకునిగా కీర్తించి కొనియాడారు.

వాగ్గేయకారుడైన అన్నమయ్యకూడా శ్రీమన్నారాయణుడే సర్వ రక్షకుడని వినుతించాడు. పంచభూతాల వల్ల ఎలాంటి హానికలుగకుండా రక్షిస్తాడని విశ్వసించాడు.

"ఆదిమూలమే మాకు సంగరక్ష
శ్రీదేవుడే మాకు జీవరక్ష
భూమిదేవిపతియైన పురుషోత్తముడే మాకు
భూమిపై నెడనుండి నా భూమిరక్ష
ఆమని జలధిశాయి అయిన దేవుడే మాకు
సామిప్యమందున్న జలరక్ష
ప్రేమయుచు నగ్నిలో యజ్ఞమూర్తియైన దేవుడె
ఆయములు దాకకుండా నగ్నిరక్ష
వాయుసుతు నేలినట్టి వనజనాభుడే మాకు
వాయువందు గంపకుండా వాయురక్ష
పాదమాకసమునకు బారజాచేవిష్ణువే
గాదిలియై మాకు నాకాశరక్ష
సాధించి శ్రీవేంకటాద్రి సర్వేశ్వరుడే మాకు
పాదరజః మీరినట్టి సర్వరక్ష"49

పర, వ్యూహ, విభవ, అంతర్యామి, అర్చ అనే విష్ణుదేవుని స్థితి పంచకమూ, విభవలో చెప్పబడిన దశావతారాలూ, సర్వవ్యాపకత్వం, సర్వ నియంతృత్వం, కారుణ్యం, రూపం, రక్షణాది లక్షణాలు కలిగిందే విష్ణు తత్త్వమని తెలిసింది. సోమన అన్నమయ్యలు దాదాపు ప్రతిఅంశాన్నీ బల పరుస్తూ రచనలు చేశారు. విష్ణుతత్త్వానికి సంబంధించిన వీళ్ళ రచనల్లో ఇంచుమించు సామ్యాలే ఎక్కువగా కనిపిస్తున్నాయి.

**2.2. ఆధ్యాత్మిక తత్త్వం** : అశాశ్వతమయిన మానవ జీవితం సుఖ దుఃఖ సమ్మిళితం, మనసును, ఇంద్రియాలను లోబరుచుకోలేక పోతు న్నామన్న సంగతి క్రమంగా మానవునికి బోధపడింది. శాశ్వత సుఖాన్ని పొందాలనే ఆరాటం ఎక్కువయింది. ఫలితంగా మానవునిలో ఆధ్యాత్మిక చింతన పొడసూపింది.

ఆధ్యాత్మిక తత్త్వమంటే సర్వోన్నతమూ సర్వాధికారమూ అయిన బ్రహ్మతత్త్వమని చెప్పుకోవచ్చు. బ్రహ్మతత్త్వానికి సంబంధించిన అంశాలేగాక బ్రహ్మ తత్త్వాన్ని గుర్తించడానికీ, బ్రహ్మను చేరుకోవడానికీ ప్రతిపాదింపబడే అంశాలన్నీ ఆధ్యాత్మిక తత్త్వానికి సంబంధించినవె ఈ ఆధ్యాత్మిక రంగానికి ముఖ్యాంగాలుగా భక్తి, జ్ఞాన, వైరాగ్యాలను చెప్పుకోవచ్చు.

**2.2.1. భక్తి :** పారమార్థిక జీవితానికి ప్రథమ సోపానం భక్తి అని చెప్పుకోవచ్చు. భగవదైక్యానికి గల కర్మ, జ్ఞాన, భక్తి మార్గాల్లో భక్తి యోగం ప్రధానమయింది. జీవుడు భగంతునికి దగ్గర కావడానికి తోడ్పడే మహోన్నత సాధనం భక్తి. అందువల్లనే 'మోక్షసాధన సామగ్ర్యాం భక్తిరేవ గరీయసి' అని ప్రసిద్ధి

భక్తి ప్రాధాన్యాన్ని భాగవతంకూడా

మ. "వినుమంభోజ భవుండు మున్ను మదిలో వేదంబు ముమ్మారు నె
మ్మన మందుండ పలపోసి యెంతయు బరామర్శించి మోక్షంబు ద
క్కిన మార్గంబున లేదటంచు హరిభక్తిం జింత. సేసెన్ జనా
ర్దను నాత్మాకృతి నిర్వికారుడగుచున్ దన్మార్గ నిర్దేశతమై"50

అని పేర్కొని ఉండడం గమనార్హం. కర్మ, జ్ఞాన యోగాలకంటె కూడా భక్తి ఎంతో శ్రేష్ఠమయిందని నారదుని అభిప్రాయం. అందువల్ల పరమార్థ సాధకులంతా ప్రాథమికదశలో భక్తినే అవలంబించి కృతకృత్యులయ్యారు.

సేవ చెయ్యడం, భజించడం, అర్పించడం, ప్రేమించడం అని భక్తిశబ్దానికి అర్థం చెప్పుకోవచ్చు. నారదాచార్యులు 'భగవంతుని యందలి పరమప్రేమయే భక్తి' (నారద సూ 2) అనీ, శాండిల్యమహర్షి 'ఈశ్వరుని యందలి నిరతిశయమయిన అనురక్తియే భక్తి' (శాండిల్య సూ.2) అనీ భక్తిని నిర్వచించారు. 'భగవంతుని యెడ నిర్హేతుకము, నిష్కామము, నిరంతరమునైన పరిశుద్ధప్రేమయే భక్తి' అని భాగవత ప్రవచనం

(భాగవతం 3-29-11, 12) 'అవివేకులకు ఇంద్రియార్థములందు ఎట్టి ప్రీతికలదో అట్టి ప్రీతిని భగవంతునియందుంచుకొనుట భక్తియగునని' ప్రహ్లాదుని ఉపదేశం. (విష్ణుపురాణము) 'స్వస్వరూపాను సంధానము లేదా ఆత్మ నిష్ఠయే భక్తి' అని శ్రీశంకరులు అభిప్రాయపడ్డారు. (వివేక చూడామణి గీతాభాష్యము 18-54) 'నిరవధికానంతాన వద్యకల్యాణ గుణ సంపన్నుడను జ్ఞానముతో తనయందుగాని తనవారియందుగాని తుచ్ఛసమస్త వస్తువులందుగాని తనకుండు ప్రీతికంటె అనేకరెట్లు అధికమగు ప్రీతితో వేలకొలది అంతరాయములు వచ్చినను పట్టువదలక, నిరంతరము భగవంతునియెడ తన ప్రేమను ప్రవహింపజేయుటయే భక్తి' అని శ్రీమద్రామానుజులు: 'విస్నేహము జ్ఞానపూర్వకము నిత్యము, అనన్యము అగునో అట్టి స్నేహము భక్తియగునని'[51] శ్రీమధ్వాచార్యులభిప్రాయపడ్డారు. ఈ నిర్వచనాలన్నిటిని దృష్టిలో ఉంచుకొని చూస్తే భగవంతునిపట్ల సామాన్య మానవునికి ఏర్పడే అనిర్వచనీయ నిరుపమ రక్తే భక్తిఅని భావింపవచ్చు.

భక్తిని పలువురు పలురకాలుగా వర్గీకరించారు. సత్త్వరజస్తమో గుణ భేదాల్ని బట్టిగానీ, ఆర్త,జిజ్ఞాస, అర్థార్థి అని మనస్తత్త్వ భేదాల్నిబట్టి గాని భక్తిని మూడువిధాలుగా వర్గీకరించవచ్చునని విజ్ఞుల అభిప్రాయం పడ్డారు. 'శాంతభక్తి ,దాస్యభక్తి, సఖ్యభక్తి, వాత్సల్యభక్తి, మధుర భక్తి'[52] అనే పంచవిధ భక్తుల్ని గురించి విజ్ఞాన సర్వస్వం వివరిస్తుంది. పదకవితా పితామహుడు కూడా పలు భక్తిరకాలను పేర్కొన్నాడు.

"నానా భక్తులివి నరుల మార్గములు
యేనెపాననైనా నాతడియ్యకొను భక్తి ॥పల్లవి॥
హరికిగా వాదించుటది ఉన్మాద భక్తి
పరుల గొలువకుండుటె పతివ్రతాభక్తి
అరసియాత్మగనుటది యే విజ్ఞాన భక్తి
అరమరచి చొక్కుటే ఆనంద భక్తి ॥నానా॥
అతిసాహసాల పూజ అదిదానవ భక్తి
అతని దాసులసేవే అదియే తురీయభక్తి
ఖితి సొకపనిగోరి చేసుటే తామసభక్తి
అతడే గతని వుండుటది వైరాగ్యభక్తి ॥నానా॥

అట్టి స్వతంత్రుడౌటే అది రాజసభక్తి
నెట్టన శరణనుటే నిర్మల భక్తి
గట్టిగా శ్రీవేంకటేశు కైంకర్యమేసేసి
తట్టుముట్టు లేనిదే తగనిజభక్తి."53

భాగవతం నవవిధ భక్తుల్ని గురించి ప్రస్తావించినట్టు తెలుస్తుంది.

"శ్రవణం కీర్తనం విష్ణోస్మరణం పాదసేవనమ్
అర్చనం వందనం దాస్యం సఖ్యమాత్మ నివేదనమ్"54

సోమన అన్నమయ్యలిద్దరూ తమ రచనల్లో భక్తికి ప్రాధాన్యమిచ్చిన వాళ్లే భాగవతం ప్రతిపాదించిన నవవిధ భక్తుల్లో సోమన ఆరిటిని, అన్నమయ్య ఎనిమిదిటిని ప్రస్తావించారు. సోమన ప్రస్తావించిన భక్తుల్లో సఖ్య భక్తి మినహా అన్నిటినీ అన్నమయ్య పేర్కొనడం గమనార్హం. కీర్తనం, స్మరణం, పాదసేవనం, వందనం, ఆత్మనివేదనం అనే అయిదు భక్తి రకాలు సోమన అన్నమయ్యల రచనల్లో సమానంగా చోటుచేసుకున్నాయి

***2.2.1.1. కీర్తనాభక్తి*** : కీర్తనమంటే కొనియాడడం, నుతించడం, భగవత్కీర్తిని ఆయన లీలల్ని, అనంత కల్యాణ గుణాల్ని తనివిదీరా కీర్తించడమే కీర్తనాభక్తి ముఖ్యలక్షణం. కీర్తనాభక్తి ప్రాశస్త్యాన్ని భాగవతం ఇలా పేర్కొంది

"వైకుంఠు బొగడని వక్త్రంబు వక్త్రమే
ఢమ ఢమ ధ్వని తోడి ఢక్కగాక"55

ఉత్తర హరివంశంలో దేవతలయిన శివకేశవులు, మహర్షులు చోటు చేసుకున్నారు. వీరిని కీర్తిస్తూ ఇతరపాత్రల చేత చెప్పించిన పద్యాలు కీర్తనా భక్తికి తావలాలు. కృష్ణుని పట్ల బదరికాశ్రమ ఋషులు, దేవేంద్రుడు వసుంధర, అర్జునుడు, ఘంటాకర్ణుడు, నారదుడు, జనార్దనుడు, శైవజ్వరం; ఋషులపట్ల కృష్ణకైనేయులు తమ కీర్తనాభక్తిని ప్రదర్శించారు. శివునిపట్ల శ్రీకృష్ణుడు, బాణాసురుడు తమ కీర్తనాభక్తిని వెల్లడించారు. హరిహరాద్వైతి అయిన సోమన కూడా శివుని పట్ల తనకు గల కీర్తనా భక్తిని ప్రదర్శించాడు.

క. "అఖిల జగములన్నియుఁ
బుట్టింపం బెంపఁ ద్రుంపఁ బురుషులు మువురై
పుట్టినవేలుపువట నా
పట్టి యొడంబడునె నడిమి పని మానుటకున్"56

అని భూదేవి శ్రీకృష్ణుని త్రిమూర్తితత్త్వాన్ని కీర్తించింది. అలాంటి శ్రీకృష్ణుడు కింది పద్యంలో శివుణ్ణి ఆదిదేవునిగా కీర్తించాడు.

సీ. "కల్హార మకరంద కలిత మందాకినీ
లహరీ పరీత కోలాహలంబు
బాలేందు చంద్రికా పరభాగ శోభాప
రాగసంభావి తారగ్వధంబు
సేనా సమాసప్ర నిష్ఠ సిమంది సి
శాల వృంతోత్తాల తాండవంబు
కాత్యాయని పత్త్ర కర్ణావతంస క
ర్పూర ఖండామోద పూరితంబు

తే. మారుతంబు నాఁమీపటి మలసియాడ
గలుగు నొకొ నాకు నొకనాడు కన్నులార
శివుని జూచు పుణ్యంబను చింతనెఱయ
మొదలి వేలుపు బొడగంటి మ్రొక్కఁగంటి."57

అన్నమయ్యకూడా పయికీర్తనలలో కీర్తనా పద్ధతిని శ్లాఘించి దాని గొప్పదనాన్ని పలువిధాల చాటి చెప్పాడు.

"విందుల కుడుపు విష్ణుకీర్తనము
చుందపు వైకుంఠ సంబళము"58

**2.2.1.2. స్మరణభక్తి :** స్మరణమంటే తలపొయ్యడం. భగవంతుని లీలల్ని భావించి పరవశించడమే స్మరణభక్తి. దీనివల్ల మనసుకు ఏకాగ్రత కుదురుతుంది. తన్మయత్వం కలుగుతుంది. ఇది సమాధిస్థితికి తీసుకొని వెళ్ళడంవల్ల మహోత్కృష్ట మయిందని మహనీయులు చెబుతారు. 'దేవదేవుని చింతించు దినముదినము' అని భాగవతంకూడా స్మరణభక్తి వైశిష్ట్యాన్ని పేర్కొనింది.

కృష్ణునిపట్ల అర్జునుడు, జనార్దనుడు, ప్రదర్శించిన స్మరణభక్తి, శివునిపట్ల శ్రీకృష్ణ, హంసడిభకులు కనబరచిన స్మరణభక్తి సోమన రచనలో కనిపిస్తుంది. హంసడిభకుల రాయబారిగా జనార్దనుడు ద్వారవతికి వెళ్లే సమయంలో అతని మనసు ఆనంద తరంగాల్లో ఓలలాడింది. కృష్ణ దర్శనం తనకు లభించడం అదృష్టమని భావించాడు. కృష్ణుని గురించి పరి పరి విధాల తలపోశాడు, యదూద్వహుని స్మరించి తరించారు.

సీ. "యదు కులాంబుధి చంద్రు నానందమునఁజూచు
రామాదిహిత చకోరములలోన
దనుజారి పారిజాతము జెరి పాడిగొన్న
రాజన్య రాజకీరములలోన
వసుదేవసుత సరోవరములో నోలాడు
సనకాది దివ్యహంసములలోన
గోపాల నవపుష్ప గుచ్ఛంబు మూఁగిన
పరిచారికా ద్విరేఫముల లోన

తే. గలయ దొలుబాము నోములు గలవు గాన
సెలవు లేక జన్మంబులు చెడిరొ నాకు
మీద జన్మంబు గలుగ నిర్మించె నేని
కమలజుని పేర దాపటి కాలబొమ్మ."59

బలి కుమారుడయిన బాణుడు ఏకాగ్రచిత్తుడై శివుని స్మరించాడు.

" ... .... .... .... .... .... .... .... ... .... .... ... .... .... ...
.......................నిశ్చలగతిన్ ముగ్ధేందు చూడామణిన్
ముని సంఘాత శిరోఽభినీత చరణాంభోజాత సంభూత నూ
తన రాగద్యుతి భాసురుం బురహరుం దత్వస్థితిం జూచుచున్"60

భగవంతుని స్మరించవలసిన ఆవశ్యకతను తెలియజేస్తూ అన్నమయ్య నాడా పలు రచనలు గావించాడు. దేవుని స్మరించవలసిందిగా మనసును, లోకులను కోరాడు.

"ఎవ్వరు మనసులోన నిందిరేశు దలచిన
అవ్వలబాయక వుండు నదియే వైకుంఠము

దవ్వులకు నేగవద్దు తపము జపము వద్దు
యివ్వల నిదే కీలు యెరిగినవారికి"[61]

***2.2.1.3. పాదసేవన భక్తి :*** త్రికరణశుద్ధితో భగవత్పాదాలను సేవిస్తూ జీవనయాత్ర సాగించడమే పాదసేవన భక్తి. దీనివల్ల హనుమంతాదులు సాటిలేని సౌఖ్యపదాన్నందుకున్నారు. భాగవతం కూడా పాద సేవనభక్తి ఔన్నత్యాన్ని ఇలా చాటింది.

"తాపత్రయా భీల దావాగ్ను లారునే
విష్ణుసేవామృత వృష్టి లేక"[62]

దుర్వాసుడు హంసడిభకులవల్ల తనకుజరిగిన అవమానాలను కృష్ణునికి నివేదించే సందర్భంలో పాదసేవనభక్తి గొప్పదనాన్ని

శా. "ఏఁగాదే నడతుం జతుర్ముఖునితో నింద్రాది దిక్పాలకుల్
మూగం బాటి భవత్పదాబ్జములకున్ మ్రొక్కంగ లేకున్నచో
నాఁగ న్వచ్చియు నాఁగజాలని ప్రతీహారు న్విడంబించుచున్
దాఁగంబోయి తలారివాని యెదురన్ దాఁగంగ నీకేటకిన్"[63]

అని కీర్తించాడు. ఇట సోమన పాదసేవనభక్తిని ప్రత్యక్షంగా ప్రస్తావించక పోయినా దాని ఔన్నత్యాన్ని దుర్వాసుని ద్వారా స్ఫురింపజేశాడు.

పాదసేవనభక్తిని ప్రస్తావిస్తూ పదకవితా పితామహుడుకూడా పలు కీర్తనలు రాశాడు. సేవాఘనతను పరిపరి విధాలుగా కొనియాడాడు.

"కైవల్యమునకంటే కైంకర్య మెక్కుడు
శ్రీవిభుడ నీవు మాకు జిక్కే మర్మమదివో"[64]

***2.2.1.4. వందనాభక్తి :*** నమస్కారం, ప్రణామం, దణ్ణం వంటివి వందనానికి పర్యాయపదాలుగా వ్యవహారంలో ఉన్నాయి. భగవంతునికి నమస్కరించడమే వందనాభక్తి ప్రధానలక్షణం. మోకరిల్లడం, సాష్టాంగ దండప్రణామాంచెయ్యడం, నతశిరస్కులు కావడం మొదలయినవి వందనాభక్తి పరిధిలోకే వస్తాయి. 'శేషశాయికి మ్రొక్కు శిరము శిరము' అని వందనాభక్తి ప్రాశస్త్యాన్ని భాగవతం కూడా చెప్తుంది.

కృష్ణుని పట్ల బదరికాశ్రమ ఋషులు, ఈశ్వరుడు, దుర్వాసుడు, వందనా భక్తిని ప్రదర్శించినట్టు సోమన పేర్కొన్నాడు.

సీ. "ప్రణుతింతు నోన్నమో భగవతే వాసుదే
వాయ నమో భక్త వత్సలాయ
సూర్యాత్మనే నమస్సోమాత్మనే నమః
ప్రణవాత్మనే నమో బ్రహ్మణే న
మో రుద్రనామ్నే నమో విష్ణవే నమో
మూల ప్రకృతయే నమో వసుంధ
రాది భూత గణాను హరి భావే నమో
మాయా మయాయ నమస్సహస్ర

తే. బాహు నేత్ర శిరఃపాదవస్తయే న
మో వషట్స్వధా స్వాహాత్మ మూర్తయే న
మః స్వభావ శుద్ధాయనమః ప్రహరణ
ధారిణే నమో యనుచు నుదాహరింతు."[65]

అంటూ శివుడు కృష్ణునికి నమస్కరించాడు.

వందనీయుడయిన హరి సంకీర్తనాచార్యుడు కూడా వందనాభక్తిని కొనియాడుతూ అసంఖ్యాకమయిన రచనలు చేసి వందనాభక్తి సత్ఫలితాన్ని తెలియజేసి ప్రోత్సహించాడు. వెన్నునికి నమస్కరించుమని భూలోకవాసులకు హితవు గరిపాడు.

"ముందర నీకును మ్రొక్కిన యపుడే
అందితి దుది పదమగు సుఖము"[66]

"మ్రొక్కరో మీరు మోసపోక మీకు
దిక్కు దిక్కైన ఆదిదేవునికి"[67]

**2.2.1.5. ఆత్మనివేదనాభక్తి :** సమస్త చింతలనపహరించి తనను తాను భగవంతునికి అర్పించుకోవడమే ఆత్మనివేదనాభక్తి. కష్ట సమయాల్లో కుంగిపోక సుఖం ప్రాప్తించినపుడు పొంగిపోక తనను తాను భగవంతునికి సమర్పించుకొని తనను రక్షించే బాధ్యతను ఆయనకప్పగించి

నిశ్చితంగా ఉండడం దీని ముఖ్యలక్షణం. దీన్నే శరణాగతి అని కూడా అంటారు, ఇది మోక్షసాధనలో చరమస్థితి అని చెప్పుకోవచ్చు. మనో పరిపక్వంగల వాళ్లకు మాత్రమే ఇది సాధ్యం.

కృష్ణోపదిష్ట మంత్రలబ్ధుడయిన అర్జునుడు

చ. "అని పరమోపదేశముగ నానతి యిచ్చిన యంత నుండి యు
న్వనజ దళాక్షు భక్తజన వత్సలు వేద శిఖావతంస పా
వన పదపల్లవుం ద్రిదశ వల్లభ సేవితు నాశ్రయింతు నా
మనమున ఘోర దుర్దశలు మట్టిన సంపద మిన్ను ముట్టినన్"68

అని చెప్పడంవల్ల తాను ఎల్లప్పుడూ కృష్ణుని ఆశ్రయించినట్లు తెలుస్తుంది. అర్జునుని సుఖదుఃఖ నిర్లక్ష్యం, శరణాగతితత్త్వం, ఆత్మనివేదన వ్యక్తమవుతున్నాయి.

తొలి తెలుగు వాగ్గేయకారుడుకూడా ఆత్మనివేదనాభక్తి ధ్వనించే విధంగా రచనలు చేశాడు. తన సర్వస్వమూ భగవంతునికే సమర్పణమన్నాడు.

"యెప్పుడే బుద్ధి పుట్టునో యెరుగరాదు.
చెప్పరపు మా బ్రతుకు దేవునికే సెలవు
ఏడనుండి పుట్టితిమో ఇంతకు తొల్లిక
ఏడకుబోయేమో ఇట మీదను
వడని మాయంతరాత్మ విష్ణుడు మా
జాడ జన్మమతనికే సమర్పణము

గత చన్న పితరులక్కడ నెవ్వరో
హితవై యిప్పటి పుత్రులిది యెవ్వరో
ముడి మా జీవనమెల్ల మాధవుడు
అతనికే మా భోగాలన్నియు సమర్పణము

తొడికి స్వర్గాదులు తొల్లియాడవోయీ
నడచే ప్రపంచము నాకేడదో
కడగి శ్రీవేంకటేశు గతియేమాది
అడగు మాపుణ్య పాపాలతని కర్పణము"69

భక్తిని పలువురు పలువిధాల వర్గీకరించినా సోమన ప్రతిపాదించిన భక్తితత్త్వం భాగవత వర్గీకరణకు కొంత దగ్గరగాఉంది. భాగవత నిర్దేశకాలయిన నవవిధ భక్తుల్ని ఈయన సమగ్రంగా కొనియాడలేదు. కథా పరిధికి లోబడే సోమన పై భక్తిరకాల్ని ఆవిష్కరించవలసి వచ్చింది. అందుకే కీర్తనం, స్మరణం, పాదసేవనం, వందనం, సఖ్యం, ఆత్మనివేదనం అనే షడ్విధభక్తుల్ని మాత్రమే స్పృశించాడు. హరిహరులు సమానులనీ ఉభయులూ రూపమాత్ర భిన్నులేనని ధ్వనింపజేశాడు.

"తిక్కనవలె సోమన దృష్టియు హరిహరాద్వైతమందే యున్నప్పటికిని హరివంశరచనలో వైష్ణవాభినివేశమతనికి దగినంత లేకపోలేదు. వైనతేయ ఘంటాకర్ణ,జనార్దనుల ప్రసంగములందును, కృష్ణకృతకైలాస యాత్రా ప్రసంగమునను తదభిమానము గోచరించును.

కైలాస యాత్రా సందర్భమునను, అనిరుద్ధ రక్షణావసరమునను, వైనతేయునిపై నేగు శ్రీమన్నారాయణుని గూర్చిన స్తుతులు భక్తి పూరితములు, అట్లే జనార్దనుడు శ్రీకృష్ణుని సందర్శించి యానందించి పల్కిన పల్కులు భక్త్యావేశపూరితములు, ఇక ఘంటాకర్ణుడు గావించిన స్తుతులు భక్తిరసప్లుతములు. వీనిలో భక్తిభావముద్ధతముగా గోచరించును."70 అన్న డా॥ వేటూరి ఆనందమూర్తి గారి మాటల్ని ఈ సందర్భంలో గుర్తుకు తెచ్చుకోవలసిఉంది.

అన్నమయ్య సఖ్యభక్తినితప్ప తక్కిన భాగవత భక్తులన్నిటినీ ప్రసావించి ఉన్నాడు. భగవంతుని సర్వోన్నతునిగా భావించి భగవత్పాదరేణు సమానుడుగా భావించుకొని వినయాన్ని వ్యక్తపరచాడు. అందువల్ల భగవంతునికి, ఈయనకు మధ్య సమానత ఉన్నట్టు భావించలేకపోవడంవల్ల భగవంతుని పట్ల సఖ్యసంబంధం నెలకొల్పుకోలేకపోయాడు. పై భక్తి రకాల్ని సోమన లక్ష్యప్రాయంగా ప్రస్తావిస్తే అన్నమయ్య లక్ష్య లక్షణ సహితంగా ప్రస్తావించాడు

**2.2.2. జ్ఞానం :** మానవుడు మహోత్కృష్టదశకు చేరుకోవడానికి తోడ్పడే మహత్తర సాధనం జ్ఞానం. మోక్ష విషయమయిన బుద్ధినే జ్ఞానమని చెప్పుకోవచ్చు. భగవత్తత్త్వానికీ ప్రకృతికీ సంబంధించిన అంశా

లను తెలుసుకోవడమే జ్ఞానమని చెప్పబడుతు ఉంది. వేదాంత తాత్త్వికు లనేకులు జ్ఞానసంబంధ రచనలనేకం చేశారు. సోమన అన్నమయ్యలు కూడా ఇలాంటి రచనలు సాగించారు.

విప్రకుమార రక్షణార్థం వెళ్లిన శ్రీకృష్ణుని అర్జునుడు సముద్రపు నీరు గడ్డకట్టడం, కులపర్వతాలు దారివ్వడం లాంటి అద్భుత సంఘటనల్ని గురించి తెలుసుకోవాలని ఆకాంక్షించాడు. అప్పుడు కృష్ణుడుచెప్పిన సమాధానంలో సోమన పంచభూతాత్మకమయిన ప్రపంచం కృష్ణుడేనన్న భావాన్ని

సీ. "అపుడు తేజోమయంబైన రూపంబు మ
 త్ప్రకృతి యందుఁజరాచరంబు దోచు
మడుగు నప్పురుషుండు మద్దర్శన కుతూహ
 లముగ నవ్విప్రబాలకుల క్రమింగె
వారు కారణముగా వత్తునేనని యంథ
 తమసంబు నేన భేదకుండ నేన
యచలంబులేన రంధ్రాపాది నేన సా
 గరమేన సంస్తంభకారి నేన

తే. పంచ భూతాత్మకంబు ప్రపంచ మిందు
 గలిగినది లేనియది లేదు కలదనంగ
 నున్నయదియె సర్వంబును నుచిత గమ్య
 మిది రహస్యంబు తెలిపితి నెఱుగుపార్థ."71

అని స్ఫురింపజేశాడు

అన్నమయ్య కూడా మాయ, పంచభూతాలు, పంచేంద్రియాలు, పంచప్రాణాలస్థితిని, స్వభావాన్ని చక్కగా వ్యక్తీకరించాడు.

"హరి దగ్గరనే వున్నాడంతాత బారనీదు
కురుచలోనే మగుడు గోవిందు మాయ
 చెనకి పంచేంద్రియపు చెఱుపులైదింటికి
 మనస్సనెడి దొకటి మహాప్రవాహము
 దినము బాఱుచునుండు దిగువకు వెళ్లలేదు
 తనలోనే తాని గురు దైవమాయ

తూలని పంచభూతాల తోటలైదింటికి
కాలమనియెడి దెక్క కాలువ వారుచునుండు
నేలాదడియదు నీమా దివియదు
తోలుతిత్తికే కొలది దొరకొన్నమాయ

ముట్టి పంచప్రాణముల మొలకలైదింటికి
పుట్టుగునియేటి యేరు పొదలి పారుచునుండు
చెట్టు చెట్టుకే కొలది శ్రీవేంకటేశ్వరుడు
నట్ట నడుమ నున్నాడు నావనీదుమాయ."[72]

**2.2.3. వైరాగ్యం** . మోక్షసాధన సామాగ్రిలో వైరాగ్యం ప్రధానంగా పరిగణింపబడుతూ ఉంది. ప్రాపంచిక విషయాలను, వాటిద్వారా లభ్యమయ్యే సుఖ సంతోషాలను మానసికంగా పరిత్యజించి మనస్సును భగవదున్ముఖంగా చేసుకోవడమే వైరాగ్యమని చెప్పవచ్చు వైరాగ్య వైశిష్ట్యాన్ని

"భోగే రోగభయం, కులేచ్యుతిభయం, విత్తే నృపాలాద్భయమ్
మానే దైన్యభయం, బలేరిపుభయం, రూపే జరాయాభయమ్
శాస్త్ర వాద భయం, గుణే ఖల భయం, కాయే కృతాన్తాద్భయమ్
సర్వవస్తు భయాన్వితం భువినృణాం, వైరాగ్యమేవాభయమ్"[73]

అని భర్తృహరికూడా కొనియాడినట్లు తెలుస్తూ ఉంది.

నవీన గుణ సనాథుడు కావ్యగత పాత్రలద్వారా వైరాగ్య గొప్పదనాన్ని ప్రస్తావింపజేశాడు. దుర్వాసాది మునులను సత్కరించిన శ్రీకృష్ణుడు దుర్వాసునితో

ఉ. "ఆసలఁద్రుంపివెట్టి హృదయంబను కాఁగున యోగవాసనా
భ్యాసపు నీరు గాఁచుటకు నాగమపావకముందగిల్చి యా
యాస విహీనమత్కుఁగా గణైహిక శయ్యకుఁదజ్జలంబుపైఁ
బోసిన నీశరీరమది పొందియుఁబొందనియట్ల యూఅదున్"[74]

చ. "మఱకువఁగత్తరించి మదమానములం జుఱపుచ్చి మెచ్చుఁజాఁ
గఱగొని క్రోధకామముల గండడఁగించి పరోపకారమున్

జటఁబడఁ ద్రేచి వాచవుల చట్టులువాపి తొలంగి చిత్తముం
జటపడి యున్ననీకు నొక చక్కటి నెక్కటి వేఁడఁగల్గెనే"[75]

అని విరాగులయిన మునుల మానసిక స్థితినిగురించి కొనియాడాడు. కృష్ణుడంతటి మహానుభావుడు. ఋషుల వైరాగ్యాన్ని ప్రస్తావించడం గమనార్హం.

వాగ్గేయకారుడయిన అన్నమయ్య సయితం వైరాగ్య మహాత్మ్యాన్ని కీర్తిస్తూ సంకీర్తనలు రాసినట్టు తెలుస్తుంది.

"బహుదానఫలము పడయుటకంటే
యిహమున వైరాగ్య మెక్కుడు"[76]

డా॥ వేటూరి ఆనందమూర్తిగారు "కైలాసమున ద్వాదశ వర్ష తపస్సు గావించిన శ్రీకృష్ణునకు సాక్షాత్కరించి పుత్రునొసగి శివుడు కొనియాడిన విధము విపులమై, సరసమై యున్నది. ఇందు భూతోత్పత్తి క్రమము, విష్ణునామ నిర్వచనము మున్నగు నాధ్యాత్మిక విషయములు వివరింపబడినవి."[77] అని సోమన ఆధ్యాత్మికతత్త్వాన్ని ప్రశంసించడం గమనార్హం.

సోమన అన్నమయ్యలు పర, వ్యూహ, విభవ, అంతర్యామి, సర్వమయత్వం, సర్వ నియంతృత్వం: కారుణ్యం రూపం, రక్షణల్ని సమానంగా ప్రతిపాదించారు. అన్నమయ్య వివిధ అర్చామూర్తుల్నికూడా కీర్తించాడు. కీర్తన, స్మరణ, పాదసేవన, వందన, ఆత్మనివేదన భక్తుల్ని ఇద్దరూ ప్రస్తావించారు. జ్ఞాన వైరాగ్యాలకు సంబంధించికూడా ఇద్దరూ రచనలు చేసినట్టు తెలుస్తుంది.

# సూచికలు

1. ఉత్తర హరివంశము 2-68
2. ఉత్తర హరివంశము 2-69
3. అధ్యాత్మ సంకీర్తనలు-అన్నమాచార్య విరచితము, సంపుటము. 7, కీర్తన 159 (పరిష్కర్త. రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ)
4. అధ్యాత్మ సంకీర్తనలు-అన్నమాచార్య విరచితము, సంపుటము. 8, కీర్తన 281 (పరిష్కర్తలు, రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ. ఉదయగిరి శ్రీనివాసాచార్యులు.)
5. అధ్యాత్మ సంకీర్తనలు-అన్నమాచార్య విరచితము, సంపుటము 9. కీర్తన. 123 (పరిష్కర్త. రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ)
6. ఉత్తర హరివంశము 1-119
7. అధ్యాత్మ సంకీర్తనలు-అన్నమాచార్య విరచితము, సంపుటము. 1. కీర్తన. 80 (పరిష్కర్త. గౌరిపెద్ది రామసుబ్బశర్మ)
8. అధ్యాత్మ సంకీర్తనలు-అన్నమాచార్యవిరచితము, సంపుటము. 2, కీర్తన 503. (పరిష్కర్త గౌరిపెద్ది రామసుబ్బశర్మ)
9. అధ్యాత్మ సంకీర్తనలు-అన్నమాచార్య విరచితము, సంపుటము. 2, కీర్తన. 47
10. అధ్యాత్మ సంకీర్తనలు-అన్నమాచార్య విరచితము. సంపుటము. 9. కీర్తన 81
11. ఉత్తర హరివంశము 2-219
12. ఉత్తర హరివంశము 1-181
13. అధ్యాత్మ సంకీర్తనలు-అన్నమాచార్య విరచితము, సంపుటము 8, కీర్తన 184
14. ఉత్తర హరివంశము 6-117
15. అధ్యాత్మ సంకీర్తనలు-అన్నమాచార్య విరచితము, సంపుటము 10. కీర్తన 285 (పరిష్కర్త రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ)
16. ఉత్తర హరివంశము 2-210
17. ఉత్తర హరివంశము 6-115
18 అధ్యాత్మ సంకీర్తనలు-అన్నమాచార్యవిరచితము, సంపుటము 1, కీర్తన. 80

19. ఉత్తర హరివంశము 4-122
20. అధ్యాత్మ సంకీర్తనలు-అన్నమాచార్య విరచితము, సంపుటము 9. కీర్తన. 81
21. ఉత్తర హరివంశము 6-118
22. అధ్యాత్మ సంకీర్తనలు-అన్నమాచార్య విరచితము, సంపుటము 11. ఒకటవభాగం కీర్తన 182 (పరిష్కర్త రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ)
23. ఉత్తర హరివంశము 2-64
24. అధ్యాత్మ సంకీర్తనలు-అన్నమాచార్య విరచితము, సంపుటము 8, కీర్తన. 277
25. ఉత్తర హరివంశము 2-144
26. అధ్యాత్మ సంకీర్తనలు-అన్నమాచార్య విరచితము, సంపుటము 8. కీర్తన 281
27. ఉత్తర హరివంశము 2-180
28. అధ్యాత్మ సంకీర్తనలు-అన్నమానార్య విరచితము, సంపుటము. 1. కీర్తన 278
29. ఉత్తర హరివంశము 3-147
30. ఉత్తర హరివంశము 3-149
31. అధ్యాత్మ సంకీర్తనలు-అన్నమాచార్య విరచితము. సంపుటము 7. కీర్తన. 282.
32. అధ్యాత్మ సంకీర్తనలు-అన్నమాచార్య విరచితము, సంపుటము 8, కీర్తన. 282.
33. శ్రీమదాంధ్ర మహాభాగవతము-సప్తమస్కంధము, పద్యం. 274
34. శ్రీమదాంధ్ర మహాభాగవతము-సప్తమస్కంధము. పద్యం 275
35. ఉత్తర హరివంశము 2-204
36. ఉత్తర హరివంశము 2-205
37. అధ్యాత్మ సంకీర్తనలు-అన్నమాచార్య విరచితము, సంపుటము 9. కీర్తన. 241
38. ఉత్తర హరివంశము 2-203
39. ఉత్తర హరివంశము 2-209

40. అధ్యాత్మ సంకీర్తనలు-అన్నమాచార్య విరచితము, సంపుటము 2, కీర్తన, 326.
41. ఉత్తర హరివంశము 6-116
42. అధ్యాత్మ సంకీర్తనలు-అన్నమాచార్య విరచితము, సంపుటము 9. కీర్తన 98
43. ఉత్తర హరివంశము 2-65
44. అధ్యాత్మ సంకీర్తనలు-అన్నమాచార్య విరచితము సంపుటము 9, కీర్తన 234
45 ఉత్తర హరివంశము 2-219
46. ఉత్తర హరివంశము 4-138
47. అధ్యాత్మ సంకీర్తనలు-అన్నమాచార్య విరచితము, సంపుటము 2. కీర్తన 377
48. ఉత్తర హరివంశము 2-115
49. అధ్యాత్మ సంకీర్తనలు-అన్నమాచార్య విరచితము, సంపుటము 10. కీర్తన 49
50. శ్రీమదాంధ్ర మహాభాగవతము-ద్వితీయస్కంధము, పద్యం 33
51. విజ్ఞాన సర్వస్వము. సంపుటము 7, పుట. 580.
52. విజ్ఞాన సర్వస్వము, సంపుటము 7, పుట. 580,
53. అధ్యాత్మ సంకీర్తనలు-అన్నమాచార్య విరచితము, సంపుటము 2, కీర్తన 469.
54, శ్రీమద్భాగవతము-సప్తమస్కంధము, అధ్యాయం 5. శ్లోకం 23.
55. శ్రీమదాంధ్ర మహాభాగవతము-సప్తమస్కంధము, పద్యం 170.
56. ఉత్తర హరివంశము 1-185
57. ఉత్తరహరివంశము 2-173
58 అధ్యాత్మ సంకీర్తనలు-అన్నమాచార్య విరచితము. సంపుటము 9, కీర్తన 275.
59. ఉత్తర హరివంశము 4-137
60. ఉత్తర హరివంశము 5-7
61. అధ్యాత్మ సంకీర్తనలు-అన్నమాచార్య విరచితము. సంపుటము 9 కీర్తన 239

62. శ్రీమదాంధ్ర మహాభాగవతము-సప్తమస్కంధము, పద్యం 171

63 ఉత్తర హరివంశము 4-92

64. అధ్యాత్మ సంకీర్తనలు-అన్నమాచార్య విరచితము, సంపుటము 2 కీర్తన 483

65 ఉత్తర హరివంశము 2 218.

66. ఆధ్యాత్మ సంకీర్తనలు-అన్నమాచార్య విరచితము. సంపుటము 9, కీర్తన 114

67. అధ్యాత్మ సంకీర్తనలు—అన్నమాచార్య విరచితము, సంపుటము 11, రెండవభాగము కీర్తన 62 (పరిష్కర్త రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ)

68. ఉత్తర హరివంశము 2-60

69. ఆధ్యాత్మ సంకీర్తనలు-అన్నమాచార్య విరచితము, సంపుటము 11, మొదటిభాగము, కీర్తన, 88

70. వైష్ణవాంధ్ర వాఙ్మయము- పుట 97

71. ఉత్తర హరివంశము 2-58

72. అధ్యాత్మ సంకీర్తనలు—అన్నమాచార్య విరచితము, సంపుటము 9 కీర్తన 14

73. భర్తృహరి సుభాషితము-వైరాగ్యశతకము. పద్యం 31.

74. ఉత్తర హరివంశము 4-86

75 ఉత్తర హరివంశము 4-87

76. అధ్యాత్మ సంకీర్తనలు-అన్నమాచార్య విరచితము, సంపుటము. 10 కీర్తన 231

77, వైష్ణవాంధ్ర వాఙ్మయము పుట 100

# 3. సోమన అన్నమయ్యల భాషాదృక్పథం

3.0 భాష రచనకు పట్టుగొమ్మ. కొందరు రచయితలు సంస్కృత పద భూయిష్టంగా రచనచేస్తే మరికొందరు తేట తేట తెలుగు మాటలతో తమ రచనలకు పరిపూర్ణతను చేకూరుస్తారు. పండిత జన రంజకంగా పలువురు రచనలుసాగిస్తే పామర జన వ్యవహారానికి చేరువగా కొందరు రచిస్తారు. కొందరు నగర మర్యాదల్ని వర్ణించడానికి ఆసక్తి చూపితే ఇంకొందరు జానపద జీవితాన్ని కళ్ళకుగట్టినట్లు చిత్రిస్తారు. ఇలాంటి వాళ్ళలో మొదటి వర్గానికి చెందినవాడు సోమన. రెండోకోవకు చెందిన వాడు అన్నమయ్య. వీళ్లిద్దరూ జన సామాన్యంలోని సామెతలకు, జాతీయాలకు అక్షరరూపం కల్పించారు.

***3.1. సామెతలు :*** పదాలకుండే అర్థంకన్నా భిన్నమయిన విలక్షణార్థాన్ని తెలియజేసేదే సామెత. ఇది సందర్భానుసారంగా ప్రయోగించడానికి యోగ్యమయినమాటల కూర్పును కలిగిఉంటుంది. సామెత ఒక భాష మాట్లాడేవాళ్ల సాంఘిక జీవితమర్యాదల్ని తెలియజేస్తుంది. ఇలాంటి సామెతలు సోమన, అన్నమయ్యల రచనల్లో కోకొల్లలు, మచ్చుకుకొన్ని.

సోమన :

1. కుమ్మరావమున రాగిముంత తేఱంగ గలవె (3-48)
2. గఱవగ వచ్చునే బలిమి గాడిద కుంబులితోలు గప్పినన్ (4-189)
3. చల్లకువచ్చి ముంతదాచినగతి (4-149)
4. దువ్వుజూచి నక్క యొడలు గాల్చికొన్న వడువున (4-165)
5. బెండులు మునిగి గుండులు దేలెన్ (5-216)
6. మిరియాలుం జొన్నలసరిపోవే (7-75)
7. ముంజేతి కంకణమున కద్దమేటికి (4-100)
8. వరుగుతో దాగవయు నెండవలసినట్లు (4-54)
9. వెలుగు చేన్మేసినఁగాచు వారలెందుగలరె జగతి (5-40)
10. శిరసుండగ మోకాలను సేసలు వెట్టుట (1-96)

అన్నమయ్య :

1. అడవిగాచిన వెన్నెల (6-6)
2. ఎంత తొండమున్నా దోమ యేనుగవునటే (13-191)
3. కంచములోనికూడు కాలదన్నుదురా (5-322)
4 చింతలేని యంబ లొక్క చేరెడే చాలు (11-2-48)
5 తల్లికిలేని ముద్దు దాదికా (8-163)
6. దేవుడిచ్చినా పూజారి వరమీడు (8-220)
7. పాసిన కూడికంటే పస్తైనా మేలు (26-19)
8 పూవులు వేసిన వారి బొగ్గిటవేతురా (26-246)
9. పూవువల్ల తుంగ తలకెక్కినట్లు (9-151)
10. శిరసుండ మోకాల సేసయేటికి (25-427)

**3.2. జాతీయాలు :** ఆయా భాషా వ్యవహర్తలు వారివారి అనుభవాల్ని బట్టి, భాషా మర్యాదల్నిబట్టి ఒక విశిష్టార్థంలో కొన్ని కొన్ని పదాల్ని, పదబంధాల్ని ఉపయోగిస్తారు. వీటినే జాతీయాలు, పలుకుబళ్లు అని వ్యవహరిస్తారు. నవీన గుణసనాథ, పదకవితా పితామహులిద్దరూ పెక్కు జాతీయాలను ప్రయోగించారు. ఉదాహరణకు కొన్ని.

సోమన :

1. కడుపు చల్లని కాంతల (2-75)
2. కొఱవిందల బరికొన్న కొఱడులుగారే (4-106)
3. చెఱువు విడిచి కాలువ బొగడం జనునే (4-186)
4. చెవుల పండువు (2-158)
5. తలయెత రేఁతగాదే (5-215)
6. తవుడుతిని చచ్చువానికి విషము వెట్టువాడు వెట్టిగాడె (4-62)
7. నిప్పు చెదలంటునటె (5-88)
8. పిడుగు చిట్లిన భంగిన్ (3-83)
9. మునులలోపల నాలుక ముల్లు విఱిగె (4-102)
10. తేబరమేకాదె బిడ్డలు లేని బ్రతుకు (2-16)

అన్నమయ్య :

1. ఇనుప గుగ్గిళ్లు నమలు (6-49)
2. ఏనుగు చేతి చెఱకు (25-407)
3. ఓడగట్టిన దూలము (3-178)
4. కొంగు భత్యము (12-205)
5. నీరు కొలది తామర (7-159)
6. పాయఁము పిడికిట బట్టు (5-257)
7. పులు గడిగిన ముత్యము (8-125)
8. పూస గుచ్చినట్టు (18-391)
9. బీరకాయ చిక్కు (9-24)
10. మూసిన ముత్తెము (18-455)

**3.3. విచిత్ర పద ప్రయోగాలు :** సోమన అన్నమయ్యల రచనలో ఎన్నో అపూర్వ పద ప్రయోగాలున్నాయి వీటిలో కొన్ని పదాలు ఇప్పటికీ నిఘంటువు కెక్కలేదు. ఉదాహరణకు సోమన ప్రయోగించిన 'గంధారపు బొమ్మ' (1-60) లాంటివి యితరత్రా కనిపించడంలేదు. దీనికి పలువురు పలువిధాలుగా అర్థం చెప్పారు. దేశ్య నామార్థ కోశంలో దృష్టిబొమ్మ అని ఉంది ఇలాంటివే మరికొన్ని

## సోమన

1. ఉద్గమనీయ వస్త్రము (ధోవతి)
   ఆదినా యుద్గమనీయ వస్త్రమది (1-112)
2. కచవసములు (తోళ్లు)
   కచవసంబుల మోదిన గలగువారు (1-102)
3. కఱకుట్లు (కాల్చి పక్వంచేయడానికి కసిగియందు గుచ్చిన మాంస ఖండం)
   (కొవ్వనఁగఱకుట్టులయ్యెడఁజవుల్గొని పోయిరి (4-71)
4. కొత్తళము (కోటబురుజు)
   కోటసింగారించి కొత్తళంబుల నెల్ల నట్టళ్లు పన్నించి (2-92)
5. జమిలి వేల్పు (హరిహరమూర్తి)
   ..................మునుల రొఱుంకను
   విత్తై చెలువారె జమిలి వేల్పని తెలుపన్ (2 178)
6. తిరిసినకూడు (భిక్షమెత్తిన కూడు)
   తిరిసిన కూడు దెచ్చి నలుదిక్కుల బోడలు తిండి పెట్టగా (4-46)
7. తొలుకారు (వసంత ఋతువు)
   తొలుకారు మెఱుఁగుల తోటలో నాడెడు (2-171)
8. బోగుబడి పెద్దఱికము (పనికి మాలిన పెద్దతనము)
   బీపలకేల బోగుబడి పెద్దఱికంబును బెట్ట బీరమున్ (4-160)
9. మరులు ఱేడు (పిశాచరాజు)
   మాటలేటికి ననచు నమ్మరులు ఱేఁడు (2-141)
10. వసికొయ్య (కొనచెక్కిన కొయ్య)
   .... .... ... .... ... ....పై కొమ్మ లెగయించి
   గుండు దూలము వసికొయ్యఁగూర్చి (2.92)

## అన్నమయ్య ;

1. అల్లిరము(పెండ్లివిందు)అల్లియము, అల్లెము అనేవి రూపాంతరాలు.
   "అన్నిచోట్లా నుండి అల్లిరములారగించ
   వెన్నుఁడపై వేడుకతో విచ్చేసినట్లు" (8-144)

2. అహివెట్టు (కుదువబెట్టు)
"మొదల కర్మములకు మోసపోయి యీ|జతుకు
కుదువ వెట్టితినే గురిగానక
వెదకి కామునికి విషయములకునే
అడివో నావయసెల్ల నాహివెట్టితిని" (10-142)

3. కోడెవయసు (యవ్వనము, పడుచుదనము)
"కోడెవయసు కొమిరతేమల, వాడికకు దేనువసమా" (14-28)

4. గుడికొను (పరివేష్టించు, చుట్టుకొను)
"గుడిగొనె నీ|జతుకు గోవింపరాజా" (7-130)

5. గొంజె గొడుగులు (పేపని గొడుగులు)
"వింజామరులును విసనక|ర్రలును
గొంజె గొడుగులే కొండెల్ల" (2-119)

6. పాలార్చుట (పాలిచ్చుట, చన్నిచ్చుట, ఉగ్గుపెట్టుట.)
"పాలార్చి తొట్టెలలోఁబండబెట్టి యశోద
నీలవర్ణుఁదొంగి చూచె నిద్దురోయని" (10-258)

7. ముంజీతము (పనికి ముందుగా ఇచ్చుజీతము)
"కొలిచినవారి ముంజీతమవు" (9-219)

8. విత్తరాలు (తెలివిగల స్త్రీ)
"యిప్పుడే శ్రీవేంకటేశ యెనసి నిన్ను గుట్టున
విప్పుచు రట్టుసేసునా పిత్తరాలు" (13-454)

9 సంబళము (జీతము)
"తెచ్చిన సంబళమెల్లఁదీరుఁబోలోలోనె" (5-143

10. సెలవు (అర్పణము)
"ధారుణిలోపల బుట్టించితివి
తరువాతి పనులు నీకే సెలవు" (9-103

**3.4. రచనా చమత్కారాలు :** సోమన అన్నమయ్యలు సుందర తెలుగు పదాలకు, జాతీయాలకు అక్షరరూపం కల్పించడమేగాక ఆంధ్ర సాహిత్యంలో అపూర్వమైన అనితర సాధ్యమైన కొత్తపోకడల్ని ప్రవేశపెట్టి తమరచనలకు నవ్యత చేకూర్చారు. సోమన అచ్చతెనుగు పద్యాలు రాసి రచనకు సొంపు కలిగించాడు.

సీ. "తొలుకారు మెఱుఁగుల తోటలో నాడెడు
రాయంచ కొదమతో రాయఁజాలి
యిరుల బండారంపు టింటికిఁబెట్టిన
బొండుమల్లెల కోటఁబోర గెలిచి
బలుమంచుఁగంబాల బలసి రాఁజుట్టిన
క్రొత్త మంజిడి బాగుఁగొఱత చేసి
పాల పెన్నురువు గుబ్బలి మీఁద నెలకొన్న
నిండు వెన్నెల మ్రుగ్గు నిగ్గు చెఱచి
తే. జడలఁగ్రొన్నెల మెడఁ బాఁప సరిగఁ దొడలఁ
బొడలతో లేమ వెలిమిడి పూఁత మించఁ
బొడమి వ్రేఁఱని ముందటఁబొడవు నూపెఁ
బొడువులం దెల్లఁబొడువైన బోటువేల్పు"[1]

అని శివుని వర్ణన అచ్చతెనుగు పదాలతో సాగింది. నరకుని బాధలకు గుఱైన మునులు గంగానదిని చేరిన తీరును వర్ణించే సందర్భంలో సోమన నిరోష్ఠ్య పద్యరచన చేశాడు.

చ. "చని చని కాంచె నంత ఋషిసంహతి సారసకేసరాంతరా
నన సరసాళి సంగఁదట చందన శాఖి చలత్తరంగఁ గాం
చన సరసీ జలార్ద్ర యుతి సంచిత సైకతలింగ గంగ నం
జనగిరి గాఢగంధ గజ సంగత శృంగ రథాంగ నత్తఱిన్"[2]

శబ్దాలంకారాలకు, శబ్ద చమత్కృతులకు ఎక్కువప్రాధాన్యమిచ్చిన వాడు నాచనసోమన. ఈయన అలంకారాలన్నీ అప్రయత్న సిద్ధాలయి

సమయ సందర్భాలతో అతుకుతూ లోకోత్తరంగా ఉంటాయి. ఉదాహరణకు ఇందుధరోపాఖ్యానంలో జలక్రీడ సలుపుతున్న పార్వతిని

క. కరసరసిరుహంబున నొక
సరసిరుహం బమర వదన సరసీరుహమున్
బరిమళవశమున మోపుచు
ధరణీధర తనయ దొంతి తామరఁ జూపెన్"3

అని వర్ణించిన పై పద్యంలో శబ్దార్థాలంకారాలు రెండూ స్వాభావత్వంతో గూడిఉన్నాయి. అనుప్రాసలు, అంత్యప్రాసలు సోమనకు అందుకొన్నట్టు చేతికి చిక్కుతాయి.

క. "అరిఁగరపమున నేఁ దాల్చిన
నరి గరము నగేంద్ర ధీరుఁడయ్యును బెడఁడే
యరిదిరమై నన్నడుగుట
యరిదిరమై కాభిలాషులగు నృపతులకున్"4

వివిధ దేశాలపేర్లతో సయుతం పద్యరచన చెయ్యడం సోమన నవ్యతకు, రచనాచమత్కారానికీ నిదర్శనం.

సీ "పాంచాల పాండ్య బర్బర కిరాతాభీర
కురు విదేహ విదర్భ కుకుర గౌళ
గాంధార మగధ కొంకణ కళింద పుళింద
సింధు సౌవీరాంధ్ర చేర చోళ
సాముద్ర సాల్వ కోసల కళింగ కుళింగ
వత్స సౌరాష్ట్రాంగ వంగ మత్స్య
సూరసేన సుధేష్ణ సుహ్మ కాశ కరూశ
లాట కర్ణాట మాళవ వరాట

తే కుంత లావంతి ఘూర్జర కుహ్మకత్రి
గర్త బహుధాన యవన టెంకణ దశార్ణ
పుండ్ర బాహ్లిక ద్రవిడ కాంభోజ హూణ
కేకయ వసాతి కాశ్మీర కేరళములు"5

సాహిత్యరసపోషణ సంవిధాన చక్రవర్తి తన కవితాగుణాల్ని కావ్యగత పాత్రలద్వారా నాటకీయపద్ధతిలో పాఠకులకు పరోక్షంగా సూచింపజెయ్యడం కూడా ఒక రచనా చమత్కారమే. ఉదాహరణకు ఊర్వశీ నరక సంవాదంలో ఊర్వశి నరకునితో 'రసభంగము సంగతి లోనమెత్తురే' (1-72) అని చెప్పడం, చిత్రరేఖా నారదుల సంభాషణలో నారదుడు చిత్రరేఖతో 'నా చేసిన సంవిధానంబున నీవు నిశ్చితంబుగా ననిరుద్ధు గొనిపొమ్ము' (5-184) అనడం ఇలాంటివే, ఇక్కడ రసశబ్దానికి 'కావ్యరసమ'నీ, సంవిధాన శబ్దానికి 'రచనా కూర్పు' అనీ సోమన అభిప్రాయం కావచ్చు.

ఇలా వివిధ చమత్కారాది రచనా విశేషాలతో సోమన పౌరాణిక ఫక్కీలో సాగుతున్న తెలుగు సాహిత్యరచనను ప్రబంధోన్ముఖం చేసి నవీనగుణ సనాథుడయ్యాడు.

పద్య సంపదతోమాత్రమే పరిఢవిల్లే ఆంధ్రభారతికి పదసంపదను కూడా సమకూర్చి సౌందర్యాన్ని బహుగుణాధికం చేసిన ప్రతిభాశాలి అన్నమయ్య తొలి తెలుగు వాగ్గేయకారుడుగా ఆంధ్రసాహిత్య చరిత్రలో అద్వితీయస్థానాన్ని అలంకరించాడు. తనకాలంనాటి జానపదులవాడుక భాషకు సాహిత్యగౌరవం కలిగించాడు. ఈయన రచనల్లో శిష్టభాషకు ఎంతటి గౌరవముందో పామరుల భాషకూ అంతే స్థానముంది. ఆబాల గోపాలమూ మాటల్లోనే తనపాటలు పాడుకోవాలనీ, వేంకటేశ్వరతత్త్వాన్ని అనుభవించాలనీ ఇతని ఆశయం అందుకే జానపద బాణీలలో వాడుక భాషలో పలు సంకీర్తనల్ని గానంచేసి జాజరపాటలు మేలుకొలుపులు, తందాన పాటలు, ఏలలు, లాలిపాటలు, జోల పాటలు వంటి వాటినెన్నిటినో తన కీర్తనల్లో ప్రవేశపెట్టాడు.

***జాజర పాటలు :*** 'జాజర' అనేపదం పాదాంతంలో ప్రయుక్తమై, శృంగార, హాస్యరస ప్రధానాలయి వసంతోత్సవ సమయాల్లో శృంగార ప్రియులు పరిమళద్రవ్యాల్ని చల్లేటప్పుడుగానీ, వెన్నెల రాత్రుల్లో స్త్రీలు విఱిమిటుతూ గాని పాడేపాటల్ని జాజరపాటలని చెప్పుకోవచ్చు. ఈజాజర పాటల ప్రసక్తి మొట్టమొదటగా కనిపించేది కూడా నాచన సోమన రచనలోనే. ఈయన రచించిన వసంతవిలాసంలోనిదిగా లాక్షణికు లుదాహరించిన

"వీణాగానము వెన్నెలతేట, రాణమీఱంగా రమణులపాట ప్రాణమైన పిన్నబ్రాహ్మణుపీట, జాణలు మెత్తురు జాజఱపాట."[6] అనేవి శాళ్ళ చౌపదాన్ని వేటూరి ప్రభాకరశాస్త్రిగారు ఉత్తర హరివంశపీఠికలో పేర్కొన్నారు.

సంకీర్తనాచార్యుడుకూడా రెండు రకాలయిన జాజరపాటల్ని రచించాడు. జాజర ప్రసక్తివచ్చినవి మొదటిరకానికీ, జాజర అనేమాట ఆవృత్తమయిన కీర్తనలు రెండోరకానికీ చెందుతాయి.

"సంతలోని జాణవు జాజరలో నాడవు
వింతలేదు నాకు నీకు విన్నపమిదయ్యా"[7]
"చల్లలమ్మే గొల్లెతలు జాజరాడ వోలుదురు
అల్లదె నీమేనుజిడ్డయి వున్నది."[8]
"జగడపుఁజనవుల జాజర
సగినల మంచపు జాజర ॥పల్లవి॥

మొల్లలు దురుముల ముడిచిన బరువున
మొల్లపు నరసపు మురిపెమున
జల్లనఁబుప్పొడి జారఁగ బతిపై
చల్లే రతివలు జాజర ॥జగ॥

భారపుఁగుచముల పైపైఁగడు సిం
గారము నెరపేటి గంధ వొడి
చేరువపతిపై చిందఁగఁబడతులు
సారెకు జల్లేరు జాజర ॥జగ॥
బింకపుఁగూటమి పెనఁగేటి చెమటల
పంకపుఁబూతల పరిమళము
వేంకటపతిపై వెలదులు నించేరు
సంకుమదంబుల జాజర" ॥జగ॥"[9]

**మేలుకొలుపు పాటలు :** ఇవి ప్రాతఃకాలంలో భగవంతుని లీలావిభూతిని కొనియాడుతూ పాడేపాటలు. వీటిని పూజా కార్యక్రమాల్లో

కూడా పాడతారు. పాదాదిలోనో పాదాంతంలోనో 'మేలుకో' అనేమాట ఆవృత్తమవుతుంది. అన్నమయ్య కీర్తనల్లో పలుదేవతల్ని ఉద్దేశించి పాడిన మేలుకొలుపులున్నాయి.

"విన్నపాలు వినవలె వింత వింతలు
పన్నగపు దోమతెర పైకెత్తవేలయ్యా ॥పల్లవి॥

తెల్లవారె జామెక్కె దేవతలు మునులు
అల్లనల్ల నంత నింత నదిగో వారే
చలని తమ్మిరేకుల సారసపుగన్నులు
మెల్లమెల్లనె విచ్చిమేలు కొన వేలయ్యా ॥విన్న॥

గరుడ కిన్నర యక్ష కామినులు గములై
విరహపు గీతముల వింతాలాపాల
పరిపరి విధముల బాడేరు నిన్నదివో
సిరిమొగము దెరచి చిత్తగించ వేలయ్యా ॥విన॥

పొంకపు శేషాదులు తుంబురనారదాదులు
పంక జభవాదులు నీపాదాలుచేరి
అంకెల నున్నారు లేచి అలమేలు మంగను
వేంకటేశుడారెప్పలు విచ్చిచూచి లేవయ్యా ॥విన్న॥"10

***తందాన పాటలు*** : సమూహంలో ఒకడు ఏకతార మీటుతూ పాడుతుంటే తక్కినవాళ్లు చివర అందుకొని 'తందాన' అని గానీ 'తందానాన' అనిగానీ వంతపాడుతూ పాడేపాటలు తందాన పాటలు. అన్నమయ్య సంకీర్తనల్లో ఒకే ఒక తందానపాట కనిపిస్తుంది.

"తందనాన ఆహితందనాన పురె
తందనాన భళా తందనాన ॥పల్లవి॥
బ్రహ్మమొక్కటే పరబ్రహ్మమొక్కటె పర
బ్రహ్మమొకటే పరబ్రహ్మమొకటే ॥తంద॥

కందువగు హీనాధికములిందులేవు
అందరికి శ్రీహరే అంతరాత్మ

ఇందులో జంతు కులమింతా నొకటే
అందరికీ శ్రీహరే అంతరాత్మ ॥పంద॥

నిండార రాజు నిద్రించు నిద్రయు నొకటే
అండనే బంటునిద్ర అదియు నొకటే
మెండైన బ్రాహ్మణుడు మెట్టుభూమి యొకటే
చండాలుడుండేటి సరిభూమి యొకటే ॥తంద॥

అనుగు దేవతలకును అలకామ సుఖమొకటే
ఘనకీట పశువులకు కామసుఖమొకటే
దిన మహోరాత్రములు తెగి ధనాఢ్యున కొకటే
వొనర నిరుపేదకును నొక్కటే అవియు ॥తంద॥

కొరతి శిష్టాన్నములు గొను నాకలొకటే
తిరుగు దుష్టాన్నములు తిను నాక లొకటే
పరగ దుర్గంధములపై వాయు వొకటే
వరుస(బరిమళముపై వాయువొకటే ॥తంద॥

కడగి యేనుగు మీద(గాయు రెండొకటే
పుడమి శునకము మీద బొలయు నెండొకటే
కడు(బుణ్యులను బాప కర్మలను సరిగావ
జడియు శ్రీవేంకటేశ్వరు నామ మొకటే ॥తంద॥"11

**ఏలలు :** ఇవి నిర్దిష్ట ఛందోనిర్మాణంగల పదాలు. యవ్వనానుభవాన్ని సూచించే భావాలున్న పదాల్ని ఏలపాటలంటున్నారు, ఇవి శృంగార పూరితంగా ఉంటాయి. వీటిలో లోకానురాగం, ధార్మికత,' ఔదార్యం ప్రదర్శింప బడతాయి. ఇష్టమొచ్చిన రీతుల్లో పాడుకోవడానికి అనువుగా ఉంటాయి. అన్నమయ్య సంకీర్తనల్లో ఒకే ఒక ఏలపాట కనిపిస్తుంది.

"మేడలెక్కి నిన్ను(జూచి-కూడేననే యాస తోడ
వాడు దేరి వున్నరందురా—వేంకటేశ!
యాడనుంటి విందాకాను రా॥

బొండుమల్లె పానుపుపైనుండి నిన్ను బాడి పాడి
నిండు జాగరము లుంటిరా-వేంకటేశ!
యెండలాయె వెన్నెలలయరా॥

పిక్కటిల్లు చన్నులపై చొక్కపు నీ వుంగవము
గక్కన నేనద్దుకొందురా—వేంకటేశ!
లక్కవలె ముద్రలంటెరా॥

దప్పిగొలచివని నీకుఁగప్పురము పొరమిచ్చి
ముప్పిరి నీ విరహానను-వేంకటేశ!
నిప్పనుచు భ్రమసితిరా॥

నిండఁబూచిన మానిపైగ-టు గోవిల గూయఁగా
నిండిన నీ యెలుగంటాను-వేంకటేశ!
అందకు నిన్ను రమ్మంటిరా॥

వుదయ చందురుఁజూచి అదె నీ పంజని సవి
యెదురుకొనే వచ్చితిరా-వేంకటేశ!
బెదరి మారు మోహైతిరా॥

మిన్నక కేళా కూళిలోవున్న తమ్మివిరులు నీ
కన్నులంటాఁజేరబోగాను-వేంకటేశ!
పన్ని మరునమ్ములాయరా॥

అనిన తుమ్మెదలు నీమేని కొంతిఁబోలునని
పూని చేతఁబట్టి బోగాను-వేంకటేశ!
సునాస్త్రుని వేగులాయరా॥

కందువమై చమరించి గంధవొడి చల్లుకొని
పొందనిన్ను వలచితిరా—వేంకటేశ!
అంది చొక్కు మందులాయరా॥

నిద్దురించి నీవు నాకు వొద్దనుండఁగలగ-టి
చద్దివేడి వలపాయరా-వేంకటేశ!
సద్దులింకా నేమి సేసేవో॥

మల్లెపూవు కొనదాఁకి ఝల్లునను బులకించి
పుల్లము నీ కొప్పించితిరా-వేంకటేశ!
కల్లగాదు మమ్ముఁగావరా॥

జోడుగూడి నీవు నేను నాడుకొన్న మాటలెల్లా
గోడలేని చిత్రరుపులై-వేంకటేశ!
యాడనామతి బాయపురా॥

అద్దము నీడలుచూచి ముద్దుమోవిగంటుండగా
కొద్దిలేని కాఁక తోడను-వేంకటేశ!
పొద్దుపోక తమకింతురా॥

పావురము రెక్కఁజీటి నీ వొద్దికి గట్టియంపి
దేవరకే మొక్కుకొందురా-వేంకటేశ!
నీవిందు రావలెనంటాను॥

బంగారు పీటపైనుండి ముంగిటికి నీవురాగా
తొంగిచూచి నిలుచుండగా-వేంకటేశ!
యెంగిలి మోవేలడిగేవు॥

దంతపుఁబావాలు మెట్టి పంతానసేను రాఁగాను
యింతలో బలిమి బట్టేవు-వేంకటేశ!
అంతనీకుఁబ్రియమైతినా॥

పట్టుచీర కొంగుజారి గుట్టుతో నేనుండగాను
వట్టి నవ్వులేల నవ్వేవు-వేంకటేశ!
దిట్టపు నీయంతవారమా॥

కొప్పువట్టి తేసినీవు చెప్పరాని సేతసేసి
తప్పక నేఁజూచి నంతలో-వేంకటేశ!
చిప్పిలేల చెమరించేవు॥

బొమ్మల జంకించి నిన్ను తమ్మిపూవున వేసితే
కమ్మి యేల తిట్టు దిట్టేవు-వేంకటేశ!
నిమ్మపంట వేతునటరా॥

నెత్త మాడేవంటా రతి-పొత్తుల పందేలు వేసి
వొత్తి నీవే వోడే వేలరా-వేంకటేశ!
కొత్తలైన జాణ వౌదువు॥

చిలుకలు మనలోన కలసిన యట్టివేళ
పలుకు రతి రహస్యాలు-వేంకటేశ!
తలచి నేఁదలవూతురా॥

నీకువలచిన వలపు లాక లొత్తె నా మదిని
వాకుననే జెప్పజాలరా-వేంకటేశ!
లోకమెల్లా నెరిఁగినదే॥

పాయము నీ కొక్కనికే చాయగా మీఁదెత్తితిని
యీయెడ గైవాల కుండను-వేంకటేశ!
మా యింటనే పాయకుండరా॥

ముమ్మాటికి నీబాసలే నమ్మివున్న దాసనేను
కుమ్మరించరా నీ కరుణ-వేంకటేశ!
చిమ్ముఁజీకటెల్ల బాయును॥

వున్నతి శ్రీవేంకటేశ మన్నించి కూడితివిదే
నన్ను నెంత మెచ్చు మెచ్చేవు-వేంకటేశ!
కన్నుల పండువలాయురా॥"12

**లాలిపాటలు :** ప్రతి భాషలోని జానపదగేయాల్లో లాలిపాటలు తప్పక చోటు చేసుకుంటాయి. లాలిపాటల్లో సాహిత్యానికన్నా సంగీతానికి ప్రాధాన్య మెక్కువ. ఈ పాటల్లో బిడ్డను భగవత్స్వరూపునిగా భావిస్తారు. పాటల ఎత్తుగడలోగానీ చరణాంతంలోగానీ 'లాలీ' అనేమాట పునరావృత్త మవుతూ ఉంటుంది అన్నమయ్య కృష్ణునుద్దేశించి రెండు లాలిపాటల్ని రచించాడు. ఉదా॥

"ఉయ్యాలా బాలునూ చెదరు కడు
నొయ్య నొయ్య నొయ్యనుచు ॥పల్లవి॥

బాల యవ్వనలు పసిడివుయ్యాల
బాలునివద్దఁబాడేరు

లాలి లాలి లాలి లాలెమ్మ యెల్ల
లాలి లాలి లాలి లాలనుచు ॥ఉయ్యాలా॥

తమ్మిరేకుఁగనుఁదమ్ముల నవ్వుల
పమ్ముఁజూపులఁ బాడేరు
కొమ్మలు మట్టెల గునుకుల నడపుల
దిమ్మి దిమ్మి దిమ్మనుచు ॥ఉయ్యాలా॥

చల్లుఁజూపుల జవరాండ్లు రే
పల్లె బాలునిఁబాడేరు
బల్లిదు వేంకటపతిఁజేరి యందెలు
ఘల్లు ఘల్లు ఘల్లనుచు ॥ఉయ్యాలా॥"13

**జోలపాటలు :** పిల్లల్ని నిద్రపుచ్చడానికి తల్లులు జోకొడ్తూ పాడే పాటలు జోల పాటలు. పవ్వళింపుసేవలో ఉయ్యాల నూపుతూ పాడేది లాలి అనీ జోకొట్టుతూ పాడేది జోల అనీ చెప్పుకోవచ్చు. అన్నమయ్య సంకీర్తనల్లో కృష్ణ సంబంధమయిన రెండు జోలపాటలు చోటు చేసుకున్నాయి. మచ్చుకు.

"జోజోయని మీరు జోల పాడరో
సాజపు జయంతి నేడే సఫల మిందరికి ॥పల్లవి॥

అదె చంద్రోదయ మాయ హరియవతారమందె
మొదల జాత కర్మములు సేయరో
అదన పుత్రోత్సవమట పుణ్యాహము చేసి
కదిసి యిట్టె నామకరణము జేయరో ॥జోజో॥

కాయము దేవకికిచ్చి గక్కన వాసుదేవుని
కీయరో గంధాక్షతలిటు వీడేలు
కాయకపు గాడిదెకు కవణము వెట్టి మరి
వీయపు చుట్టాలెల్ల విడు వెట్టరో ॥జోజో॥

షోడశోప చారముల జొక్కించి శ్రీవేంకటేశుఁ
బాడరో ధర్మము నిల్పె భారమణచె

వోడించెఁగౌరవదానవులఁగంసాదులఁజంపె
ఆడనే పాండవులఁగాచెనని యర్ఘ్యమియ్యరో ॥జోజో"॥[14]

అన్నమయ్యకు సంస్కృతంలో అపారమయిన పాండిత్యం ఉంది. పైగా ఆదివన్ శఠగోపులదగ్గర వేద వేదాంగాలు క్షుణ్ణంగా నేర్చుకున్నాడు. ఏ వాగ్గేయకారుడూ ఉదాహరించని వేద పురాణేతిహాస కావ్యాల్లోని సంస్కృత వాక్యాలు అన్నమయ్య సంకీర్తనల్లో కనిపిస్తాయి. ఉదా॥

"మమోహం సర్వభూతేషు
అని గీతలలో నున్నదిగాన"[15]

"త్వమేవ శరణంగతి యనుటిది
నమ్మితి శ్రీవేంకటనిలయా"[16]

దీన్నిబట్టి అన్నమయ్యకు పామరభాషలో ఎంతటి పాండిత్యముందో పండిత భాషలోనూ అంతటి ప్రావీణ్యముందని చెప్పవచ్చు.

ఇలా సోమన అన్నమయ్యలు తమకాలంనాటి భాషకు ప్రాధాన్యమిచ్చి రచనలుచేసి సాహిత్యానికి పరిపుష్టిని కలిగించారు. తెలుగు సాహిత్యంలో అదివరకులేని పలుపోకడలను ప్రవేశపెట్టి ప్రక్రియ, భావ, భాషాది విషయాల్లో పలువురి రచయితలకు మార్గదర్శకులయ్యారు.

# సూచికలు

1. ఉత్తర హరివంశము 2-171
2. ఉత్తర హరివంశము 1-106
3. ఉత్తర హరివంశము 5-68
4. ఉత్తర హరివంశము 4-162
5. ఉత్తర హరివంశము 5-142
6. ఉత్తర హరివంశము-పీఠిక పుట 7
7. శృంగార సంకీర్తనలు-అన్నమాచార్య విరచితము, సంపుటము 13. కీర్తన 209, (పరిష్కర్త రాళ్లపల్లి అనంతకృష్ణ శర్మ)
8. శృంగార సంకీర్తనలు-అన్నమాచార్య విరచితము, సంపుటము 20 కీర్తన. 84 (పరిష్కర్తలు. రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ, గౌరి పెద్ది రామసుబ్బశర్మ)
9. శృంగార సంకీర్తనలు-అన్నమాచార్య విరచితము, సంపుటము 12, కీర్తన 274. (పరిష్కర్త. గౌరిపెద్ది రామసుబ్బశర్మ)
10. శృంగార సంకీర్తనలు-అన్నమాచార్య విరచితము, సంపుటము 14, కీర్తన 25. (పరిష్కర్త రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ)
11. అధ్యాత్మ సంకీర్తనలు-అన్నమాచార్య విరచితము, సంపుటము 7, కీర్తన 151. (పరిష్కర్తలు రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ, ఉదయగిరి శ్రీనివాసాచార్యులు )
12. శృంగార సంకీర్తనలు-అన్నమాచార్య విరచితము, సంపుటము 13, కీర్తన 223.
13. శృంగార సంకీర్తనలు-అన్నమాచార్య విరచితము, సంపుటము 12, కీర్తన 246.
14. అధ్యాత్మ సంకీర్తనలు-అన్నమాచార్య విరచితము, సంపుటము 9. కీర్తన 172. (పరిష్కర్త రాళ్లపల్లి అనంతకృష్ణ శర్మ)
15. అధ్యాత్మ సంకీర్తనలు. అన్నమాచార్య విరచితము, సంపుటము 7. కీర్తన. 15.
16. అధ్యాత్మ సంకీర్తనలు-అన్నమాచార్య విరచితము, సంపుటము 7, కీర్తన 147.

# 4. సోమన అన్నమయ్యల రచనల్లో సామాజిక విశేషాలు

4.0. ప్రజా జీవితానికి ప్రతిబింబం సాహిత్యం. సాహిత్యాన్ని ఆధారంగా చేసికొని ఆయా కాలాల్లోని సామాజిక జీవితాన్ని కొంతమేరకు అర్థం చేసుకోవచ్చు. సోమన అన్నమయ్యల రచనల్లో సయితం కొన్ని సామాజిక అంశాలు ప్రతిబింబిస్తున్నాయి.

***4.1. వాస్తు విశేషాలు :*** పాండిత్యానికి గౌరవమేర్పడుతున్న కాలం నాటివాడు నాచనసోమన, పలు విషయాల్ని క్రోడీకరించడమేగాక వాటిని సాంగంగా వర్ణించాడు. తపోనిమిత్తం బదరికాశ్రమానికి వెళ్లేముందు శ్రీకృష్ణుడు యదు సామంతులతో

సీ. "కోట సింగారించి కొత్తళంబుల నెల్ల
  నట్టళ్లు పన్నించి యాళువరికిఁ
బందిళ్లు పెట్టించి పైకొమ్మ లెగయించి
  గుండుదూలము వసికొయ్యఁగూర్చి
యగడిత లీత నీరలవడ ద్రవ్వించి
  వెలిచుట్టి రాములు వెలుగువెట్టి
దంచనంబులు దడ్డడంబులు నెత్తించి
  పలుగాడి తలుపులు బలుపుచేసి"[1]

అని అంతఃపురాన్ని ఏమరుపాటు లేకుండా పరిరక్షిస్తుండ వలసిందని హెచ్చరిస్తాడు. ఆళువరికి (కోటగోడ) పందిళ్లు పెట్టించడం, పైకొమ్మ లెగయించడం గుండుదూలానికి వసికొయ్య(కొనచెక్కినకొయ్య)కూర్చడం, అగడ్తల్ని ఎక్కువ నీరుండేట్లు తవ్వించి చుట్టూ వెలుగు పెట్టడం, దంచనములను (పెద్దఫిరంగులు) దవ్వడముల (చిన్న మిద్దెలు) మీదికి ఎత్తించడం, పలుగాడి తలుపుల్ని (పసులదొడ్డిలోనగు వాని తలుపులు) బలుపు చెయ్యడం వంటి విషయాలవల్ల నాటి అంతఃపుర వాస్తువిధానం కొంత వ్యక్తమవుతుంది.

పౌండ్రకుడు ద్వారకను ముట్టడించినప్పుడు అతని వీరభటులు యదు సైన్యాన్ని తరిమిన తీరును వర్ణించే కింది పద్యంలో కూడా నాటి నగర వాస్తు విశేషాలు వివరంగా బోధపడుతున్నాయి.

సీ. "వంకదారకుఁజేరి వాకిటి దద్దడం
బులుసేర్చి కొమ్మలఁద్రోఁకువైచి
ప్రాకి లోపలఁజొచ్చి పలుగాడిఁదెఱచిన
పంతగార్లకు మున్నుబద్ధపరుల
తోన నిచ్చెనలెక్కి లోని కొత్తళములోఁ
బురణించి చొచ్చిన పోటుమగల
వాడి మెచ్చక యాళువరిమీఁదఁ బాళెల
వారిఁదాకించిన వాసి బిరుదు

తే. లచ్చెరువు నొంద మేడలు సొచ్చియార్చు
దొడ్డకార్లచేఁ బటిపోయెఁదూర్పుదిక్కు
జాలవాటుల నేటుల నంతు మిగిలి
తటిమిరచ్చటిబలముఁగొండబుగడంగి."2

స్వస్తిక సర్వతో భద్రము, నంద్యావర్తము వంటి గృహ విశేషాల్నికూడా సోమన పేర్కొని ఉండడం గమనార్హం.

అన్నమయ్య తన కాలంనాటి వాస్తు సంబంధిత వస్తువుల్ని కవితా వస్తువులుగా గ్రహించి రచనలు చేశాడు. ఉదాహరణకు

"గొల్లడు తెచ్చిన పాలకుండలందు కొనవలె
యిల్లుచొచ్చి అట్టుగ పైనెక్కుకుండవయ్యా."[3]

అని అట్టుగ ప్రస్తావన చేశాడు, అట్టుక, అటుక, అట్టిక, అటిక, అటక, అట్టువ అనేవి ఇప్పుడు అట్టుగ శబ్దానికి రూపాంతరాలుగా ఉన్నాయి. అలాగే

"వాచని చవులు చూచే వంటశాల చోటేదో
ఆచాయనే వుండు నాది మూలము"[4] అన్నాడు

*4.2.* **నమ్మకాలు :** ఉత్తర హరివంశంలో బాణాసురకథలో శకునాలు స్వప్నాల ప్రస్తావన కనిపిస్తుంది. బాణుని నగరమయిన శోణితపురంలో తటస్థించిన దుర్నిమిత్తాలను సోమన ఆరు పద్యాల్లో (5–33-38) వర్ణించాడు.

'గోపుర ప్రదేశముల నెల్లను శోణిత వర్షంబు గురిసె' (5-33)
'మార్తాండబింబము చెలఁగుచు గప్పెను' (5-34)
'రాహువడిఁ బట్టె రవిన్' (5-34)
విడువకెప్పుడు పెనుగాలి వీవఁదొడఁగె' (5-35)
'తోచె పక్షులుదిక్కుల ఘూకనితతు' (5-35)
'అసురకన్యలు పూజింప నపుడు గౌరి, సుస్థిరంబైన దృష్టి ప్రమాణోఁగి కడనె' (5-35)
'స్వాతికలయందు వక్రించి కేతు నూనె' (5-36)
'దివాకర మండలంబు ప్రచ్చికొని చుక్క వడె' (5-36)
'దేవప్రమానుల నెల్లను రక్తధారలుద్భవించె' (5-37)

శోణితపురంలో సంభవించిన పై దుర్నిమిత్తాలు బాణుని మంత్రి అయిన కుంభాండునికి మిక్కిలి వ్యథను కలిగించాయి

భవాని ఉషమానసికస్థితిని గ్రహించి ఆమెకు వాంఛితసిద్ధి అవుతుందని ఆశీర్వదించింది, అది ఎన్నటికి జరుగునని ఉషాకన్య ప్రశ్నించింది. అప్పుడు పార్వతి

గీ. "నవమి వైశాఖ శుక్ల పక్షంబునందు
నాఁటిరేయి సౌధంబుమీద

మదనకేళికిఁగలలోనఁగడియుఁనిన్ను
నెవ్వఁడాతంత మగఁడు నీకిందువదన"5

అని పలికింది. వైశాఖశుక్లపక్షంలో జరిగే కార్యాలు ఫలిస్తాయనీ, ఉషకు రాబోయేస్వప్నం శుభస్వప్నమనీ ఇక్కడ సూచితమయింది. ఇలాగే తనకు వచ్చిన స్వప్నాన్ని గురించి ఉషాకన్య కలలో కుమారుడొకడేమో చేసి నన్' (5-82) అని పరితపించడంలో కూడా స్వప్న ప్రస్తావన కనిపిస్తుంది.

కృష్ణుడు హంసడిభకులమీదికి యుద్ధానికి వెళ్లేటప్పుడు సోమన 'భూసురాశీర్వాదములు మింటుసంటగ' (4-214) అని అనడాన్నంటే బ్రాహ్మణాశీర్వాదాల్ని పేర్కొనడంవల్ల నాడు యుద్ధాది కార్యక్రమాలకు వెళ్లేముందు బ్రాహ్మణాశీర్వాదాల్ని పొందేవాళ్ళని తెలుస్తుంది. ఇలా పొందడానికి శుభం కలుగుతుందన్న నమ్మకమే కారణంకావచ్చు.

మృతశిశు పునరుజ్జీవనంకోసం వచ్చిన విప్రుడు కృష్ణునితో 'లేబ రమకాదె బిడ్డలులేని బ్రతుకు' (2-16) అని చెప్పడంవల్ల బిడ్డలులేని జీవితం వ్యర్థమన్న నమ్మకం ధ్వనిస్తూ ఉంది. నేటికీ ఈ నమ్మకం వ్యాప్తిలో ఉంది. రుక్మిణి శ్రీకృష్ణునితో

గీ "అఖిల లోకైకనాథ! నీయట్టిరూప
విక్రమౌదార్య శౌర్య వివేక నిలయు
నొక కుమారుని దయచేసి యుర్విలోనఁ
గడుపు చల్లని కాంతలఁగలుపునన్ను."6

అంటూ తనకొక కుమారుణ్ని దయచేసి తనను కడుపుచల్లని కాంతలలో కలుపుమని ప్రార్థించింది. పుత్రుడు జన్మిస్తే స్త్రీకి కడుపుచల్లని కాంత లలో స్థానం లభిస్తుందన్న నమ్మకాన్ని ఇట స్ఫురింప జేశాడు సోమన. ఇదే విషయాన్ని శ్రీకృష్ణుడుకూడా 'మానిని వినవే పున్నామ్నోనరకత్రా యతే' (2-82) అని గుర్తుచేస్తాడు.

చిత్రరేఖ తన మాయాబలమున ననిరుద్ధుంబొడివె' (5-187) అనడంవల్ల నాడు మాయావిద్యలపట్ల విశ్వాసమున్నట్టు గ్రహింపవచ్చు. తామసియన విద్య తొలుతఁదను బొందుటయున్' (5-193) అని చెప్ప డం చేత తామసిలాంటి మహత్తర విద్యలమీద సయితం నమ్మకమున్నట్టు వ్యక్తమవుతుంది.

పదకవితా పితామహుడయిన అన్నమయ్య
"నారాయణుడ నీనామము మంత్రించివేసి
పారేసి యీ జంతువుల భ్రమ విడిపించవే"7

అని కీర్తించడంవల్ల భూతాలు సోకినవాళ్లకు మంత్ర తంత్రాలతో నయం చేసే విషయాన్ని ప్రస్తావించినట్లయింది. ఇంకా నిజం నిరూపించుకోవడానికి 'నాలికతో ముక్కంటుకోవడం తప్పక మోముచూచి నవ్వకుండటం, ఉమి మింగక యేడడుగులు మెట్టడం, (3-142) మొదలయిన చేష్టలానాడు చిన్నవాళ్లు చేసేవారు. అలా చెయ్యగలగడం నిజరూపణకే నని వాళ్లవిశ్వాసం. 'చాలి మంత్రసానులచే జలకమాడేని' (10-234) అని అన్నమయ్య వర్ణించడంబట్టి మంత్రసానులే నాడు పురుడుపోసేవాళ్లని తెలుస్తోంది. ఇంద్రజాల విద్యల్ని కనుకట్టు విద్యల్ని కూడా అన్నమయ్య పేర్కొని ఉండటంవల్ల (10-190) ఆనాటిప్రజలకు వీటిమీదబాగా నమ్మకమున్నట్లు తెలుస్తుంది.

**4.3. ఆటపాటలు_వినోదాలు :** హంసడిభకులచే అవమానింపబడిన దుర్వాసుడు యతులతోగూడ కృష్ణ దర్శనార్థం ద్వారక చేరుకొన్నాడు. ఆ సమయంలో కృష్ణుడు సాత్యకి ప్రభృతుల గూడి గోళీలాట ఆడుతుండినట్లు సోమన వర్ణించినాడు. గోళవినోద మోదితుడయిన శ్రీకృష్ణుని వర్ణన రెండు పద్యాల్లో సాగింది.

ఉ. "వాకిటనిల్చి లోన యదుపల్లభుఁడాడుచు నుండె గోళమున్
గైకొని సాత్యకిం గదుపఁగా ఉనుగేల నమర్చి చిమ్ముచున్
లోకులు నుం గుమారులును లోనుగ నుద్దుల కుద్దులై వినో
దైక పరాయణాంతఃసు ననేక విధంబులఁజుట్టి యాడఁగన్"8

చ. "అవసరమైనవచ్చి పరిహారులు పేర్కొని పోవఁజొచ్చి యా
దవకుల పారిజాతము నుదంచిత గోళ వినోద మోదితున్
నవ్వక చారవిందనయనద్యుతి శీతలుఁగాంచి రాయతి
ప్రమఁలు పూర్వజన్మ కృత భాగ్యఫలంబునుఁబోలెనుండగన్."9

హంసడిభకులు యాదవులను ఉపేక్షాకష్టముగా తెమ్మన్న సంగతి జనార్దనునిద్వారా విన్న శ్రీకృష్ణుడు అతనితో

ఉ, "అప్పనమెంత గావలెనహంకరణంబు దొలంగి యిచ్చినం
గప్పము పేర నేఁడు పెఱికారితనంబున మోసపుచ్చఁగా
నుప్పులుచెత్తురే సమరయోగ్య తలంబున వైరి కోటితో
నుప్పనఁబట్టె లాడునెడ నుప్పులుచెత్తురుగాక యాదవుల్"[10]

అని ఉప్పన పట్టెలాడుసమయంలో యాదవులు ఉప్పులు చెత్తారని హెచ్చరిస్తాడు. ఉప్పనపట్టెలాడేటంత సునాయాసంగా హంసడిభకులను పరిమార్చగలనన్న ధ్వని ఇట కృష్ణుని మాటల్లో సూచితమయింది. నగర జీవనాన్ని వర్ణించడంలో ఆసక్తిచూపే సోమన ఇట జానపదులు ఆడుకొనే ఉప్పన పట్టెలాటను కృష్ణునిద్వారా ప్రస్తావింపజెయ్యడం ఆయన గ్రామీణ జీవిత చిత్రణకు కూడా నిదర్శన మనవచ్చు.

స్వప్న వృత్తాంతాన్ని తెలియజేసిన ఉషాకన్యను చెలికత్తె చిత్రరేఖ బుజ్జగించింది. విరహానలంతో బాధపడుతున్న ఉష తనలో 'చెలులు బొమ్మలపెండ్లి చేయుచో లజ్జింతు' (5-115) అని బొమ్మల పెండ్లిని గుర్తు చేసుకొంటుంది. తన కాలంనాటి బాలక్రీడా విశేషమయిన బొమ్మల పెండ్లిని ఇక్కడ స్ఫురణకు దెచ్చాడు సోమన.

పౌండ్రకవధానంతరం దేవేరులతో నెత్తమాడిన శ్రీకృష్ణుని సోమన

సీ. "ఒకవాఁడువాడిన నున్న దాయంబాడు
మనక వాటులు రెండుఁగొని చెలంగి
కానని సూటఁ బాఁగడచిపోయినఁ జెప్పు
నెత్తంబు వడదని నేర్పు వెగడి
యొకదాయమునకును నొంటదాఁకినఁ బోయి
యింకవైచెదనని యినుమడించి
పోయెడిన న్వ్రేయఁ బూసినవారించి
చూచిపోనిమ్మని సూటి చెఱచి

తే. సారెమోపును బొంతలును సదర నిధర
మెఱిగి లాగైనఁ గైకొని యించుకంత

పాసగ కుండిన రుక్మిణి బొంకు బొంక
శౌరిఁ బలుమఱుఁ గెలిచెనా సత్యభామ"[11]

అని పలుమార్లు జూదమాడి సత్యభామను గెలిచిన కృష్ణుని వైనాన్ని వివరించాడు

ప్రాచీన కాలంనుంచీ రాజులకు వేట ఒక ముఖ్య వినోదంగా ఉండేది. బ్రహ్మదత్తుని కుమారులయిన హంసడిభకులు కూడా జనార్దనుని వెంటబెట్టుకొని వేటకు వెళ్లారు. వీరివేటవర్ణన తొమ్మిది గద్యపద్యాల్లో (4–21-29) సాగింది. సోమన వీరు వేటాడిన జంతువులతోబాటు వెలివాఱు, గాలురులు, వలలు ఉరులు ఆరెగోలలు, జోడెంపువలలు, వంటి వీరి వేట సాధనాల్నికూడా పేర్కొన్నాడు.

క "వెలివాఱును గాలురులును
వలలుఁ బెనలు ఉరులు ఉమును వడిఁ దీసిన కు
క్కలు నారెగోలలును మం
డలత్రొవ్వులు వేటకారతంబుఁ బెనుఁ పసన్"[12]

సంకీర్తనాచార్యుడు పల్లెసీమల్లోని బాలక్రీడా విశేషాల్ని, ప్రజా వినోదాల్ని విపులంగా వర్ణించాడు. రేపల్లెలోని బాలకృష్ణుని అల్లరి ఆటల్ని వర్ణిస్తూ బొమ్మపెండ్లి-గురుగుల యాటలను (4–63) పేర్కొన్నాడు. మాడుపూరి చెన్నకేశవస్వామి ఆడిన ఆటలను వివరిస్తూ 'బిల్లదీపులు-రాసక్రీడలు. చెట్టాపట్టాలు, దాగిలి ముచ్చులు, బండి విరిచాటలు (8-179) ప్రస్తావించాడు. ఉద్దగిరి కృష్ణుని బాల క్రీడల్ని వర్ణిస్తూ 'బిల్ల గొట్లాట, పుట్లచెండాట, సముద్ర బిళ్లలాట, సిరిసింగనవత్తి ఉద్దగచ్చన కాయలాట' (8–235) వంటి ఆటల్ని పేర్కొన్నాడు.

ప్రజలకు వినోదాన్ని కలిగించే తోలుబొమ్మలాటను అన్నమయ్య

"ఆటవారి గూడితౌరా
ఆటవారి గూడె అన్నిచోట్ల బొమ్మ
లాటలాడించ నధికుండవైతివి॥
గురుతరమగు పెద్ద కొట్టాము లోపల
తిరమైన పెనుమాయఁ దెరగట్టి
అరయు సుజ్ఞానదీపములు ముట్టించి॥

తోలుబొమ్మల దొరకొని గడియించి
గాలిచేత వాని గదలించి
తూలేటి రసములు తొమ్మిది గడియించి
నాలుగు ముఖముల నలుపునాడించు॰"13

అని వర్ణించాడు. దీనితోబాటు అన్నమయ్య

"అవతరించి కీలుబొమ్మ అచేతనమై యుండినా
ఆవేళ సూత్రధారుడాడించు గదనయ్యా"14

అని కీలుబొమ్మలాట ప్రసక్తినికూడా చేశాడు. ఇంకా 'గాలపు చిలుకలు, వెలితెరలు, మోహన ఘంటలు, మచ్చులు, కట్టువగట్లు' (9-6) వంటి వేట సాధనాల్నికూడా పరిచయం చేశాడు.

***4.4. లలితకళలు*** : చతుష్షష్టి కళల్లో లలితకళలకొక ప్రత్యేక స్థానముంది. కవిత్వం, సంగీతం, చిత్రలేఖనం, నాట్యం, విగ్రహశిల్పం అనేవి లలితకళలుగా చలామణీ అవుతున్నాయి. సోమన తన రచనలో సందర్భానుసారంగా చిత్రలేఖన ప్రస్తావన చేశాడు. స్వప్నవృత్తాంతం తెలియజేసిన ఉషాకన్యను ఊరడిస్తూ చెలికత్తె చిత్రరేఖ తన చిత్రలేఖనా నైపుణ్యాన్ని తెలియజేస్తూ

క. "ఏడుదినంబులలో నీ
రేడు జగంబులును వ్రాసియిత్తుఁబటము నీ
వేడుకకుఁదగిన వానిం
జూడు మతనిదెత్తు నన్నుఁజూడులతాఁగీ"15

అని బుజ్జగించింది. దీన్నిబట్టి ఏడురోజుల్లో సమస్త భూమండలంలోని రాకుమారుల చిత్రపటాల్ని చిత్రించగల నేర్పు చిత్రరేఖకున్నట్టు తెలుస్తుంది. ఇదే విషయాన్ని సోమన ఇంకొకచోట

"ముల్లోకంబుల మూర్తులంబటమునన్ ముద్రించి నేర్పెల్ల రా
జిల్లన్ మెల్లన చిత్రరేఖ చనుదెంచెన్............"16

అని స్పష్టంచేశాడు.

సీ. "వడకు పన్నగరాజు పడగల మీఁద స
ర్వం సహాకాంత పేరణము సూప

నుజ్జునాత లాగెడు నుదయాస్త గిరులతో
నాకాశలక్ష్మి కోలాటమాడఁ
దెరలెత్తి సప్తసాగరములుఁబొరలంగ
వరుణుండు గొండిలి పరిఢవింప
మొకముల చాయ వేఱొక చందముగ నిల్పి
కమల సంభవుడు ప్రేంఖణ మొనర్ప"[17]

అన్న పద్యంలో పేరణము (నాట్యవిశేషం) గొండిలి (కుండలీనృత్యం), ప్రేంఖణము (నృత్యవిశేషం) వంటి నాట్య విశేషాల్ని పేర్కొవడం వల్ల నాట్యకళతో సోమనకు బాగా పరిచయమున్నట్టు తెలుస్తుంది,

వాగ్గేయకారుడు కూడా 'గోడలేని పెనుచిత్రము' (7-1) అని వర్ణించడంవల్ల నాడు పలకలమీదనేగాక గోడలమీదకూడా చిత్రలేఖనం చేసేవారని విదితమవుతుంది,

"ఒకటితరువాత వేరొకటైకాచుకుండు
చక్కదెర నాటకము సంగతి సంసారము"[18]

అన్న కీర్తనవల్ల తెరనాటకాలప్రసక్తి చేసినట్టయింది ఆరోజుల్లో తెర నాటకాలాడడానికి విజయనగరంలో ప్రత్యేకంగా నాటకశాలలున్నట్టు చారిత్రికాధారాలున్నాయి.

సోమన నగరమర్యాదలు సమగ్రంగా తెలిసినవాడైతే అన్నమయ్య జానపద జీవితాన్ని కుణ్ణంగా ఎరిగినవాడు. అందువల్ల సోమన రచనలో ఎక్కువగా నగరజీవనం ప్రతిబింబిస్తుంటె అన్నమయ్య సంకీర్తనలు జానపద జీవిత చిత్రణకు దర్పణాలవుతున్నాయి.

# సూచికలు

1. ఉత్తర హరివంశము 2-92
2. ఉత్తర హరివంశము 3-34
3 శృంగార సంకీర్తనలు-అన్నమాచార్య విరచితము సంపుటము 17, కీర్తన 273 (పరిష్కర్త. ఉదయగిరి శ్రీనివాసాచార్యులు)
4. అధ్యాత్మ సంకీర్తనలు-అన్నమాచార్య విరచితము, సంపుటము 7, కీర్తన 184 (పరిష్కర్తలు. రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ, ఉదయ గిరి శ్రీనివాసాచార్యులు)
5. ఉత్తర హరివంశము 5—76
6. ఉత్తర హరివంశము 2-75
7. అధ్యాత్మ సంకీర్తనలు-అన్నమాచార్యవిరచితము, సంపుటము 9. కీర్తన 205 (పరిష్కర్త. రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ)
8. ఉత్తర హరివంశము 4-80
9. ఉత్తర హరివంశము 4-81
10. ఉత్తర హరివంశము 4-155
11. ఉత్తర హరివంశము 3-128
12. ఉత్తర హరివంశము 4-22
13. అధ్యాత్మ సంకీర్తనలు-అన్నమాచార్య విరచితము, సంపుటము 5, కీర్తన 105.
14. అధ్యాత్మ సంకీర్తనలు-అన్నమాచార్య విరచితము, సంపుటము 7, కీర్తన 273.
15. ఉత్తర హరివంశము 5-113
16. ఉత్తర హరివంశము 5—133
17. ఉత్తర హరివంశము 4-216
18. అధ్యాత్మ సంకీర్తనలు-అన్నమాచార్య విరచితము, సంపుటము 8, కీర్తన 111 (పరిష్కర్తలు. రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ, ఉదయ గిరి శ్రీనివాసాచార్యులు)

# 5. తదనంతర రచయితలపై సోమన అన్నమయ్యల ముద్ర

5.0 సోమన అన్నమయ్యలిద్దరూ తిక్కన ప్రభావానికి లోనయిన వాళ్లే. అల్పవాక్యాలతో అనల్పార్థాన్ని చెప్పడం, పొడిపొడి మాటలను ప్రయోగించడం, నాటకీయ పద్ధతి నవలంబించడం, శబ్దార్థ చిత్రాలను ఆవిష్కరించడం వంటి అంశాల్లో ఈ కవి వాగ్గేయకారులిద్దరూ తిక్కనను అనుసరించారు. ఆంధ్రావళి మోదముంబొరయ రాయడమేగాక ఆంధ్రసంస్కృతికి అద్దంపట్టిన సోమన అన్నమయ్యలు తరువాతి రచయితల్ని కూడా ప్రభావితం చేశారు.

***5. 1. అనంతర కవులమీద సోమన ప్రభావం :*** పలువురాంధ్రకవులు నాచనసోమనాథుని కవితా విశేషాల కలరి అతన్ననుస

న సాధుత్వాన్ని సాహితీలోకానికి చాటి

ఢయిన సోమన పద రామణీయకత

కావ్య వస్తువుకలంకారాన్ని గూర్చే

కవులెందర్నో శిక్షించింది. సోమన సీస

నూతన విధానాలన్నిటినీ శ్రీనాథుడు

చేపట్టి రచించడమేగాక సీసపద్యపు నడకకు పరిణతిని చేకూర్చాడు. కాబట్టి శ్రీనాథుని సీసపద్య రచన మీద సోముని ప్రభావముందని ప్రత్యేకించిచెప్పనవసరంలేదు. ఉదా॥

*సోమన :*

సీ. "వడకు పన్నగరాజు పడగలమీద స
 ర్వంసహాకాంత పేరణము సూప
నుఱ్ఱాత లాగెడు నుదయాస్తగిరులతో
 నాకాశలక్ష్మి కోలాట మాడఁ
దెరలెత్తి సప్త సాగరములుఁ బొరలంగ
 వరుణుండు గొండిలి పరిఢవింప
మొకములచాయ వేఱొక చందముగ నిల్చి
 కమల సంభవుడు ప్రేంఖణ మొనర్ప
తే. మంగలములోని ప్రేలాల మాడ్కిఁజుక్క
లిక్కడక్కడ వడదిక్కు లెనిమిదియును
బగులఁ బాతాళతలము గుబ్బటిలఁజెలఁగె
గౌరి పూరింప నప్పాంచజన్య రవము."[1]

*శ్రీనాథుడు :*

సీ. "పాదాభిహతి సప్తపాతాళములతోడ
 నుర్వీకటహ ముఱ్ఱాత లూఁగ
నిర్భర తరజటా నికురుంబకంబులు
 చెదరి బ్రహ్మాండంబు చెంపఁబెట్ట
బాహార్గళా స్తంభ పరివర్తనంబుం
 దిక్చక్రవాళంబు త్రెవ్విపడగ
వితతి నిశ్శ్వాస మారుత వర్తనంబున
 బృథ్వీధరంబులు పెల్లగిల్ల
తే. డమరు ఘాన్నాదముల సముద్రములు గలగ
నారభటి వృత్తి దాండవం బవధరించెఁ

బ్రాళయవేళ మహాకార భైరవుండు
కాళరాత్రి కుచంబులు గగురు పొడువ."[2]

సహజ కవితాభిరాముడని పేరుమోసిన బమ్మెరపోతనామాత్యుని మీద కూడా సోమనప్రభావం కనిపిస్తుంది ఉదా॥

*సోమన :*

మ, "అరి జూచున్ హరిజూచుఁ జూచుకములందందు మందార కే
సర మాలా మకరంద బిందుసలిల స్యందంబు లందంబులై
తొరుగం బయ్యెద కొంగొకింత తొలగం దోర్దండ శరాసారమున్
దరహాసామృత పూరముంగురియుచుం దన్వంగి కేళీగతిన్"[3]

*పోతన :*

మ. "పరుఁజూచున్ వరుఁజూచు నొంప నలరింపన్ రోష రాగోదయా
విరత భ్రూకుటి మందహాసములతో వీరంబు శృంగారమున్
జరగన్ గన్నులఁగెంపు సొంపుఁబరగన్ బాణాస్త్రసందోహమున్
సరసాలోక సమూహమున్ నెఱపుచున్ చంద్రాస్య హేలాగతిన్"[4]

సంగీత కళా రహస్యనిధి, శ్లేషకవితా చక్రవర్తి అయిన రామరాజ భూషణునిమీద సోమనప్రభావం కనిపిస్తుంది. ఉదా॥

*సోమన :*

సీ. "ఆకాశగంగ నీయడుగునఁ బొడమె నీ
కిల్లిద్ద పాద్యంబు లిచ్చుటెంత
నిఖిలంబు రక్షింప నీ రజోగుణమూర్తి
పని నీకుఁగుశల సంప్రశ్నమెంత
కమలంబు నీ నాభి కన్నది నీకిట్లు
పుష్పాంతరంబుల పూజయెంత
యమృతంబు నీ చేతన మరులు గుడిచిరి
నీకు వన్యాహార నియతి యెంత

తే, యెంచ మా భక్తియెంత! మా యెఱుక యెంత!
మా తపోబలమెంత! మామనికియెంత!

యింత సంతోష మెసఁగ నీవిచట నునికి
గంటి మిది మాకు భాగ్యంబు కలిమిగాదె."[5]

*రామరాజ భూషణుడు :*

సీ. "అతులమైన లవణీశతము లీనెడు మీకు
నాయిచ్చు విమలార్ఘ్యతోయమెంత
ప్రాలేయ నిలయ సంభవముఁగాచిన మీకుఁ
బన్నీట నొనరించు పాద్యమెంత
సరస మందార మంజరుల రంజిలు మీకుఁ
బెనచి పూదండ లర్పించుటెంత
గోరత్న దోహన గురులక్ష్మిగల మీకు
నుపదగా మధుపర్క మొసగుటెంత

తే. యనఘ యెవ్వారలైనఁ గొండంత వారి
కవనిఁ గొండంత పూజ సేయంగఁ గలరె?
భక్తి నేనిచ్చు నీపుష్ప పత్రతోయ
మాత్రములు గైకొనుటె కాక గోత్రతిలక"[6]

వీరేగాక పిల్లలమర్రి పినవీరభద్రుడు, కొఱవి గోపరాజు, చేమకూర వేంకటకవి, గౌరన, అల్లసాని పెద్దన, తెనాలిరామకృష్ణుడు వంటి కవిశ్రేష్ఠు లెందరో సోమన రచనలోని అమూల్యాంశాలను స్వీకరించి తమ రచనలకు ఇతోధికశోభ చేకూర్చారు.

## 5.2. అనంతర వాగ్గేయకారులమీద అన్నమయ్య ప్రభావం :

అన్నమయ్య సంకీర్తనలు అశేషప్రజాదరణ పొందాయనడం వాస్తవం. ఇందుకు కారణం భావం, భాష, ప్రక్రియ. పదంలో శబ్దార్థాల తీర్పుతో బాటు గానం ప్రధానం. పద్యాల్లో గానధర్మం ఛందస్సులో లయాపరంగా ఉన్నా అది కేవలం నామమాత్రావశిష్టమే. పాటలో రాగ తాళాలు రాజ్యం చేస్తాయి, అన్నమయ్య సంకీర్తనలు విలక్షణమయిన సంగీతప్రక్రియకు సంబంధించినవి. పల్లవి, చరణాలతో రాగ తాళాల సౌహార్దంతో పరిపూర్ణంగా సాగుతాయి.

అన్నమయ్య తెలుగురచనలుచేసి పామరుల్ని సంస్కృతరచనలు చేసి పండితుల్ని తనవైపు మళ్లించుకొని అందర్నీ భక్తిసామ్రాజ్యంలో భాగస్వాములు చేశాడు. అన్నమయ్య తరువాతి వాగ్గేయకారులయిన క్షేత్రయ్య, త్యాగయ్య, రామదాసులు కూడా ఈ మార్గాన్నే అనుసరించి అన్నమయ్యవల్ల స్ఫూర్తిని పొందినట్లు తెలుస్తుంది భాషలోనే భావంలోనే అన్నమయ్య ముద్ర ఈ ముగ్గురి వాగ్గేయకారులమీద కనిపిస్తుంది.
ఉదా॥

**అన్నమయ్య :**

"కాల విశేషమో లోకముగతియో సన్మార్గంబుల
కీలు వదిలె సౌజన్యము కిందయి పోయినది
ఇందెక్కడి సంసారం బెదెసఁజూచిన ధర్మము
కందయినది విజ్ఞానము కడకుఁదొలగినది
గొందులు దరిఁబడె శాంతము కొంచెంబాయె వివేకము
మందుకు వెదకినఁగానము మంచి తనంపుఁబనులు
కొఱమాలెను నిజమంతయు కొండలకెగెచు సత్యము
మఱుగై పోయెను వినుకులు, మతి మాలెను తెలివి."7

అని అన్నమయ్య లోకావేదన వ్యక్తం చేశాడు.

**త్యాగయ్య :**

"ఏది నీ బాహు బల పరాక్రమ మెన్నాళ్ల కెన్నాళ్లు
ఆదిదేవ నిజదాసులకుఁగన నాస యుండగా కరివరదా
కరమున మెరసే శర చాపము అకలిగొనలేదా
మురఖర శోణిత పానము బహుదినములుగా లేదా వాదా
సరస భూసురుల బాధలువిని రోసము రాలేదా
మొరలిడగా యోగ నిద్దురనిలిపి మోముఁ జూపరాదా వాదా
వరుసతప్పు బుద్ధులు నీచులకు వచ్చినవి తెలియదా
వెరపులేక తిరిగేరు చాలనుచు వేగమె శ్రీత్యాగరాజనన్నుత"8

అంటూ లోకంలో జరుగుతున్న అన్యాయాన్ని సహించలేకపోయాడు త్యాగయ్య.

అన్నమయ్య :

"ఏలరాఁడమ్మా-యింతిరో వాఁ
డేలరాఁడమ్మా నన్నేలినవాఁడు
పచ్చని పలుఁగుల బండిమీద నుండు
పచ్చవింటి పిన్నబాలుని తండ్రి
పచ్చని చాయలఁబాయని బంగారు
పచ్చడము గట్టి బాగైనవాఁడు॥"[9]

అని అన్నమయ్య నృత్యాభినయానికి అనుకూలమయిన పదలాలిత్యంతో కూడిన రచన చేశాడు.

క్షేత్రయ్య :

"ఏమో రాఁడమ్మా యిందుండిపోయి జామాయెనమ్మా
భామరో అదివరాహుఁడే సతిని గూడెనో॥
ఎన్నడైన నన్నెడబాసి యీలాగునా
సన్నుతాంగిరో నామాట జవదాటని విభుడు
మన్ననతో నిపుడే మగువల దగిలెనో॥"[10]

అంటూ క్షేత్రయ్య అన్నమయ్య సంకీర్తనకు సాదృశ్యంగా రచన చేశాడు.

అన్నమయ్య :

"అదివో అల్లదివో శ్రీహరివాసము
పదివేలశేషుల పడగలమయము॥
అదె వేంకటాచల మఖిలోన్నతము
అదివో బ్రహ్మాదులకపురూపము
అదివో నిత్య నివాస మఖిల మునులకు
నదె చూడుఁడదె మ్రొక్కుఁడానందమయము॥
చెంగటనల్లదివో శేషాచలము
నింగినున్న దేవతల నిజవాసము
ముంగిట నల్లదివో మూలనున్నధనము
బంగారు శిఖరాల బహుబ్రహ్మమయము॥"[11]

అని అన్నమయ్య పరమ పవిత్రమయిన శేషాచలాన్ని కీర్తించాడు.

రామదాసు :

"ఇదిగో భద్రాద్రి గౌతమి అదిగో చూడండి
ముదముతో సీతాముదిత లక్ష్మణులు కలిసి కొలువగా రఘుపతి
యుండెడి ॥ఇదిగో॥

చారుస్వర్ణ ప్రాకార గోపుర
ద్వారములతో సుందరమైయుండెడి ॥ఇదిగో॥

అనుపమానమై యతి సుందరమై
దనరు చక్రము ధగ ధగ మెరసెడి ॥ఇదిగో॥

కలియుగమందున నిలవైకుంఠము
నలరుచున్నది నయముగ మ్రొక్కుడి ॥ఇదిగో॥

పొన్నల పొగడల పూపొదరిండ్లను
చెన్ను మీరగను శృంగారంబగు ॥ఇదిగో॥

శ్రీకరముగ రామదాసుని
ప్రాకటముగ బ్రోచే ప్రభువాసము ॥ఇదిగో॥"[12]

అంటూ రామదాసు రామభద్రగిరిని చూసి గోపుర ప్రాకారమంటపాలను వర్ణిస్తూ కీర్తించాడు.

తెలుగు సంగీత సాహిత్య రంగంలో యుగకర్త అనిపించుకోదగ్గ అన్నమయ్య సంకీర్తనలు ఇలా ఎందరి వాగ్గేయకారులకో మార్గదర్శకాలయ్యాయి. తన రచనల్ని అనుకరించే వారినుద్దేశించి అన్నమయ్య

"వెఱ్ఱులాల మీకు వేడుక కలిగితేను
అఱ్ఱువంచి తడుకల్లంగ రాదా

ముడిచివేసిన పువ్వు ముడువ యోగ్యము గాదు
కుడిచివేసిన పుల్లె కుడువంగా గాదు

బడి నొకరు చెప్పినట్రతి చెప్పబోతేను
అడరి శ్రీహరికది అరుహము గాదు

వుమిసిన తమ్మలో నొక కొంత క్రమము
సమకూర్చి చవిగొని చప్పరించనేల

అమరగ ఛాయాపహారము సేసుక
తమమాట గూర్చి శైవమునగడా "13

అని ఉక్రోషంతో నిందిస్తాడు. అయినా ఇతని వేదాంతభేరవీ, తాత్త్విక చింతన సారంగపాణి పదాలు, బ్రహ్మంగారి కాలజ్ఞాన తత్త్వాలు వంటి వాటినికూడా ప్రభావితం చేశాయనడం అతిశయోక్తి కాదు.

సోమన అన్నమయ్యలు భిన్నప్రక్రియల్ని చేపట్టినవాళ్ళు. సోమన తిక్కనమార్గాన్ని అవలంబిస్తే అన్నమయ్య ఆళ్వారుల రచనల్ని అపోశనం పట్టాడు, సోమన హరిహరాద్వైతికాగా అన్నమయ్య విశిష్టాద్వైతి. ప్రబంధపు పోకడల్ని ప్రవేశపెట్టినవాడు సోమనకాగా పదసంపదను సమకూర్చిపెట్టినవాడు అన్నమయ్య. అందువల్ల ఆంధ్రసాహిత్య వినీలాకాశంలో ఈ కవి వాగ్గేయకారులిద్దరూ ధ్రువతారలయ్యారు.



# సూచికలు

1. ఉత్తర హరివంశము 4-216
2. కాశీఖండము 5-130
3. ఉత్తర హరివంశము 1-162
4. శ్రీమహాభాగవతము-దశమస్కంధము-ఉత్తరభాగం, పద్యం 178.
5. ఉత్తర హరివంశము 2-115
6. వసుచరిత్ర 2-122
7. అధ్యాత్మ సంకీర్తనలు-అన్నమాచార్యవిరచితము, సంపుటము 1, కీర్తన 63. (పరిష్కర్త. గౌరిపెద్ది రామసుబ్బశర్మ)
8. త్యాగరాజకీర్తనలు. సంపుటము1, కీర్తన 330
9. శృంగార సంకీర్తనలు-అన్నమాచార్య విరచితము సంపుటము 12, కీర్తన 184 (పరిష్కర్త. గౌరిపెద్ది రామసుబ్బశర్మ)
10. క్షేత్రయ్య పదాలు, పదం 132
11. అధ్యాత్మ సంకీర్తనలు-అన్నమాచార్య విరచితము, సంపుటము 5 కీర్తన 23. (పరిష్కర్త. వేటూరి ప్రభాకరశాస్త్రి)
12 రామదాసు కీర్తనలు, కీర్తన. 19
13. అధ్యాత్మ సంకీర్తనలు-అన్నమా విరచితము, సంపుటము 7, కీర్తన 260. (పరిష్కర్తలు. రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ. ఉదయగిరి శ్రీనివాసాచార్యులు)

# అవలోకన

సోమన అన్నమయ్యలిద్దరూ భిన్నకాలాలకు సంబంధించిన వాళ్లే యినా ఒకేప్రాంతానికి (జిల్లాకు) చెందినవాళ్లు. బహుగ్రంథకర్త లేగాక గ్రంథనష్ట జాతకులు కూడా, సోమన నవీనగుణ సనాథుడు కాగా అన్న మయ్య పదకవితా పితామహుడు. సోమన సాహిత్యరసపోషణ సం విధానచక్రవర్తి కాగా అన్నమయ్య తొలి తెలుగు వాగ్గేయకారుడయ్యాడు.

సోమన హరిహరాద్వైతి. అన్నమయ్య విశిష్టాద్వైతి. ఇద్దరూ భగవ ద్భక్తులు విష్ణుపారమ్య ప్రవక్తలు. సోమన శివకేశవా భేదాన్ని ప్రతిపా దింపజేస్తే అన్నమయ్య వేంకటేశ్వరతత్త్వాన్ని కీర్తించి తరించాడు. విష్ణు దేవుని పరత్వాది స్థితి పంచకాన్ని దాదాపు ఇద్దరూ సమానంగా కొనియా డినవాళ్లే. విభవలో కూర్మ, వరాహ, నారసింహ, వామన, పరశురామ, రామకృష్ణావతారాలను ఇద్దరూ సమానంగా కీర్తించారు. మత్స్య, బుద్ధ, కల్క్యవతారాలను అన్నమయ్య కీర్తించినా సోమనమాత్రం ప్రస్తావించ లేదు.

విష్ణువు సర్వమయత్వం, సర్వనియంతృత్వం, కారుణ్యం, రూపం, రక్షణవంటి అంశాలు ఇద్దరి రచనల్లోనూ చోటుచేసుకున్నాయి. ఇద్దరూ పలుచోట్ల సమయోచితంగా చక్రస్తుతి చేసి ఉండడం గమనార్హం. భాగ వతం ప్రతిపాదించిన నవవిధ భక్తుల్లో కీర్తనం, స్మరణం, పాదసేవనం, వందనం, సఖ్యం, ఆత్మనివేదనం అనే షడ్విధ భక్తుల్ని సోమన స్పృశిం చాడు. అన్నమయ్య సఖ్యభక్తినితప్ప తక్కిన భక్తిభేధాల్ని ప్రస్తావిం చాడు, కీర్తనం, స్మరణం, పాదసేవనం, వందనం, ఆత్మనివేదనం అనే అయిదు భక్తి విభేదాలకు సోమన అన్నమయ్యలిద్దరూ సమాన ప్రతి పత్తిని కల్పించారు. జ్ఞాన వైరాగ్యాలకు సంబంధించి కూడా ఇద్దరూ రచనలు చేశారు,

సోమన అన్నమయ్యలు జనవ్యవహారంలోని పెక్కు సామెతల్ని జాతీయాల్ని ప్రయోగించి తమరచనకు పుష్టిని చేకూర్చినవాళ్లు. నిఘం టువు కెక్కని పదాలెన్నిటినో సోమనప్రయోగిస్తే వ్యవహారంలోలేని విచిత్ర పదాలెన్నిటికో అన్నమయ్య తన సంకీర్తనల్లో తావు కల్పించాడు. అచ్చ తెనుగు పద్యాలు, నిరోష్ఠ్యపద్యాలు సోమనలో కనిపిస్తాయి.

ఈయన శబ్దాలంకారాలకు, శబ్ద చమత్కృతులకు ఎక్కువ ప్రాధాన్యమిచ్చి తెలుగు సాహిత్యంలో ప్రబంధపు పోకడలెన్నిటినో ప్రవేశపెట్టాడు. అన్నమయ్య ఆంధ్రభారతికి పదసంపదను సమకూర్చిపెట్టడమేగాక జానపద బాణీలలో పామరజన రంజకంగా సంకీర్తనా గానంచేశాడు, మేలుకొలుపులు, తందానపాటలు, ఏలలు, లాలిపాటలు, జోలపాటలు వంటి వాటి కెన్నిటికో అన్నమయ్య స్థానం కల్పించాడు. జాజరపాటల్ని సోమన ప్రస్తావిస్తే అన్నమయ్య జాజరపాటలనేకం రాశాడు.

తమ కాలంనాటి వాస్తువిశేషాల్ని, నమ్మకాల్ని, ఆటపాటల్ని, లలిత కళల్ని సోమన అన్నమయ్యలిద్దరూ ప్రతిబింబింపజేశారు, తమ రచనా ప్రభావంతో అనంతర రచయితలమీద చెరగనిముద్ర వేశారు. తమ ప్రతిభతో సామాన్యుడి భాషను సాహిత్యస్థాయికి తీసుకవచ్చి భిన్నత్వంలో ఏకత్వమనే మాటకు జీవం పోశారు.

# ఉపయుక్త రచనలు


అనంతకృష్ణశర్మ, రాళ్లపల్లి. — ఆధ్యాత్మ సంకీర్తనలు-అన్నమాచార్య
(పరిష్కర్త) విరచితము, సంపుటము 9. తి.తి. దేవస్థాన ప్రచురణ, తిరుపతి 1952.

అనంతకృష్ణశర్మ, రాళ్లపల్లి — అధ్యాత్మ సంకీర్తనలు-అన్నమాచార్య
(పరిష్కర్త) విరచితము, సంపుటము 10 తి.తి. దేవస్థాన ప్రచురణ, తిరుపతి. 1952

అనంతకృష్ణశర్మ, రాళ్లపల్లి. — అధ్యాత్మ సంకీర్తనలు. అన్నమాచార్య
(పరిష్కర్త) విరచితము, సంపుటము 11, తి.తి.దేవస్థాన ప్రచురణ తిరుపతి. 1952.

అనంతకృష్ణశర్మ, రాళ్లపల్లి. — శృంగార సంకీర్తనలు-అన్నమాచార్య
(పరిష్కర్త) విరచితము, సంపుటము 13 తి.తి. దేవస్థాన ప్రచురణ. తిరుపతి. 1960.

అనంతకృష్ణశర్మ, రాళ్లపల్లి — శృంగార సంకీర్తనలు-అన్నమాచార్య
(పరిష్కర్త) విరచితము, సంపుటము 14 తి.తి. దేవస్థాన ప్రచురణ తిరుపతి, 1961.

అనంతకృష్ణశర్మ, రాళ్లపల్లి;
రామసుబ్బశర్మ గౌరిపెద్ది. — శృంగార సంకీర్తనలు-అన్నమాచార్య
(పరిష్కర్తలు) విరచితము, సంపుటము 20 తి.తి. దేవస్థాన ప్రచురణ తిరుపతి 1965.

అనంతకృష్ణశర్మ, రాళ్లపల్లి;
శ్రీనివాసాచార్యులు, ఉదయగిరి—అధ్యాత్మ సంకీర్తనలు-అన్నమాచార్య
(పరిష్కర్తలు విరచితము, సంపుటము, 7 తి.తి. దేవస్థాన ప్రచురణ, తిరుపతి. 1951.

అనంతకృష్ణశర్మ, రాళ్లపల్లి;
శ్రీనివాసాచార్యులు,ఉదయగిరి—అధ్యాత్మ సంకీర్తనలు-అన్నమాచార్య
(పరిష్కర్తలు) విరచితము, సంపుటము. 8 తి.తి. దేవస్థాన ప్రచురణ, తిరుపతి 1952.

డా॥ ఆనందమూర్తి, వేటూరి. — తాళ్లపాక కవుల పదకవితలు భాషా ప్రయోగ విశేషాలు (ద్వితీయభాగము) ప్రభాకరప్రచురణము హైదరాబాదు. 1974.

డా॥ ఆనందమూర్తి, వేటూరి. — వైష్ణవాంధ్ర వాఙ్మయము ప్రభాకర ప్రచురణము హైదరాబాదు, మే.1986.

డా॥ కామేశ్వరరావు, వేదుల. — నాచనసోమనాథుడు (కావ్యానుశీలనము) లక్ష్మీపతి పబ్లికేషన్సు పెద్దాపురం, అగస్టు 1979.

డా॥ గంగప్ప, ఎస్. — క్షేత్రయ పదసాహిత్యం శశీప్రచురణలు, హైదరాబాదు, 1974.

డా॥ గంగప్ప, ఎస్. — సారంగపాణి పదసాహిత్యం శశీప్రచురణలు, సి-73, శ్రీనివాసనగర్ గుంటూరు-522006 1980.

డా॥ గోవిందరాజు, చిత్రాజు. — తాళ్లపాక అన్నమయ్య సంకీర్తనలలో ఉత్సవవిశేషాలు. శ్రీనివాసప్రచురణలు.

డా॥ గోవిందస్వామినాయుడు, యం. - నాచనసోమన భక్తితత్త్వం విష్ణు ప్రచురణలు, తిరుపతి. జూన్ 1988

డా॥ జయరామరెడ్డి పి, (పరిష్కర్త) — శ్రీ తారకనామ రామాయణము (గేయ కావ్యము) శ్రీ బ్రహ్మయోగిప్రణీతము పరిశోధక ప్రచురణలు, 18-36 ఎ. కమలానగర్, కర్నూలు

పోతన బమ్మెర. — శ్రీమహాభాగవతము (రెండుసంపుటాలు) తెలుగు విశ్వవిద్యాలయం. కళాభవనం సైఫాబాదు, హైదరాబాదు-500004

ప్రభాకరశాస్త్రి, వేటూరి. (పరిష్కర్త) — శృంగార సంకీర్తనలు-అన్నమాచార్య విరచితము. సంపుటము 4 తి.తి. దేవస్థాన ప్రచురణ, తిరుపతి 1947

ప్రభాకరశాస్త్రి, వేటూరి. (పరిష్కర్త) — ఆధ్యాత్మ సంకీర్తనలు-అన్నమాచార్య విరచితము, సంపుటము 5. తి.తి. దేవస్థాన ప్రచురణ, తిరుపతి 1950

ప్రభాకరశాస్త్రి, వేటూరి. (పరిష్కర్త) — అన్నమాచార్యచరిత్రము మొదటి ముద్రణ. తి తి. దేవస్థానప్రచురణ. తిరుపతి 1949

డా॥ మునిరత్నం, జె. — అన్నమయ్య అళ్వారులు-తులనాత్మక పరిశీలన. పి.హెచ్, డి. సిద్ధాంతవ్యాసం ఫిబ్రవరి 1986

డా॥(శ్రీమతి)యశోదారెడ్డి పి. — తెలుగులో హరివంశములు సుధర్మ పబ్లికేషన్స్ 3-4-574 నారాయణగూడ హైదరాబాదు-29

రజనీకాంతారావు, బాలాంత్రపు — ఆంధ్రవాగ్గేయకార చరిత్రము విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ విజయవాడ.

డా॥ రామకృష్ణమాచార్య, నంబూరి — తిక్కన తెలుగు విశ్వవిద్యాలయం హైదరాబాదు-4

రామయమంత్రి, ధరణీ దేవుల — దశావతారచరిత్రము వావిళ్ళ రామస్వామి శాస్త్రులు అండ్ సన్స్, తండయార్‌పేట, మద్రాసు 1926.

రామరాజభూషణుడు — వసుచరిత్ర (సంపాదకుడు. కె. సుప్రసన్నాచార్య) ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమీ కళాభవన్, సైఫాబాద్, హైదరాబాద్-4

రామలక్ష్మి ఆరుద్ర, కె. — తాళ్ళపాక వారి పలుకుబళ్లు (ప్రథమ ముద్రణ) ఆంధ్రప్రదేశ్ సాహిత్య

అకాడెమీ కళాభవన్, సైఫాబాద్,
హైదరాబాద్-4 1971

రామసుబ్బశర్మ, గౌరిపెద్ది. — అధ్యాత్మ సంకీర్తనలు-అన్నమాచార్య
(పరిష్కర్త) విరచితము, సంపుటము 1 తి.తి. దేవ
స్థానప్రచురణ, తిరుపతి 1980.

రామసుబ్బశర్మ, గౌరిపెద్ది. — అధ్యాత్మ సంకీర్తనలు-అన్నమాచార్య
(పరిష్కర్త) విరచితము సంపుటము 2 తి.తి. దేవ
స్థాన ప్రచురణ, తిరుపతి 1981

రామసుబ్బశర్మ, గౌరిపెద్ది. — శృంగార సంకీర్తనలు-అన్నమాచార్య
(పరిష్కర్త) విరచితము, సంపుటము 12 ద్వితీయ
ముద్రణ, తి.తి. దేవస్థాన ప్రచురణ,
తిరుపతి. 1976.

రామసుబ్బశర్మ, గౌరిపెద్ది — శృంగార సంకీర్తనలు-అన్నమాచార్య
(పరిష్కర్త) విరచితము. సంపుటము 25. మొదటి
ముద్రణ. తి.తి. దేవస్థాన ప్రచురణ
తిరుపతి. 1977

రామసుబ్బశర్మ, గౌరిపెద్ది. — శ్రీ తాళ్ళపాక అన్నమాచార్యుల జీవిత
(పరిష్కర్త) చరిత్రము-శ్రీ తిరువేంగళనాథ విరచి
తము మూడవముద్రణ. తి.తి. దేవ
స్థానములు తిరుపతి. 1978

డా॥ లీలావతమ్మ, పాన్నా. — అన్నమయ్య సంకీర్తనల్లో జానపద
గేయ ఫణితులు
పాన్నా పబ్లికేషన్స్, పానకం-517 503

విజయరాఘవాచార్యులు వి, — శృంగార సంకీర్తనలు-అన్నమాచార్య
(పరిష్కర్త) విరచితము, సంపుటము 3. తి. తి.
దేవస్థానప్రచురణ మద్రాసు. 1937

విజయరాఘవాచార్యులు, వి.
ఆదినారాయణనాయుడు, జి.— అధ్యాత్మ సంకీర్తనలు-అన్నమాచార్య
(పరిష్కర్తలు) విరచితము, సంపుటము 2 మహంతి
దేవస్థానం ప్రచురణ మద్రాసు 1936

వీరభద్రశాస్త్రి. కల్లూరి. — త్యాగరాజ కీర్తనలు-విశేషవివరణము
(ప్రథమ ద్వితీయ భాగములు)
స్వధర్మ స్వారాజ్య సంఘము
సికిందరాబాదు. 1975, 1978.

శ్రీనాథుడు — శ్రీ కాశీఖండము వావిళ్ళ రామస్వామి
శాస్త్రులు అండ్ సన్స్ చెన్నపురి 1958

శ్రీనివాసాచార్యులు. ఉదయగిరి—అధ్యాత్మ సంకీర్తనలు-అన్నమాచార్య
(పరిష్కర్త) విరచితము, సంపుటము6 తి.తి.దేవస్థాన
ప్రచురణ, తిరుపతి. 1951

శ్రీనివాసాచార్యులు, ఉదయగిరి—శృంగార సంకీర్తనలు-అన్నమాచార్య
(పరిష్కర్త) విరచితము, సంపుటము 17. తి. తి.
దేవస్థానప్రచురణ, తిరుపతి, 1963.

శ్రీనివాసులు, కామిశెట్టి. — అన్నమయ్య తెలుగు విశ్వవిద్యాలయం
హైదరాబాదు-4

డా॥ సంగమేశం. ముట్నూరి.— అన్నమాచార్య సాహితీకౌముది
తిరుమల తిరుపతి దేవస్థానం,
తిరుపతి 1981

సచ్చిదానందమూర్తి. కొత్త,
(సంపాదకులు)
రామ నరసింహస్వామి,
మేడేపల్లి. — విజ్ఞాన సర్వస్వము. ఏడవ సంపుటము
(సంగ్రాహకులు) (దర్శనములు-మతములు) తెలుగు
భాషాసమితి హైదరాబాదు: మద్రాసు:
వాల్తేరు 1962.

డా॥ సర్వోత్తమరావు, కె. — అన్నమయ్య-త్యాగయ్య పారిజాత ప్రచురణలు 6-7-554 శ్రీపురంకాల తిరుపతి-517 501. 1983.

సోమన, నాచన. — ఉత్తర హరివంశము (పీఠిక: వేటూరి ప్రభాకరశాస్త్రి) వావిళ్ళ రామస్వామి శాస్త్రులు అండ్ సన్స్, మద్రాసు-1

— శ్రీ భద్రాచల మాహాత్మ్యము రామదాసు చరిత్రము (పండితులచే పరిష్కరింప బడినది) ఎన్. వి. గోపాల్ అండ్ కో., నెం. 18. గోపాలపురం 8-వ వీధి. మద్రాసు-600086.



డా॥ సర్వోత్తమరావు, కె. — అన్నమయ్య-త్యాగయ్య పారిజాత ప్రచురణలు 6-7-554 శ్రీపురంకాల తిరుపతి-517 501. 1983.

సోమన, నాచన. — ఉత్తర హరివంశము (పీఠిక: వేటూరి ప్రభాకరశాస్త్రి) వావిళ్ళ రామస్వామి శాస్త్రులు అండ్ సన్స్, మద్రాసు-1

— శ్రీ భద్రాచల మాహాత్మ్యము రామదాసు చరిత్రము (పండితులచే పరిష్కరింప బడినది) ఎస్. వి. గోపాల్ అండ్ కో, నెం. 18. గోపాలపురం 8-వ వీధి. మద్రాసు-600086.

